THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY

OU_204923

UNIVERSAL LIBRARY

రాణాప్రతాపసింగ్.

చారిత్రక

నాటకము

విశాఖపట్టణమండలి సి. బి. ఎమ్. హైస్కూలులో

ప్రథమాంధ్రోపాధ్యాయులును,

రసపుత్రవిజయనాటక గ్రంథకర్తయునగు

ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారిచే

రచింపబడియె.

ప్రకటనకర్త

కురుకూరి సుబ్బారావు,

బుక్కుసెల్లరు అండ్ పబ్లిషరు,

భీమడోలు, (కృష్ణాజిల్లా)

ం. 1925. వెల 1-0-0

కాకినాడ

కోటమర్తి చినరఘుపతిరావుగారిచే

కాకినాడ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

రసపుత్రవిజయము.

(గ్రంథకర్త — శ్రీ ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణ గారు.)

ఏ రసపుత్రవీరజ్యోతి హైందవ సామ్రాజ్యలక్ష్మీధురంధరుఁడగు నాలంఘీరుబాదుషా మనస్థితులూగించెనో, ఏ ప్రచండవీరావతారము రాజకీయరంగమున నవనవాద్భుతములం బ్రదర్శించెనో, ఏ వీరసింహనామము శాత్రవగజములకు సింహస్వప్నమో యా మేవాడ హర్యక్షమగు రాజసింహుని దివ్యచరిత్రము! ఠాకూర్ దుర్గాదా సీనాటకమున సన్యాసివేషమున స్వాతంత్ర్యసంపాదనము సలిపెను. వీరమాత మహావీరమాతయై విలసిల్లినది; విమలమానసయగు విమల — ఏ నారీలలామము జన్మమున, రూపనగరాధీశ్వరుని గర్భవారాశితోపాటు భారతేందిరాలలామము ధన్యురాలయ్యెనో — యా కల్యాణగుణవతి, శ్రీరాజసింహవిమలపాణిగ్రహణాధీనమనస్కయై కావించిన యమానుష కృత్యములు — వీరవిహారములు — పడినకష్టములు చదివితీరవలయును; విమలసోదరియగు ధర్మచ్యుత కేసరీబీగం, ఆలంఘీరు బాద్షాను పెండ్లిఁగూడి విమలతోఁ బ్రతినబూని యామెను తురకకిచ్చి పెండ్లిచేయ యత్నించి తుదకు తానే రసపుత్రుల చేతులంబోఁ బడుట, ఔరంగజేబు సేన లాహారపానీయములు లేక గుహలో చిక్కువడుట, దుర్గాదాసు ప్రచ్ఛన్నవేషమున, రూపనగర భైరవాలయమున చెప్పిన జ్యోతిషమున శృంగారరసోదయ మగుచున్నది. విమల విసిరినపూలగుత్తి మన్మథుని ఫిరంగిగుండై రాజసింహుని వక్షమునందగులుట, చదువరుల నానందరసాంబుధిని నోలలాడించును. గులాము చంద్రభోగల హాస్యము, తురక పెండ్లికొడుకు వెఱ్ఱిసరసము, గులాము చమత్కారము బాలుండగు అజితసింహుని శూరత్వము-అద్భుతరససమన్వితములు. వింతలోవింత-విమలను గాపాడుటకై మగవేషముతో వచ్చిన, వీరమాతను గాంచి విమల రాజసింహునిగా నెంచి శృంగారసంభాషణము చేయుట, ఆసమయమునకే వచ్చిన రాజసింహుడు వీరమాతను పరపురుషునిగ భ్రమించి యాగ్రహపడుట మిగుల చమత్కారరంగము. ఆలంఘీరు కాశీవిశ్వేశ్వరాలయధ్వంసనుచేయుట, హిందూవులమానసములం గలచి గగుర్పాటు గలిగించుట-వేయేల-దేశభక్తి పూరితము. పద్యములొక్కొకటి లక్షరూపాయల విలువ గలది. ఆంధ్రదేశ రంగస్థలములందంతట వీరతాండవము సల్పిన మహాచరిత్రవీర నాటకము. ఔరంగజేబు పరిపాలనమంతయు నిందున్నది. చదివిచూడుడు. నవరసములు వర్షించు నాటకము. ఇప్పుడిట్టి నాటకరాజమే తెలుగున రచింపఁబడుటలేదు.

వెల 1—0—0

వలయువారు — కురుకూరి సుబ్బారావు

బుక్కుసెల్లర్, భీమడోలు

కృష్ణాజిల్లా అని వ్రాయవలెను.

శ్రీ

రాజపుత్ర తేజఃపుంజము

(రాణాప్రతాపసింగ్)

చారిత్రక నాటకము

విశాఖపట్టణమందలి సి. బి. ఎమ్. హైస్కూలులో
ప్రథానాంధ్రోపాధ్యాయులును,
రసపుత్రవిజయనాటకగ్రంథకర్తయు నగు

ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారిచే

రచింపఁబడియె

ప్రకటనకర్త:

కురుకూరి సుబ్బారావు,

బుక్కుసెల్లర్ అండ్ పబ్లిషర్,
భీమడోలు, కృష్ణాజిల్లా

రెండవ కూర్పు 1000 ప్రతులు.

కాకినాడ:
కోటమర్తి చినరఘుపతిరావుగారిచే
కాకినాడ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.
1925

కాపీరైటు రిజిష్టర్డు]

[వెల 1—0—0

నాటకమున వచ్చు పాత్రములు.

పురుషులు.

రాణాప్రతాపసింగు — కథానాయకుఁడు, చిత్తూరు రాణా.

బ్రాహ్మణభట్టు — ప్రతాపుని యనుచరుఁడు.

జయసింగు — ప్రతాపుని సర్దారుఁడు, మోహిని భర్త.

అమరసింహుఁడు — ప్రతాపుని పుత్రుఁడు.

అక్బరు — ఢిల్లీ పాదుషా.

సలీమ్ — అక్బరు కుమారుఁడు.

గులామ్ — సలీమ్ సేవకుఁడు.

మానసింగ్ — జయపురపు రాజు, షాహ పాయున్న సర్దారు.

పృథ్వీరాజు — ప్రతాపుని బావ.

సాగ్రిజీ — ప్రతాపుని సోదరుఁడు.

అబుల్ ఫజల్ — అక్బరు గురువు.

వకీక్ — అక్బరుమంత్రి.

రణమల్లుఁడు — రత్నపూరు రాజు, మోహిని తాత.

భిల్లులు, సిద్దీలు, అర్చకుఁడు, జాంఘికుఁడు మొదలగువారు.

స్త్రీలు.

కరుణాదేవి — ప్రతాపుని భార్య.

కమల — ప్రతాపపుత్రి, పసిబిడ్డ.

మోహిని — రణమల్లుని దౌహిత్రి, జయసింహుని భార్య.

కమలాదేవి
చిత్రకారిణి } పృథ్వీరాజు భార్య, ప్రతాపుని సోదరి.

చంద్రికళ — భోగముది. సాగ్రజీ యుంపుడుకత్తె.

శ్రీ

రాజపుత్ర తేజఃపుంజము.

(రాణాప్రతాపసింగు)

నాంది

శ్రీ భక్తార్చిత పారిజాతము, రమాసీమంతినీ మానసా
బ్జాభ న్యస్త మనోజ్ఞ భృంగము, జగద్వ్యాకీర్ణ సంపూర్ణ తే
జో భాస్వంతము, స్వర్గిలోక ముఖ సచ్ఛాయమానంబు నా
నాథ దాస్యైకతత్త్వ మోముత దిద్వృతసోమాతసభ్యాళికిన్.

సీ. సారస్వతాకరధాములై యమరునా
నన్నపార్యాదులఁ గన్న తల్లి
కార్యఖడ్గవిశ్వ ఘనులు తిక్కనార్యమో
దారవీరులఁ గన్న వీరమాత
పాగ్వాశిరమునకు కేదారస్థానమా పూర్వ
జలరాశి పెనుపాదు గలుగు వసుధ
గౌతమీ కృష్ణవేణీ నదీక్షేత్రగ
ర్భములఁ రత్నము లీను రత్నగర్భ
దళితరిపుజాత మహితగోత్రసముపేత
విజయ విబోధంప భూతపరిభూతగీత

మతిముదంబునఁ బాడెను నాంధ్రమాత
నిఖిలసంపత్సమేతయై నెగడుగాత.

సూత్ర—(నాంద్యంతమున నంజలిపట్టి) దేశాభిమానులగు సభాసదులారా!

చ. కలుముల వేల్పు, పాల్కడలి గారవపట్టికి పుట్టినిల్లు, ఆ
పొలఁతి నురంబున వెన్నునకు బొడ్డునమానిక, మానసీపతుల్
చెలువుగఁ గన్న చిన్నిసుతు సింగికికోల బుధానుకూలమై
యలరెడు నిమ్మనోహరాంల, కుసుమాంజలి దీనిఁ బరిగ్రహింపుఁడీ

ఆర్యవర్యులారా! నేఁడు ప్రదర్శింపనెంచిన కథావస్తుతత్త్వము మనభారతవర్ష చారిత్రమున కెల్ల నమూల్యాలంకారసదృశము. ఏతత్కథానాయకాగ్రణి భారతసార్వభౌమమాలలో మేరుమణిగాఁ జేర్కొనఁదగు చిత్తూరుమహారాణాయగు రాణాప్రతాపసింగు. అద్వితీయరాజనీతికోవిదుండగు నక్బరుపాదుషా యంతవాఁడు తన్ను సాధింపనెంచి చతురుపాయంబుల సహాయశక్తుల నెంతప్రయత్నించినను జితోస్మి యనుమాట తననోటరానీయక యిరువది సంవత్సరములకుఁ బైఁగా నాటవికులమధ్య భార్యాపుత్రాదులతో పడరాని యిక్కట్టులకుం బాల్పడి తన్నెదుర్కొను మ్లేచ్ఛసార్వభౌముని మహాసైన్యము తదాశ్రితులగు హిందూమహమ్మదీయ దండనాయకులను స్వకీయమహాబల మహాబలప్రసారంబున నూదిబుంగలవలెఁ బాఱఁదోలి శత్రువశములైన దుర్గములతో పాటు రాజధానియగు నుదయపురమును స్వాధీనముచేసికొని మేవాడ రాజ్యలక్ష్మికి మ్లేచ్ఛసంపర్క కళంకము లేకుండఁజేసి రాజపుత్ర ప్రతిష్ఠ పునరుద్ధారణముచేసిన మహానుభావుఁడు. ఏతన్నాటకరాజమునందలి నీతిరాజ మేమన,

ఉ. ఆపదలందు ధైర్యము సుఖాస్పదమౌ; నిజశౌర్యసిద్ధి దీ
ప్తాపరతన్ లభించునను సత్యము నిత్యము చాటి తెల్పఁగన్
రూపకరీతిఁ బ్రాసెఁ గలనో వెడఁగో దయఁ జిత్తగింపుఁడీ
చ్ఛాప్రయజ్ఞ హార్యనిలసత్కృతిఁ దత్కృతి మెచ్చు సత్కృతిన్.

సూత్ర—(తెరవంకఁ జూచి) సరే! నేపథ్యమునందలి దృశ్యముగూడ శారదాగమవ్యాజంబున రాణాప్రతాపుని యుద్ధసన్నాహము నెఱింగించుచున్నది. ఇదే నాటక ముపక్రమింపఁబడినట్లున్నది.

సీ. నిజవాహినీమనో నిష్ఠిప్తనియతి నా
నిఖిలవాహినులలో నీరు తేట
నిజబలోద్ధతి రిపునృప మస్తకములు మహా
బలరయోద్ధతి ఘనప్రతతి చెనక
గిరిశృంగములనుండి తెర తెరంబుగ శీల
భల్లంబులన చిత్రజల్లు గురియ
తనకీర్తిలతలు దిక్తటులఁ బూచెనో నాఁగ
ముమ్మరమ్ముగ తెల్లపూలు పూయ
తటినెలేఁగి ఏచ్చి నిచె శరద్వ్యాసరములు
ధైర్యసిద్ధియైన రాణాప్రతాపసింగు
యవనకలభాశ్రియూరు దుర్గాళిఁ గొనఁగ
సమరసన్నాహముల్లోఁగు సలుపనొయన.

నేఁటిబోయి ప్రదర్శనము జయప్రదముగావించు ప్రయత్నములో నుండెద.

(నిష్క్రమించును.)

శ్రీ

రాజపుత్ర తేజఃపుంజము

(చారిత్రిక నాటకము.)

ప్రథమాంకము.

రంగము — కమల్మీరు కోట ప్రాంతమున నరణ్యము.

[చిత్తూరు రాణా యగు ప్రతాపుఁడు ఉచితపరివారముతోడను
భార్యాపుత్రులతోడను నొక చెట్టునీడను విశ్రమించి యుండును.]

ప్రతా — మిత్రమా! బాలభట్టారకా!

శా. ఆలంబంబగు మహోగ్రగాత్రి ప్రతాపాభ్యుస్వదేశాభివృ
ద్ధిం గోనన్ రసపుత్రరాజ్యము మ్లేచ్ఛులచేఁ బోవన్ శౌ
ర్యాలంకారిణి నాకుతల్లి యగు హీరాబాయి సత్కీర్తి తో
భాలాంచిత్యముఁ బెంచి యాయువును తీర్చ న్నేర్తునో నేననో. 1

బాలభట్టు — స్వామీ! నేనవారినోట నెన్నఁడు నెట్టియుక్కటములు నప్పినప్పుడైనను
వినలేనిమాటలు వినవచ్చుచున్నవి. రాసినకొలఁదిని వాడిఁ దేము నిన్నొది మూపాయ
పాని యెన్నఁడైన మొక్కవోవునా!

అమర — బాలభట్టారకా నీమాట నిశ్చయము.

గీ. కులిశహతి కోలిన భీతిల్లి కుధరపఙ్క్తి
యబ్ధిలోనను గహ్వరాళి యందు డాఁగ
నరి శిలోచ్చయా శౌర్యాగ్నిధర మొకండె
రగిలిరగిలి విజృంభించి పొగలఁజిమ్ము. 2

బాణ — సెబాష్. రాజపుత్రా! చక్కఁగాఁ జెప్పితివి. సింహవిక్రములగు నీయట్టి కుమార వీరాగ్రేసరులు తనకడుపునఁ బొడముటచేత నేకదా మనచిత్తూరు నిశ్చయముగా వీరమాతయయినది. భ్రాతృద్రోహియగు సాగరజీ వంచించుటచే నొక్కపరి పరాజయము వచ్చిన వచ్చుగాక.

ప్రతా — బాణకవిశిరోమణీ! దేశద్రోహియగు సాగరజీ శత్రువుల నాశ్రయించెనని మే మధైర్యపడుచున్నామనుకొంటివా? అట్టివిచార మెన్నటికిలేదు. అట్టి పిఱికి పందలు పందలకొలంది యున్నను నిష్ప్రయోజనము. పుచ్చిపంటివలన నొప్పియే కదా మిగులు.

[అంత ప్రతాపపుత్రియగు కమల యేడ్చుచువచ్చి తల్లిని కౌఁగిలించుకొనును.]

కమల — ఆ! ఆ! ఆ! అమ్మాజీ! (ఏడ్చుచుఁ దల్లిని కౌఁగిలించుకొనును.)

అందఱు — (ఆత్రముతో) బిడ్డా! ఏమిసంభవించినది. భయములేదు చెప్పుము.

అమర — చెల్లీ కమలా! ఏడ్పుయేమి సంగతిచెప్పుము.

కరుణా — కుమారీ! భయములేదు. ఇదిగో! బాబాజీగారును అన్నయ్యయు సమక్షమునందే యున్నారు. భయకారణమేమి? ఏడ్పుమాని చప్పునచెప్పుము. ఏమమ్మా! మాటాడవు?

కమల — ఈదయము నాకిచ్చినరొట్టె కొంచెము తిని మిగిలిన దానిని చెట్టుతొఱ్ఱలో దాఁచుకొంటిని. కొంటెపిల్లి యొకటి యచ్చటనుండియో యతివలె వచ్చి దానిని తినివేసినది.

అమర — అయ్యో! కమలా! ఇందుకేనా యింతవంత. పోనీ నావంతునకు వచ్చినరొట్టె నీకిచ్చివేతునులే. (చేరఁదీసి) ఛీ! ఛీ! ఇంతమాత్రమునకే యేడ్తురా?

ప్రతా — బాణభట్టారకా! మాయవస్థ చూచితివా?

గీ. ప్రతిభ చిత్తూరునకు మహారాజు నేను
రాణి సుకుమారి రహిమారు రాకుమారి
బిడ్డ లాఁకటికొక రొట్టె పెట్టలేక
వంచి యడుచుంటి మహాహా! మా బ్రతుకిఁ కేల? 3

ఆహా! కాలవైపరీత్యము! నిజమునకు మాయట్టి నిరుపేద లెందైన నుందురా?

చ. నిలువఁగ నీడలేదు కడు నమ్మదిగా క్షణమాత్ర మేనియున్
కుడువఁగ కూడు లేదకట కట్టలుకేసియుఁ బొట్టనిండఁగా!

తొడుగఁగ గుడ్డలేకఁగద తొయ్యలికేనియు మేనునిండ! ఈ
ఫలమిడ బ్రహ్మకెంతఁగవారమొ, మ్లేచ్ఛులదెంత యూపులో!

కరుణా—ఓప్రాణేశ్వరా! దేవరవారే అట్లుతలంచుట భావ్యమా? మాకు మీరే సర్వైశ్వర్యములు. దేవరవారి సన్నిధానమే సన్నిధానమని మే ముప్పొంగుచుండ తమరిట్టి వెలితిమాటలాడి మమ్ము కలతవెట్టెదరా?

శా. లోటొద్దానను లేదు; మీ యశము చాలున్నాకు; కామ్యప్రదం
బౌట న్మీరగు సన్నిధానమదె మా కొంబెన్నిధానంబు; ఆ
కోటల్ పేటలు శాశ్వతంబులె! యశః కోటీరమే నిత్యమౌ
కోటీరంబదియబ్బునే యటఁ? తికిం గోటానుకోట్లుండినన్. 5

పరితా—దేవీ! నీవెంత బేలవు! నీవి కృతయుగమునాటిమాటలు. ఈ కలికాలములో కీర్తి యెవ్వరికిఁ గావలయును? చూడుము! అంబరుపురాధీశ్వరుఁడగు మానసింహుఁడు—

కరుణా—హృదయేశ్వరా! ఆకులపాంసనుని పేరెత్తకుఁడు.

గీ. కోటికి పడఁగెత్తియుఁ గీర్తిఁ గానఁ డొకండు
కాసు లేకున్న ధన్యతఁ గను నొకండు
దార నమ్మియు నూలకు దాసుఁడయ్యు
జగతి నుతిగాంచఁడే హరిశ్చంద్రవిభుఁడు. 6

ఇసీ! నశ్వరంబగు నీపాంచభౌతిక కాయమును బెంచునట్టిది యా నిజమైనధనము పారలౌకికసౌఖ్యంధనము. శాశ్వతకీర్తికాయమును బెంచుమానధనమే వాస్తవమైన ధనము సర్వసౌఖ్యసాధనమగుంగాక. అది యటుండ నాథా! మీరు పేదలెట్లయితిరి?

గీ. బిడ్డలను మ్లేచ్ఛులకు నమ్మి పేదవడిరె?
లేక తురకకుఁ దలనమ్మి లేమిపడిరె?
మానధనులరు మీకు సమాను లేరి?
ధనికులందెల్ల మీరలే ధనికులు సుండి. 7

పరితా—దేవీ! నిజము. నిజము. (తనలో) అక్కటా! నేనెంత మందుండను. ఇటు లధైర్యపడి వీరిని మఱింత బెగ్గడిలఁజేయుచున్నాను. ఎంత పొరపాటు! లేని నిబ్బరమునైనఁ దెచ్చుకొని యీబంధుమిత్రులనోదార్చకున్న ప్రమాదము సంభ

వింపదా? (ప్రకాశముగా) మిత్రమా బాణభట్టారకా ! ఏదో మాటవరుస కంటెనిగాని రాజ్యసుఖములు మాకింతకన్న వాంఛనీయములు కావు సుమా! నిశ్చయముగా స్వభావనిర్మితమగు నీయారావళీదుర్గమునందు వసించు నిపుడు గలుగు నానందములో శతాంశమైనను మాకు చిత్తూరు దుర్గమునందుండదు. ఎందు కందువా?

సీ. వంశనిర్మాత బప్పారావళుఁ డొట్టి
        నిన్న మాజనయిత్రి చన్నపటము
    ధరశిశోదియా వీరులు చూపిన
        మహితప్రతాపంబు మగఁటిమియును
    యసహాయశూరుఁడై యుండొక్కఁ డొకఁడె నె
        గ్గించిన సాహసకృత్యములును
    దైవలోపమునఁ దత్కార్యభంగంబునఁ
        బ్రాప్తించిన విపత్పరంపరయును
గీ. ప్రతిబింబంబును శిలయు నిర్మాతముల
    క్షణముక్షణమిచ్చు బల ప్రతిధ్వనులు వినఁగ
    నొడలు కంపించు లో నెత్తురుడుకఁదొడఁగు
    కంట నీర్గారు సౌఖ్యేచ్ఛ కరఁగిపోవు. 8

బాణ—ప్రభుచంద్రమా! ఆపౌరుషపారుష్య పట్టిదే. ముఖప్రీతికిఁ గాదుగాని నిశ్చయముగా నీవిపచ్ఛోధనపరంపరలే దేవరవారి యప్రతిమాన పౌరుషవృద్ధికి కారణభూతములు.

సీ. రాపిడిసానపై రాపాడుపైఁగదా
        వజ్రంబు నిజకాంతి బయలుపడుట
    తతవహ్నికీలల తప్తమౌ పైఁగదా
        స్వర్ణంబు వర్ణాతిశయతఁ గనుట
    పటుమేఘపటలిపై బారినపైఁగదా
        దినకరు తేజంబు ద్విగుణమగుట

తొలుకరిమలినంబు గలిపి పైఁగదా
నీలమేఘము వింత డాలుగొనుట

గీ. విధి విధించిన యీ విపద్వార్ధి త్వదీయ
హృదయకుధరాంతరస్థమై పొదలు నొదిగి
అదరుబెదురేది యదనుకై యెదురుచూచు
త్వత్ప్రతాపాగ్ని ప్రజ్వలింపఁగ నెసుమ్ము.

[అంత సాళుంబ్రధీశ్వరుండగు జయసింహుఁడు ప్రవేశించును.]

జయ—

ఉ. ఎన్నఁడుఁగాదా "జితోఽస్మి" యనుమాట మెఱుంగఁడు శౌర్యలక్ష్మికిన్
బెన్నిధ బూందితేఁడు కను పింపఁడు, సూర్జనసాలుఁ, మానసిం
గన్నవలంబడెం, గొలిచె సర్వరు, మ్లేచ్ఛులఁ జేరినాఁ డిఁకే
మున్నది పౌరుషంబుగల యోధులకున్ రసపుత్రసీమలన్. 10

బాణ—జయసింహకుమారా! నీవిప్పుడు చెప్పినది బందెలఖండు సూర్జనసాలుమాట
యేనా?

జయ—ఔ నా కూరకున్నన్యుఁడే. అంతయు మానసింహుని దుర్మంత్రము.

అమర— ఏమేమి సూర్జనసాలే దేశద్రోహియయ్యెనా?

గీ 'మానధనుఁడను, దేశాభిమానమునిన
నింటిలో మాకు సద్గురుఁ డొసిడినదె' యను
శౌర్యనిధిగాఁడె సూర్జనసాలసంగి!
తుదకు మ్లేచ్ఛుల జేరెనే తుచ్ఛబుద్ధి. 11

బాణ—ఆర్యా! మనయుద్యమమున కిది కొంత యుత్సాహభంగమే కావచ్చును.

ప్రతా—ఓయి వెఱ్ఱివాఁడా! బాణభట్టారకా! మనమహోద్యమ మొక్కనితలమీఁదిదా యేమి? నాఁటి కురుక్షేత్ర సంగ్రామావసరంబున వీరశయనము నొందిన పవిత్ర క్షత్రియ రుధిరప్రక్షాళితంబులగు, ఈరసపుత్రక్షేత్రంబుల నొక్కరసపుత్ర కుమారుండ మాత్రమే మిగిలియుండుంగాక! తుచ్ఛబుద్ధులగు మనశత్రు మ్లేచ్ఛులకు స్వేచ్ఛయు సౌఖ్యంబు నంటనీయంబలునమ! వానిబుద్ధి వెడతలంబట్టి యా

మూర్జనసాలు తురకల నాశ్రయించిన నాశ్రయించుగాక. ఇంతమాత్రమున మన కేమికొఱంత ?

ఉ. పోవఁగఁబోవనిమ్ము! చెడిపోయిన దేమి ? ప్రాణముపోయినం
జేవ నశించె నేమనక, 'జైజయ కాళి' యటంచు బొందెలో
జీవము లుండుదాఁక రణసీమను కాలు కదల్పకుండి చా
వో విజయంబొ చూతురు మహాధ్వరిమీద్విపులింపఁజూడఁగన్. 12

కుమారా! జయసింహా! బూరుగతేలిబుద్ధి గడ్డితినవని మే మిదివఱకే యనుకొంటిమి. చిత్తూరు కొత్తవార్తలేమి ? తత్క్షణమే వలసపోవలసినదిగాఁ బౌరు లందఱికిఁ గచ్చితముగా నుత్తరువుచేసి వచ్చితివిగదా !

జయ—చిత్తము. మొన్నటి గొల్లనిపాటు మాదిననాటనుండియు నూరిపొలిమేరల యందు వ్యవసాయదారులుగూడ తమంతనే దూరగ్రామములకు పాఱిపోవుచున్నారు. ఇఁక చిత్తూరువార్తలకేమున్నది! సాగరసింహునికి పట్టముగట్టనిశ్చయమైనది. మానసింహుఁడు స్వయముగావచ్చి పట్టాభిషేకము చేయునఁట.

ప్రతా—సంతోషమే!

బాల—ఏమీ! సాగరసింహునకా రాణావారిదా యిఁకమీఁద చిత్తూరుమహారణ్యపురాధిపత్యము ?

ప్రతా—మహారణ్యమైన మేలు. ప్రేతపురాధిపత్యమునుండు.

సీ. బ్రహ్మరాక్షసులు స్వస్తివాచకులుగా
నక్కకూఁతలు తూర్యనాదములుగ
రాబందుపులుఁగులు రాజబంధువులుగా
కాకిగూబలు వందిగణముగాఁగ
జిల్లేళ్ళు సేసలు జల్లుకొమ్మలుగాఁగ
బ్రహ్మదండులు బరాబరులుగాఁగఁ
కొఱవిబూచులు పల్లకుల వాహకులుగాఁగఁ
బైసాచముంటు నివాళిగాఁగ
గీ. మనుఁజుడను వాఁడొకండు పేరునకు లేక
వల్లకాఁడైన చిత్తూరు పట్టమునఁ దల

కట్టుకొమ్మను సాగరాగ్రణిని నేఁడు
మానసింగన్న మదిఁ గోరె మమతదీఱ 13

అమర—మిత్రమా జయసింహా! సాగరజీపై మానసింహున కంత యనుగ్రహము పుట్టుటకుఁ గారణమేమై యుండును.

జయ—ఏమో దాని యాథార్థ్యము నాకుఁ దెలియదు గాని లోకులిట్లనుకొనుచున్నారు.

ప్రతా—ఎట్లు ?

జయ—కలదుగదా సాగరజీకి ప్రథమకళత్రమువలన గలిగిన పుత్రి మోహినీబాయి. రత్నపురాధీశ్వరుఁడగు రణమల్లుని దౌహిత్రి, సంప్రాప్తయౌవన. ఆమెను మొగలాయీ జనానాకు గోలాగొంబంపునట్లు సాగరజీతో మానసింహుఁ డేర్పాటుఁ జేసి తత్ప్రతిఫలముగా చిత్తూరుసింహాసన మీయ నుద్యుక్తుఁ—

ప్రతా—హా! ఎంత దారుణ మెంతఘోరము! ఇదివఱకు మా శిశోదియావంశమున కిట్టి మచ్చ వచ్చియుండలేదు. హా! మానసింహా! దురభిమానసింహా! నాఁడు నీవు పంక్తిభోజనమీయమని కార్పణ్యము నేఁడిట్లా సాధింపంజూచితివి ! ఓరీ! అహంకారయుఁడా! మ్లేచ్ఛదాసా! ఇంతమాత్రమున నీసంకల్పము సిద్ధించునా? ఓరోరి దేశద్రోహీ! రసపుత్రవంశపాంసనా!

చ. పురుషుఁడవై కులంబుఁ జెడఁబుట్టితివే యిఁక! స్త్రీవయైన ము
గ్గరనిడి రాజులందొడిగి గన్యపుటంతిపురంబుఁ జేర్పమే
తురకలమీఁది మోహమున దూకి యె పాకియు పోవుగాక, యూ
కొంటఁ దదోలుఁగు నీకు నువ్వు కూలిన, ఇంతయుఁ జేసియుంటివే. 14

అమర—ఓరి చండాలుఁడా, మానసింహా! నాఁడు కమలమీరు దుర్గమున మేముండగా నీవు వచ్చినపుడు మాబాబాజీగారు—

గీ. స్వాగతంబిచ్చుఁ దారె రారనుచు నలిగి
నత్తర్భుజియింపలేదని నగ మడఁగోని
అనికి మేల్లుఁ దోడితెత్తె మ్లేచ్ఛుని కుడికి
గుండెలోమంట పెట్టిలావ్ర్కోనఁ దలఁచిరె. 15

ఔరా! ఇంతమాత్రమున నీకడుపుబ్బ తీరునా! ఏమో వెఱ్ఱిగా నాలోచించితిని గాని మా శిశోదియావంశమును జెఱుపుటకు నీ ప్రపితామహులు దిగిరావలయును సుమా!

పుట్టిననాటనుండియు మాతామహుని సంరక్షణలోనుండుట మోహినీబాయియం దెట్టి స్వామ్యమును సాగరజికిలేదు. అది యటుండ నో కుటిలబుద్ధీ!

క. చిత్తూరు రాట్కులంబును
నుత్తమభూజప్రసూతుఁ డొకఁ డాశ్రితుఁడేఁ
గత్తిగొని సల్ల నీడగు
నత్తును జిత్తులును సాగునే! ఛీ! కుమతీ! 16

కరుణా—అక్కటా! ఆదుశ్చరితుని కార్పణ్య మెంతటి దారుణములను జేయించుచున్నది.

క. ఆకూళ తాను చెఱుటయె
కాక శిశోగియునుంపు గౌరవమెల్లన్
బోకార్చ నెంచె నిక్షాను
శోకంగోల్పడిన నక్కశోయమునఁ గటా. 17

ప్రతా—అదియేమి! జయసింహా! నీచేతిలో నేదియో యుత్తరమువలె నున్నది.

జయ—ప్రభుచంద్రమా! నే చిత్తూరునుండి రత్నపురిమీఁదుగా వచ్చుచుండ నొక శిలీముఖముఖంబునుండి యీలేఖయుఁ గంకణంబును నాకుం దాఁకినవి. ఈ యుత్తరముపై దేవరవారివిలాసముండుటచే నుత్తలపడఁ దీనిం గొని తెచ్చితి.

ప్రతా—ఏదీ! చదువుము.

జయ—స్వి. శ్రీమన్మహారాజ! శ్రీరాజనామసురభూజ!

భూజనస్తుత ప్రతాపభూతలేంద్ర!

ప్రతా—బిరుదులమాటకేమి? సందేశమును జదువుము.

జయ—చిత్తము.

జామాతయే గర్భశత్రువై రాజ్యంబు
కూలత్రోయఁ గాంక్షించుఁ గూర్పనెంచె
కోటచుట్టు నరాతికోటి కావలియుంచె
మానసింహునిశోకము మదిఁ దలంచి
నమ్మినబిడ్డయు నా రాజ్యమునుబోవు
నొంటరి ననదనై యుంటినిచట

అర్థమును మానము నీకిచ్చి ప్రాణమొసఁగెదే
పుక్కిటఁబట్టియుంటి నిన్నొక్కనాఁడును
గాంచి విషమం దలంచి, సుఖంబొకపరి
కనఁదలఁచితే వేవేగ కదలిరమ్ము. 18

ఇట్లు విధేయసామంతుఁడా,
రత్నపురీరణమల్లుఁడు.

ప్రతా—హా! బంధుద్రోహీ! సాగరా! చిత్తూరువంశవనధిహాలాహలా! ఎంతపనిచేసితివిరా ఓరి కుక్షింభరా! నీకు రాజ్యము కావలసిన నేనే సంతోషపూర్వకముగా నిచ్చివేసియుందునే. హా! హా! హా! (మూర్ఛిల్లును.)

బాణ—తల్లీ! శీతలోదకము. ప్రభువువారు మూర్ఛపోయినట్లున్నారు.

కరుణా—(శైత్యోపచారములు చేయును.)

ప్రతా—(ఉపచారానంతరము లేచి)

శా. ఏదీ కైసమువ్రాసె నిచ్చితుఁదె మాహేంద్రాత్ముఁ; డెన్నండు నెం
త్రో నష్టంబగు కార్యమందుకును భుక్తుల్ పెట్టితిన్ వంశము
ర్యాదన్ సిగ్గిడి బుగ్గిసేసి యుఁక రాజ్యంబేలునే సాఁగరా
నిది కైక్యముల మానసిగా మఱి ఫల్లిసెయఁగన్ మాదెదన్. 19

పోనీ సోదరుఁడుగదా యని కనికరించినకొలఁది కులభ్రష్టున కెంతస్వాతంత్ర్యము ముదురుచున్నది. ఇదే! వాని హతమార్చెదను. (లేవఁబోయి పతికిలఁబడి) ఆ! ఇదేమిది?

కరుణా—ప్రాణేశ్వరా! శాంతింపుఁడు. ప్రస్తుతము తమ శరీరమునందు స్వస్థతగా నున్నట్లు లేదు.

ప్రతా—జయసింహా! నీ పున్నెపాటున నేపోయి—

శా. మీఁదెట్లౌననుగాని, రాజ్యమ్ము భస్మీభూతమై పోవనీ
కాదేనిన్ సుతహీనమైనఁ జననీ, కంఠంబులో ప్రాణమే
లేదో కద్దను నాఁటిదాఁక సతికిన్ మ్లేచ్ఛత్వముం బాపి మ
ర్యాదన్నిల్పఁగఁ బెట్టుమయ్య జయసింహా! సింహదోర్విక్రమా 20

కరుణా—జయసింహకుమారా! మహారాణావారిపల్కులు వినుచుంటివిగదా!

ఉ. సైచె చింతంపు సంపదలు సర్వసుఖంబులొసంగ, కొండకోనలం
దే చవిఁజేసె నాయిక సరే దినసైచె, కుటుంబముక్తుఁడై
నీచుఁడు మన్య కొండగవిని వ్రాసియుంపఁగ సైచె, నెట్టులా
గా చెరనోర్చె, రవంత కుంగారవహానికి సైపఁడెవ్వఁడున్. 21

ఇది మగిచుంమకొని గయమ్మున పొమ్మ. సఫలమనోరథుండవై చనుదెమ్మ.

జయ—దేవీ! మహాప్రసాదము.

ప్రతా—కవిశిరోమణీ బాణభట్టారకా! మన కీకవ్యాపణి మానరక్షణము చిత్తూరు కోటకన్న మిన్న కావున మీరు ఢిల్లీకిఁబోయి మాబావ పృథ్వీరాజుం జూచి ప్రచ్ఛన్నవృత్తిని కార్యము మించకుండునట్లు మాచుమండవలయును. పృథ్వీరాయనితో తీరిక గలదేని మేమొకసారి రమ్మంటిమని చెప్పుఁడు.

బాణ—చిత్తము. సెలవు. (అందఱు నిష్క్రమింప తెరజారును.)

2. రంగము—మానసింహుని యభ్యంతరమందిరము.

మాన—(ఆలోచించుచు విశ్రమించియుండును.) అహహా! రాజనీతియఁట! నీతిరాజమఁట! నేతిబీరకాయలోని నేతిరీతిని రాజనీతిలోని నీతిరాజము మాపకిర్తమా భావంబయి కేవలనామమాత్రావశిష్టంబయి పరమేష్ఠివిధంబున నధిష్ఠితంబయియుండు. ఇందలి సామర్థ్యము ప్రభుచిత్తమునుబట్టి దేశకాలపాత్రోచితంబుగా సంగ్రహింపఁబడుచుండును. ఇయ్యది శిష్టమో, దుష్టమో, మాన్యమో, హేయమో, వంద్యమో, నింద్యమో, యిదమిత్థమని నిర్ధారణచేసిచెప్పుట కిప్పటి మనిషా విశేషజ్ఞులకు ప్రాజ్ఞత చాలదు.

మ. పవిధారాగ్రనికృంతమై నవసుధాప్రక్షాళితాంభోజ మా
ర్దవమై దుర్దమ సిద్ధయోద్ధృతగుణప్రాగల్భ్యమై సత్కృపా
ర్ద్రవిసర్పాస్థల భావపూర్ణతనుమై ప్రాచుర్యమై గోప్యమై
యవనిన్వర్తిలు రాజనీతిగతి సత్యాసత్యసంయుక్తమై. 23

ఇది యెటింగియేకదా మర్త్యలోకవాచస్పతియని చెప్పనొప్పు భర్తృహరి తన సుభాషితముల రాజనీతిని వారకాంతకు సరిపోల్చెను. కానను. అర్థసంగ్రహావసరంబున నుచ్చనీచపదవివక్షణ మావంతయులేక, స్వకార్యసంసిద్ధికై జాతినీతుల ననులోమవిలోమంబుల వాసి వీసమంతేని పాటింపక యొక్కచో బుద్ధునిమ్మలపించు భూతదయయు, ఇం

కొకయెడ కసాయివానింగీసిపోని కాఠిన్యతయును, ఒకవేళ శిబికర్ణదధీచులం దృణీక రింపఁజాలు త్యాగశీలతయు, నొండొకదండ మలభక్షకుండగు లుబ్ధాగ్రేసరచక్రవర్తినిమ్మ ఱపింపఁజాలు పిసినిగొట్టుతనమునుం గలిగి సమయానువర్తనప్రవర్తిని యగు రాజనీతి వేశ్యకాంత కాదు వేశ్యమాతయే యేలకాకుండును. ఇంతయేల ? ఈపరమరహస్యము తనబాహ్యాంతరచారిత్రముల నాదర్శప్రాయముగాఁ జూపుకొనుచుండుటచేత నేగదా మా యక్బరుచక్రవర్తి పులిపందివారడికైపడి జాతిమతవైషమ్యములం బెట్టుకొని యొం డొరులంగనినంతనే భగ్గునమండిపడుచుండు యవనహిందూజనమాన్య సామాన్యులం దన న్యసామాన్యసౌజన్యము నందఁజాలి, ఆ సేతుశీతాచల మహామహీతలంబు నెల్ల నేకచ్ఛ త్రాధిపత్యంబుగా నేలి యిరుదెఱంగులవారి నొక్కత్రాటి నడపించుచున్నవాఁడు. ఆహా లౌక్యుఁడన నక్బరే పరమలౌక్యుఁడు. రాజనీతియన నాతనిదే రాజనీతి!

అట్టి యాతనివిఖ్యాతరాజనీతి కతీతంబగు నీతిరాజంబును చతుర్విధోపాయములఁ బ్రయోగించి దేశమాతనైన నాలుశతాబ్దములనుండి గోల్పోయిన స్వాతంత్ర్యసౌభాగ్య మును ఆర్యావర్తములోఁ బునరుద్ధారణము చేయుటకై తదీయరాష్ట్రాధిపతులఁ బ్రబో ధించి శక్తివంతులం జేయ సమకట్టిరే గదా హిందూమహమ్మదీయ సమ్మేళనమున కా దిని మాతండ్రిగారగు భగవాన్దాసుగారేమి ప్రస్తుతము మేమేమి శక్తివంచనలేక ప్రయ త్నింపుచున్నారము. మా రసపుత్రులలోఁ గొందఱు ముఖ్యముగా మేవారువారిమా సంకల్పమర్మముం గ్రహింపఁజాలక మా మనోగతప్రీతులకు విపరీతవ్యాఖ్యాతలై మే మేమో వర్ణసంకరము చేయఁ గంకణము గట్టుకొన్నార మనియు, పతివ్రతాధర్మంబున సనాతనప్రఖ్యాతిగాంచిన రాజపుత్రసతీమణుల సతీత్వము నంటఁగలుపు చున్నార మనియు గంఠశోషగాఁ బలుకుచున్నారు. చేతఁగాని ప్రతాపుని రీతిని సతీ సుతాదుల తోఁ గొండకోనలంబట్టి కూఁడుగుడ్డలకు మోమువాఁచి మానమో మానమో యని కోఁతి పిడికిలిని బట్టిన నణుమాత్రమైన లాభ మున్నదా!

ఇప్పుడాతని తమ్ముఁడే తనకూఁతు మొగలాయీ జనానాకు డోలాగాఁబంప సంసిద్ధుఁడైయున్నాఁడే. తానేమిచేయఁజాలెను! సాగరజీ తనతమ్ముఁడుగాఁడా, మోహి నీబాయి తనవంశమునఁ బుట్టలేదా!

మ. అవివేకంబున నగ్నిపక్షి తనుఁడాయన్వచ్చు నవ్వారిక
న్గవ మూయున్మదిలోఁ దలంచి యసుకం గంఠంబుఁజొప్పించి త
న్నెవరుం జూడఁగ లేదటంచు నెదహాయిం బొందుచుందానఁ దా
ను వసించేరె సరే! కులంపుదుశ మున్యూం జెందనీ కాపనే. 24

వాఁడు ప్రతాపుఁడేమనియెదు! మా శిశోదియావంశమునఁ బుట్టిన శనియైనయితఁడు నన్యమతిసంపర్కము నేవగించుచుండఁడా! ఇప్పుడేమనునో. చేతగాని ప్రగల్భములు! అఖిలభారతీయ మహాసామ్రాజ్య శాసనసింహాసనమునందున్న అక్బరుషాహ యంతవానిని చిత్రము వచ్చినట్లు కీలుబొమ్మవలె నాడింపఁజాలు మానసింహునితోఁడనా పంతముపట్టి నెగ్గించుకొనుట! ఎట్లయిన మోహినీబాయి నిచ్చటికి రప్పించితినా ప్రతాపునివంశప్రతిష్ఠ వామపాదాంగుష్ఠముక్రిందఁ బెట్టి నలిపివేసినవాఁడనే! సలీముం గులామును గావించినవాఁడనే! మదీయభాగినేయుండగు ఖుసురూను భారతవర్ష మహాసామ్రాజ్య పట్టభద్రుం జేసి భవిష్యద్రాజ్యతంత్రంబంతయు నస్మదీయహస్తగతంబు గావించుకొనినవాఁడనే. ఇప్పుడామాటలెందుకు! తనచాకచక్యముచే సాగరజీని వలలోవైచుకొనుటకై పంపబడిన భూలోకాప్సరస చంద్రికళ యింకను రాలేదు.

[అంత సేవకుఁడు ప్రవేశించును.]

సేవ—మహారాజా! ఉదయపురమునుండి చంద్రికళ డోలావచ్చినది.

మాన—సరే! రానిమ్ము.

సేవ—చిత్తము.

చంద్రి—అంబరపురాధీశ్వరా జోహారు! జోహారు!

మాన—ఓహో! చంద్రికళ! ఉదయపురమునుండియేనా రాక?

చంద్రి—చిత్తము.

మాన—ఏమయ్యెను? సాగరజీ నెంతవఱకుఁ దెచ్చితివి?

చంద్రి—సాగరజీ నాకు దాసుఁడయ్యెను.

మాన—ఎట్లు?

చంద్రి—గాంధర్వమున.

మాన—ఏమీ! నీ గాంధర్వవిద్యామహిమచేతనా?

చంద్రి—మదీయ గాంధర్వవిద్యాదాసుఁడై గాంధర్వవిధిని నన్నుం బెండ్లియాడనున్నాఁడు.

మాన—ఏఁడీ! అతఁడెక్కడ?

చంద్రి—ఎక్కడనుండును! నన్ను విడిచి యొకనిమిషమైన నుండఁగలఁడా? నాతోడనే వచ్చెను.

మాన—సెబాస్ చంద్రికళా! నీవెంత నెఱజాణవే! మోహినిసంగతి?

చంద్రి—మోహిని రేపటి నెల్లుటి మొగలాయీ జనానాను డోలాగాఁ బంపఁబడును. రత్నపూరు ముట్టడి జరుగుచున్నది గదా! తమరు నటువైపు దయచేయుదురన్నా రని వింటిని.

మాన—ఏమో! ఆసంగతి నేటిదర్బారులోఁ గాని తెలుసు.

సేవ—(ప్రవేశించి) మహాప్రభూ! దర్బారునకు దయచేయుఁడని పాదిషావారి సెలవు.

చంద్రి—నే నిఁక సెలవుతీసికొనవచ్చు ననుకొందును.

మాన—సరే! సాయంకాలము సావకాశముగాఁ గూర్చుందము. నీసంగీతము విననాకును చెవులూరుచుండును.

చంద్రి—(తనలో) ఈదిక్కుమాలినపాట నాకెక్కడ వచ్చినదో గాని అహోరాత్రము లరవైగడియలు నాకు సంగీతసభలకే చాలకున్నవి. రాజధానిలో కాలుపెట్టితినో లేదో గులాముచేత సలీంరాకుమారుని వర్తమానము. పోతే మానభంగము! పోకుంటే ప్రాణభంగము! (పైకి) ఇప్పుడు దర్బారునకు నేను రాకతీరదుకదా!

మాన—అన్నట్టు నీవు సలీంరాకుమారుని యొద్దకుఁ బోయినప్పుడు మోహినీవ్యామోహ ప్రవాదము పరాకుపడకు.

చంద్రి—అదిగో! చూచితిరా మరి? ప్రస్తుతము రాజకార్యములయందు గెలుపుకూడ ప్రబలులగు పురుషుల భుజబల బుద్ధిబలముల కసాధ్యమై మాబోఁటి యబలల మీఁదనే పడుచున్నది.

మాన—చంద్రికళా! నీ వబలవా. ప్రబలులగు పూరుషుల వేయిమందిని జాపి పుట్టితివి

సీ. సంగీతరస మింత చవిచూపినం గాని
పట్టి పండ్లిగిలించి భ్రాంతిపడును.
అభినయకళ యొక్క హస్తంబుపట్టు వి
ఘ్నేశుఁడైనను పెండ్లి కాశపడును
సరసప్రసంగవైఖరి కింత దొరకొన్న
శుకుఁడేనియు వ్రతంబు జారఁబుచ్చు
మెఱుపుఁదీఁగంబోలు మేనిహొయల్ చూప
భీష్ముఁడేని యనంగపీడితుఁడగు

గీ. చక్రిచక్రంబు వజ్రివజ్రముఁ బినాక
పాణిశూలంబు కన్నను వాఁడిగాదె
చేఁడె నీమోరచూపను వాఁడితూఁపు
విటుల ధృతిఁజీల్చు నన్నచో వింత యేమి! 25

చంద్రి—సరే! ఇట్లే నన్నుబ్బించి చేయవలసిన పనులు జేయించుకొను చుండుఁడు. నేనిఁక సెలవుపుచ్చుకొందును.

(నిష్క్రమింపఁగాఁ దెరజాఱును.)

శ్రీ

రాజపుత్ర తేజఃపుంజము

ద్వితీయాంకము.

రంగము — కోటలోనుండి ఘోషాపాదర్బారుభవనమునకుం
బోవు ప్రత్యేకమార్గము.

[గులాం హుకా నెమ్మాయును, సలీం సారాసీసాయును
బట్టుకొని ప్రవేశింతురు.]

సలీం—అరే! గులాం! ఇప్పుడుదరికి నీవు చెప్పిన ఢోలామోహినీబాయి అంత అంద వుందిరా?

గులాం—ఆ! అచ్ఛా! బతేలాయక్కెవుంది సర్కార్! మిహిరా ఉన్నిసాకి అంత హుందం, సందం ఉంది లేదూ అందర్ కొందర్ అంతార్.

సలీం—(బుద్ధిపెసరికొట్టి) చుప్రేవ్! చోడ్దేవ్! ఉన్నిసాకీ దునియా సమం చస్తావ్. మిహిరాకే మహం జహాఁర్మె నహి. అందెయా దానియా పేమ్ నూర్జహాన్ ఖితాబ్ యిచ్చివామ్.

గులాం—జూటాబాత్ కాద్ సర్కార్! సాగర్జి జేటీబహుత్ లాయక్కెవుంది. కంగూ లేని చందూదాని మొహం చందనేయా గందమ్మె హుంది దేహం. హుందమ్మె సుందమ్మె యెందర్కైనా సుందర్యా నహీబోల్సక్తా సునో సర్కార్.

సలీం—అరే గులాం! అయితే అది అంత అందమ్మంది చెప్తావ్! దానితో హాసహ్యం స్నేహం చెయ్యాల. ఇందుకు మహాజీ రాజామాన్‌సింగ్‌తో ఖానీయామే బందోబస్తుచేయ్యాల!

గులాం—అమ్మాజీ జోడ్బాయి బేగమ్ ఠీక్ సేస్తే దరోబస్తు మనంలో అనకూలం అయిపోతాదీ సర్కార్.

సలీం—నహీ! నహీ! అక్డ బడేతంటావుంది. ఉన్నీసా కమామిష్ ఉల్టాసీదా అయింది యిందేకా. నీకీమాలుమ్?

గులాం—నహీనహీ సర్కార్! నాదిబుద్ధి మట్టీ ముద్దా. తెల్వాదు.

సలీం—(వీపుపైగుద్ది) జారే! హైవాన్! నీకిబుద్ధియెక్డావుంది? (చెవిలోనేమోచెప్పి) మాలుమ్ రే!

గులాం—అచ్ఛా! సర్కార్! మాలుమ్. గల్లాఖాలీఅయిపోయి ఆలోచన బుద్ధీ అంతా ఏకదం పైకీ వచ్చేసింది!

సలీం—హాహ్హాహా గులాం జరూర్సే దారూఖానాకుజాన్. పరాంస్ దేశ్‌బిలాతీసర్కార్ పసర్కార్‌రకమ్ తాజా దారు వచ్చివుంది విన్నామ్. తీకసేసా తీసుకురా! ఈ కచ్చా కచ్చారకం మంచి నిషా నేసేది లేదు.

గులాం—జీసర్కార్! ఉన్నామాఫకపోయి కొన్నాదంతా పట్కావస్తామ్ మాకీ క్యా ఫర్వా?

జరూర్సే మంషాక్సే యెల్లీ పోతామ్
పరాంస్ దేశం సర్కార్ కటార్ కర్‌స్తామ్
బరాబర్ మర్కార్ ర్కే నిషా సేస్తామ్
నోరోజా ఆసాకు నమాజ్ సేస్తామ్॥

(గంతుచు పాడుచు పోయితెచ్చి యిచ్చును.)

సలీం—(త్రాగి) ఆ! అచ్ఛానిషాఅవుతూవుండాది. అరె గులాంకీసా మాకీ ఫేక్మే పోయి.

గులాం—(పికారముగా పోయంగా సలీంత్రాగును. గులాం మిగిలినది త్రాగును. గంతుచు పాడుచుందురు.)

పాట—పరాంస్ దేశం దారూ సర్కార్ నిషా సేసి
బికారిసర్ కానాకి సికార్ సేస్తామ్
నోరోజామహా గ్మే కాంగ్రావేషం యేసి
భేషూక్సే పోషక్ తమాషా సేస్తామ్
సలీంసర్కార్ జీకి డోలానాసాయించి
తాజాజవ్వారీమే నజార్ కొట్టాం

జులుమ్ సే అలహాబాద్ కోటా లూటీ సేసి
హుజూర్ ఖజానా బజారీ పెట్టాం.

(తెరయెత్తఁబడును.)

దర్బారు.

[లోపల అక్బరుపాదుషా మంత్రి సామంత పరివేష్టితుండై కొలువుతీర్చి యుండును. వంది మాగధ గాయన గాయకులు తమతమ పనులు నిర్వర్తించుచుందురు.]

అక్బరు—గాయన గాయనీశిరోమణులారా! మీమీ వినోదములింక విరమింపుఁడు. చంద్రికా! అభినవంబగు నీయభినయ విద్యావైభవ మెంతయు నభినందనీయము. దర్బారుముగిసిన వెనుక పారితోషికమందఁగలవు. ఈలోపున కార్యాంతరము లున్న చక్కఁజేసికొనిరమ్ము. పొమ్ము.

చంద్రి—చిత్తము. పాదుషావారికి ఖుద్దునకొక యర్జీ దాఖలుచేసికొన వేచియున్న దాన.

అక్బ—ఏదీ! ఇటు తెమ్ము. (చూచి) సరి! నీకార్యములం దప్రమత్తురాలవై మెలంగుము. నీకోరిక నెరవేఱఁగలదు. పొమ్ము.

చంద్రి—చిత్తము. దర్బారుముగియులోపల ఢిల్లీలోని పూర్వపరిచితములగు రాణివాసములకేగి యభ్యంతరమందిరంబులఁ బునర్దర్శనము చేసికొందును.

అక్బరు—మంచిది. (చంద్రిక నిష్క్రమించును.)

అక్బ—మిత్రులారా! నేఁడు ప్రతాపునిచే పంపఁబడినదను సందేశము కడు సందేహాస్పదముగా నున్నది. అతుల ప్రతాపతేజఃపుంజముగు ప్రతాపుఁ డప్పుడైన పశ్చాత్తాపతప్తుఁడయ్యెనని వినుట సంతోషమే కాని యీవర్తమాన మెంతవఱకు విశ్వసపాత్రమైనదియో బుద్ధిమంతులగు మీరే యోచింపుఁడు.

మానసింగు—సార్వభౌమచంద్రా! నమ్మకుండు టెట్లు?

అక్బరు—ఎట్లా?

చ. ఇరువదిహాయనంబు లిటులేగ నితాంతపు టష్టకష్టముల్
దరికొన నొక్కనాఁడు నిటు దైన్యపుటుత్తర మంపియుండెనే
శరణను నే ప్రతాపుఁ డసుఁ జచ్చినఁ జచ్చునుగాక దీని నే
కరణిని నమ్మవచ్చు మఱికాదను టెట్టులు దక్కుతుండఁగన్. 25

మాన—ఏమో! మానవజన్మముగదా! అందులో నాదినుండియు సుకుమారముగాఁ బెరిగిన ప్రాణి. ఇప్పుడు మానహానియని యంతకాలము త్రమానుషముఁ జూపఁగలడు.

చ. కొమరులు మాతలు న్సతియుఁ గూఁతురు గుడ్డను మోము వాచి కా
ఱడవులనెంత కాలమిటు హైన్యము గొంచుఁ జూచి యోర్చుఁ లో
బడవని మానవప్రభువుఁ బానము సిద్ధి యెఱుఁగునే సుఖం
బడ నెవఁడేనిఁ జెప్పఁడీ ప్రాణము సన్నిజ జన్మమే కదా. 26

పృథ్వీరాజు—ఆర్యా! మానసింహా! అనన్యసామాన్య సాహసప్రతాపతేజఃపుంజమగు ప్రతాపుని ప్రకృతికిని సామాన్యమనుష్య ప్రకృతికిని హస్తిమశకాంతరము.

మ. రిపుకోటిసన్నవనియుక్తిర్తినిధి ద్వోర్వీర్యప్రతాపోరుధై
ర్యపరీతుండగుగదా ప్రతాపుఁడిక సర్వైశ్వర్యముల్ పోవనీ
త్రిపథోనాడి జిహ్వోన్మిమందు వసునే తాళుముర్లన్యవనే
విపరీతం బిది సమ్మెసుల్లు? రవి యుర్విన్ వెర్రెల్ గాయునే.

మాన—ఓహో! అంతటి మానధనులా మీ బావగారు ప్రతాపసింహమహారాణావారు! ఇంతటి సార్వభౌమ చక్రవర్తులు గావుననే కాంభోలు నిప్పుడు మహారణ్యములో బిడాలచక్రవర్తులయి తిరుగుచున్నారు. ఎందుకో యింకను మొండితనము.

గీ. విడిచె చిత్తూరు నుదయపూర్వడిచినాఁడు
కమలమియరను దుర్గంబు కడకు విడిచె
నిన్న నాహల్దిఘట్టున నష్టివిడిచె
విడువ లేకుండె ప్రాణమే వెత్తియగును. 28

పృథ్వీ—మానసింహా! పరోక్షమున పరిహాసింపుటయా పౌరుషము.

మాన—ఇందు పరిహాసమేమున్నది? ఉన్న సంగతియే. చిత్తూరుకోటఁ గోల్పోలేదా, ఉదయపురముమాట ఉన్నదియా, హల్దిఘట్టున పలాయనము బద్ధమా; ఇఁక నున్న కమల్మియరు నిన్న మే మాక్రమించుకొనలేదా ?

పృథ్వీ—ఓహో! కమల్మియరు మీరుపట్టుకొన్న ముచ్చటయే మెచ్చవచ్చును.

ఉ. వక్రమతిన్ కమల్మియరు భావినిదా వెడి నీటిలో విషూ
చికిత్సిమిదోహదంబయిన ద్వేషముఁ గల్పఁ దమంత పోయి రా
యక్రమమా నుతింతు కృతివై నిజమొప్ప రెఱుంగనట్లు! సీ!
విక్రమమా భవాదృశులు వీరులకున్ రజనీచరక్రియల్. 29

మాన—చాలులే! ఇట్టి కనుప్రబ్బుమాటలు దర్బారులో నమ్మువారెవ్వరును లేరు. ప్రతాపుని ప్రస్తుతస్థితినిబట్టి యున్నమాటాడిన నీకంత యుపయోగించునన మేల! నిజమునకు ప్రతాపుడే మానవంతుఁడేని నిట్టిస్థితిలో ప్రాణపరిత్యాగము చేసికొనియుండును.

పృథ్వి—ఓయీ! అతఁడొకవేళ సద్యఃపాతియగు నీభౌతికదేహమును పరిత్యజించినను పరిత్యజించుఁగాక. జగద్విఖ్యాతమగు నాతనికీర్తికాంత మాత్రము క్షణక్షణోజ్జీవితమై శాశ్వతమై సజీవమై సకలదేశాభిమాని ప్రాతర్వందనీయమై అజరామరమై సమస్తచరాచర సమన్వితానేకశీతాచలమహీతలనాట్య రంగస్థలంబున నఖండతాండవాయమానముగాఁ దాండవమాడుచుండును సుమా! ఇఁక కేవల లోకాయతమతప్రవర్తకులగు మనబోంట్ల మాటనేమి విచారణీయము.

మాన—ఓయీ! చుట్టఱికముకతంబున నీవాతని బట్టువలె పొగడుకొనవచ్చును మాయము బును తలపెట్టుట కేమిహేతువు?

పృథ్వి—ఇదియు నున్నమాటయే. అందుల కనుకుఁబోదువనమేల?

అక్బరు—ఓ రసపుత్రవీరులారా! శాంతింపుఁడు. మానసింహునిమాటలో పొరపాటు లేదు. ప్రతాపుని ప్రస్తుతస్థితినిబట్టి యాతఁ డట్లూహించె.

మ. బలములేదు, ధనంబు సున్న, బలవద్వైరంబు సాధింపఁగాఁ
దలపోయుంగఁ బ్రతాపసింహునకుఁ జిత్తభ్రాంతి యేమి? భి
ల్లుల మూకంగొని భిల్లనాయకు నెనర్గొంచు నా కుక్కలోఁ
క లలిం బట్టుచు గౌతమీనదికడం దాఁటంగా నెంచు రే. 30

అసహాయుండయిన ప్రతాపుఁ డెంతధైర్యవంతుఁడైన నేమి ప్రయోజనము?

పృథ్వి—ప్రతాపుం డసహాయుం డెట్లగు? మొన్నటివఱకు మనకు ప్రక్కలో బల్లెమువలె నుండిన జయమల్లుని పుత్త్రుండు జయసింహుఁడు మొదలగు సింహాళిక్రియు లెందఱో కలరు.

మాన—(కోపముతో) ఓహో! అట్లనా!

మ. జయసింహుం డొకనీచుఁడే యగును; పశ్చాద్భాగ్యప్తిం గాంచి యా
సయుఁ జెందందగు నా ప్రతాపుఁ, డింక లచ్ఛాయించు మ్లేచ్ఛనాం;
జయమే గాని మఱొండెఱుంగ దిది, యస్మద్బాహుదండాసి మొ
ద్దయి పోలేదుగదా ప్రతాపుదెస నేలా వ్యర్థవాగ్జాలముల్?. 31

అక్బరు—రాజా మానసింగజీ ! మీయప్రతిమానప్రతాపంబునకు దుస్సాధ్యం బొండు కలదా ! ఈసామ్రాజ్యమునం దర్ధభాగాధికము భవద్బాహుబలసంపాదితమే గదా! * * * *

ఆర్యా ! పృథ్వీరాయా ! ప్రతాపుని యుత్తరపు యథార్థోదంతంబులు దెలియం దమరొక్కపరి శ్రీమయనక కమల్ మియర్ దుర్గమునకుం బోవలయును.

పృథ్వీ—చిత్తము. షాహుషావారు నాకుం బదునైదు దినములు గడువు దయచేయించిన నాయుత్తరపు నిజస్థితి నివేదింపంగలను.

అక్బరు—మంచిది ! రాజామానసింగజీ ! రేపే మరల రత్నపురమునకు సలీంరాకుమారునితో నుచితబలసమన్వితులై పోవలయును. ఏడీ? సలీమెక్కడ ?

అబుల్ ఫజల్—అదిగో యువరాజసింహాసనము నలంకరించి యున్నారు.

అక్బ—కుమారా !

సలీం—(పరధ్యానముగా నూరకుండును.)

అక్బ—(రిచ్చపోయి) అయ్యో ! మాచితిరా ? సర్వకాలసర్వావస్థల యందు నిట్లే. మిహిరను పంపివేసిననాటనుండియు నీతనియవస్థ యిట్లేయున్నది.

అబుల్—సమయము కని చక్కచేసిన స్వస్థపడవచ్చును.

అక్బ—ఏమో ! అన్నిటికిని మీదేభారము.

శా. ఆదిగ బైరముఖాను పేనవడి చానై యున్న యీ మొక్కకుం
బ్రోదిం గల్పనఁజేసె నా వెనుక మీరు న్మానసింహుండు పెం
పేదఁగ సైనిక కార్యఖడ్గముల సద్వృష్టిన్స్నానం జేసి రీ
పాదు న్నేతుహిమాద్రులంటుకొనని పైభారము న్మీదిగ్యే. 32

అబుల్—షాదుషావారినోట నిట్టిదైన్యోక్తులు వచ్చునంతప్రమాదమేమి సంభవించినది?

చ. చిన్నతనంబునం దుడుకు చేఁతలుచేసిన నట్టియున్న, ఈ
తెన్నులు పెద్దయగా కొలఁదిఁ దీఱవె, బాల్యమునందుఁ జెట్టలై
యున్న మనుష్యు లెందఱిల నూర్జితులై మనరే వయస్సు రా
నిన్నటికంటె పినికయి నీమన మంచునఁ జింత మానుమా. 33

అక్బ—కుమారా ! తెలివివచ్చినదా ? మేము నేఁడే కార్యాంతరమునఁ బోవుచున్నారము. భవిష్యచ్చక్రవర్తివగుటచే నీతో నొకసంగతి చెప్పవలసి యున్నది.

సలీం—(లేచి చేతులుకట్టుకొని నిలువఁబడి తలవంచి) బరాబర్ ; సర్కార్!

అక్బరు—

చ. చటులాసేతు హిమాచలంబగు మహీచక్రంబు సర్వంబు ని
ష్కటుబాహుద్వితయంపుటాగ్రహమునిల్పం బూనితిఁ సుమ్ము; ఇం
కెటులం గాచెదవో కుమార, వినుమే వృద్ధుండనౌచుంటి ని
క్కటమౌ కష్టము లంది కూర్చితి సుమా! కోటల్ప్రకుమారాష్ట్రియున్.

అబుల్—సార్వభౌమచంద్రా!

చ. కొడుకును నంతవాఁడెయగుఁ గూర్చును రాష్ట్రము మొక్క వాజనోఁ
దడయక హల్దిఘట్టునఁ బ్రతాపుని యంతటి శూరుఁ డోలఁడే
గడగడ లాడరే రిపులు కైదువు చేఁ గొను నంత సింగపు
గనుపున నక్కలూన బసువా చెనువా విసువా విచారముల్.

వజీరు—సార్వభౌమచంద్రా! మనసామ్రాజ్యము ధ్వంసముచేయుట యంతసులభ సాధ్యము కాదు.

సీ. అసహాయశూరసాహస విక్రమంబున ద
క్షిణభారతం బేలె నాఁడు శివాజి
కార్యదక్షుల కొక్కఁడే చాలు రాట్పుత్ర
పల్లెఁ డా తోటమల్లుఁ డుండ
సహస్రనామా జ్ఞానసర్వస్వ నిలయంబుల్
భజనసు దేశీకవిగుఁ డుండ
సంగీత సాహిత్య శౌర్యంబులకు నిధి
బీరబలుండను నీసుఁ డుండ
నీదు రాజ్యంబునకు త్రినేత్రుఁ డైన
తేరి చూడంగలాఁడె విచార మేల?
వెడలి రమ్మింక నేగ దిగ్విజయయాత్ర
కొడవ పూరింపుమీ జయపత్రము గఁడా. 36

(ఆస్థానమున గంటమ్రోగును.)

అందఱు — జయము. జయము. పరమేశ్వరుఁడు మనపక్షమునఁ గలఁడు.

అక్బ — మిత్రులారా! నేటికి దర్బారు చాలింతము. సేవకా! అభ్యంతరమందిరమునకు దారిచూపుము.

(నిష్క్రమింపఁగాఁ దెరజాఱును.)

రంగము — రత్నపూర్ కోట.

[దేవిడీ ముంగట సిపాయిలాయుధపాణులయి కావలియుండ లోపలగదిలో నొక మంచముపై గణపల్లుఁడు పవ్వళించియుండును. మనుమరాలు మోహినీబాయి యుపచారములు చేయుచుండును.]

రణ — బిడ్డా! ప్రతాపుఁడింకను రాలేదు. ఉత్తరమందెనో లేదో! నాశరీరస్థితి దినదినము క్షీణదశకు వచ్చుచున్నది.

మోహి — ఏమీ ఇంకను గడువుకలదే! మొన్న నేగదా నిరాశవ్రాసిన యుత్తరము నొక శిలీముఖముఖంబున నశ్వారూఢుఁడై పోవు నావీరాగ్రేసరున కందఁజేసితి!

గణ — కుమారీ! నాకేమియుపాయముఁ దోఁపకున్నది.

గీ. జగతు రుజగ్రస్తుఁగా లేచఁజాల నేను
వైరు లరికట్టి రేఁబుఁ బోవంగ నిక
తండ్రి నేమి నిన్నుఁ గాకకుఁ దాగ్ర నెంచె
ఎవరు దక్కిఁకనిను గాన నేదివెఱపు? 37

మోహి — తాతా! నాకొకయుపాయము తోఁచుచున్నది. కోపగింపరేని మనవి చేయుదును.

గణ — బిడ్డా! నీపయికోపమా! ఎంతమాటమ్మా! ఆయుపాయమేమి? నిరపాయమేని నవశ్య మవలంబింతము.

మోహి — నామూలముననగదా యింతచేటు వాటిల్లినది!

ఉ. మానము పోవునన్ మొద మానవతీమణికిన్ స్వకీయమా
ప్రాణము పిమ్మటే వెరవటంచును దెల్పిరి నీతికోవిదుల్
మానితకీర్తిసాంద్రి నిరుమా యనుమానము మాను, మింక మ
త్ప్రాణము ధారవోసెదఁ గృపాణముచే నిజమానరక్షకై. 3

రణ—(చెవులుమూసికొని) హర హర! హతోఽస్మి! హతోఽస్మి! కుమారీ! ఆఁడు బుద్ధిచే సాహసించెదవు సుమా!

ఉ. పుట్టెకుకూఁటిబగ్ల మది పోఁఘున నిగ్ననుమండిస్మే బిగం
బట్టితి పాణి మిత్రుని పద స్నను బాసిన నాఁకు శోకమే
కట్టెది సాహసింప నని పల్కఁగను చేఁజెయివైచి, నీకు నా
యొట్టుసుమీ తెగింపకుమి యోతనయా! వినయా! నయాన్వయా!

[అంత నొక యవనయోధుని వేషమున జయసింహుఁడు ప్రవేశించును]

జయ—(తనలో) అక్కటా! అప్పుడే కార్యము మించివచ్చినట్లున్నదే. నేనెంతత్వరితగతి వచ్చినను సమయమున కందఁజాలనైతిఁ గాఁబోలు.

ఉ. ఎయ్యెడ మ్లేచ్ఛసైన్యచయమే! అక్కటకట కోట నప్పుడే!
దయ్యములు పిశాచములు తాండవమాడెను మేడలందు, నా
కయ్యెడ కేగుటెట్లో? రిపుహస్తములం బడకుండఁ దొయ్యలిన్
చయ్యనఁ గాచుటెట్లొ? నగుచందము శ్రీఁగ దిఁ కేలుచేయుదున్?

కానీ! ఇప్పటి కీవేషముననే కార్యము సాధించెదం గాక. (కొంతదవ్వరిగి) అప్పుడే యర్ధరాత్రము కావచ్చినట్లున్నది. (ఇటునటు పరిశీలించి)

శా. స్కంధావారమదెల్ల మాటుమణిగెన్ గాపున్న సైన్యంబులన్
బందస్తంభములట్లు నిల్చెఁ గుటిల వ్రాతంబులుం గూర్కెడిన్
గంధేభంబులు శాంతినొందె నిజఘీంకారంబుల న్మాపుచుం
గల ధీదర్పము పేర్మి నే నిపుడె దుర్గద్వారముం జేరెదన్. 41

పోనీ పాణిద్వారమునఁ జొచ్చుట కింతకన్న సుగమ్యముగానుండు నేమో! (ఆలోచించి) ఛా! అదిపౌరుషశూన్యంబగు నాలోచన.

శా. సద్వాంశంబున గొన్న రాజసుతుఁడన్ శౌర్యప్రతాపోజ్జ్వల
ద్విద్వద్వాదితుఁడైన శూరజయసుల్ పృథ్వీశపుత్రుండ, నా
పద్వర్గంబున నున్న వారి వెతఁ దీర్పన్వచ్చి యున్నాఁడ, సిం
హద్వారంబునఁగాక వేఱుగతి డాయంజూతునే భీతినై. 42

(కొంతదూరము నడచి) ఇదిగో! నల్లమద్దులవలె నిచ్చట నిద్దఱుసిద్దీలు తుపాకులు

చంకనూఁదుకొని నిలువఁబడి నిద్దురపోవుచున్నారు. (సమీపించి) ఓరి ముద్దులా గా! ఇదియేనా మీజాగ్రత్త! కదలరు! మెదలరు! మీ యట్టినిర్నిద్ర ప్రతాపులే తుదకు ఉదకములు గాపున్న నేనొక్కడనే కాదు దళములకు దళములనే దింపివేయవచ్చును. ఇదిగో! ఈ ముద్దులలో నొకఁడు కదలుచున్నట్లున్నది. సరే! నిద్దురమైకముచే వీరిచేతితుపాకులు తమంతనే జారినవి. మొదట వీనిని జాగ్రత్త పెట్టవలయును. (తుపాకులుతీసికొని) ఇంక లోనఁ బ్రవేశింతును. అభ్యంతరపరచెనా నాప్రతాపాగ్నికి వీఁడే ప్రథమాహుతి యగును. (లోనికిపోవుచుండును)

మొదటిసిద్దీ—కోఁణ్ హైరే అద్మి హైరే! హైరే!

జయ—ఫర్వానహీ! దోస్తీహై! (లోనికిఁబోవుచుండును.)

మొదటి—దోస్తీ నై! నేస్తమ్నై! అరె రేసిద్ధిగాం! ఉటో! ఉటో! దగా! దగా!

రెండవసిద్ది—మహారాజ్. కడ్బిడ్ ఖాఁ. అర్ధారాత్రికా రా నీకీ! ఆమీదమాకీ

మొద—అరే! ఉటోరే! బడేకోపం వచ్చాయ్ దగాఖోర్ జులుంసేసి తలాయిం చూపోతువున్నాయ్. నిగుల్ పూరాగా దగులాజీ! (జయసింహునితో) ఆగు! ఆగు! టలాయించూ యెంతదూరం పోతావ్. మాటా సెప్పు.

జయ—ఇదిగో! ఈకత్తిపోగే నీకుమాట.

(ఇరువురు కలియఁబడ నటికివేసి లోనికిపోవుదురు.)

తుచ్ఛులారా! ఇంక మరొకవైపు తిరిగి యల్లాను తలంచుకొనుఁడు. (లోపల ప్రవేశించి) అదిగో వృద్ధుఁడు పందముపట్టెను మనుపరాలేకాఁబోలు ఉపచారములు చేయుచున్నది. అయ్యయ్యో! ఈమె కెంతదురవస్థ పట్టుచున్నది. హా! భ్రాతృద్రోహీ! సాగరా! ఈసాధుబాధకు నీవే యుత్తరవాదివి సుమా! అక్కటా! చెక్కుగిరిన పాల్కురు నీసుకుమారశరీరిణి ఈమె మొగలాయీ పెనాచాను దోలాయనుట. అక్కటా! ఈవీను రాలి ప్రస్తుతరూపమెంతజాలి పుట్టించుచున్నది!

చ. చిటిపొటి మాటలు న్నుపరి చీఁకు నెకాదఁ గృశింపనీక ని
ష్కుటిలములైన చూపు లరిగుర్వొలిపుచ్చఁగ నెట్లొ మాటి గే
రటులును పొంగివచ్చెడు నిజానుశ్రితరంగము లట్టె యాప్చి మి
క్కుటమగు ప్రేమమూర్తి యనఁ గోమలి తాతపదంబులొత్తెడిన్. 43

మోహి—దాదాజీ! ఎవ్వరో మనదిక్కునకే వచ్చుచున్నట్లున్నది. వేషము చూడఁ గాఁ దురుష్కయోధునివలె నున్నాఁడు. ఇఁకనేమి గతి?

రణ—బిడ్డా! భయపడకుము. ఏవీ నాకైదువు?

శా. ఓరీ! మ్లేచ్ఛకులాధమా! నిలుపు మీ పున్నత్తతం జెందినా
వాం! రాత్రిం జొఱఁగా హాపించితివి రాజాంతఃపురంబంత భా
జారై పోయెనె నీకు, సాగండి పుచ్ఛాంగోలు నిన్నిట్లు; రా
రా! రక్తప్రసరప్రవాహము బ పారింజేతు నీమేనునన్. 44

జయ—అయ్యో! నాయీబహిర్వేషము వీరిని భ్రమింపంజేసినది. వీరబలా వృద్ధులు గదా! నేనెంతబుద్ధిమాలిన వేషము వేసితిని! (తీసివేసి)

చ. తడఁబడఁగోకుమోసుకుగా ధన్య! తనుగుప్తుఁడఁగాను, నీప్రమ
జడియుప మోసంభీతస్త్రగ్రామాబలింగోచర! వచ్చితి బ్రీతా
పుఁ డనుప నేఁ బ్రిపసప్రతుస్రద, శ్రీజయసింహసుతుండ, న
ప్పుడె మరవానె మొన్నగద, పోఁగని బాణము గ్రుడ్డఁగొట్టవే 45

మోహి—(చప్పనలేచి చివాలున చాటునకుఁబోయి నిలువఁబడును.)

రణమల్లు—(ఆత్రముతో చేతులుచాఁచి) నాయనా! జయసింహా! వచ్చితివా? ఏదీ నన్నొకసారి కౌఁగిలించుకొనుము మ్లేచ్ఛసైన్యముచే నరికట్టఁబడినయీదుర్గము నర్ధరాత్రము నెట్లు చొరఁగలిగితివి? వారిలో నెవ్వరు నడ్డగింప లేరు గద!

జయ—(దగ్గఱకూర్చుండి) అడ్డగించిన సిద్దీల నిద్దఱఁ బెద్దనిద్దుర పొందించియే వచ్చితిని.

రణ—బలే! మంచిపనిచేసితివి.

మోహి—దాదాజీ! వారికళేబరములుపాఱవేయించినఁగాని ప్రమాదము వచ్చునేమో.

రణ—సరే! సేవకుల కాజ్ఞాపించెదము.

జయ—(నవ్వి) అబల యగుటచే భయపడుచున్నది.

మోహి—(తలవాంచి) భయము కాదు. పనిపనులు గుప్తముగానడపించుట మంచిది కదా!

రణ—జయసింహకుమారా! అటుగాదు.

గీ. బాలుఁడయ్యును గొప్పబుద్ధిశాలిని సుత
కుడిభుజంబట్లు నాకుఁ దోడ్పడును బనుల
నన్నిటికి దీనినే నమ్మియున్నవాఁడ
దైవచిత్తంబ దెట్టులు తనరఁగలదో! 46

జయ—రణమల్ రాజచంద్రమా! ఇంకఁ దమస్వాంతంబున నావంత శాంతమేనియుం జోటీయంజనదు.

గీ. భూమితగ సస్వాంధి ప్రతాపుఁడు గలఁడు
మేటిశూరుల సామీఁద మేము గలము
మూర్తిపై మీసకలు మూఁగకు మొలచి యుండ
కసుతో న్సుట్లుఁగలఁడొ త్రినేత్రుఁడైన. 47

మోహి—(జయసింహునిఁ జూచి సంతోషగర్వము నటించును.)

రణ—అందుకేగదా! ఈవిషమావస్థలో మీసహాయముఁ గోరుట. కుమారా! రాణా వారెక్కడ?

జయ—రేపటు నెల్లుట సైన్యసమేతులై యిచ్చటికే వత్తురు.

రణ—నాయనా! చూచితివా మాయవస్థ! నాస్థితి నేఁడో రేపో యనునట్లున్నది, కావున నతితరలభ్యంబులును, అమూల్యంబులు నగు రెండు వస్తువులు మీవశము చేయవలసి యున్నది. అంతపర్యంతము నాయంతరాత్మకు శాంతి యుండదు. అత్యంతపవిత్రయు శిశోదియావంశాలంకారయు నగు నీసుకుమార గాత్రి మదీయాగోపితాత్రి మానధనమ్ము బొక్కటి—

మోహి—సిగ్గుచే లోనికిఁ బోఁబోవును.)

రణ—బిడ్డా! సిగ్గేల? ఇట్టిప్రమాదస్థితిలోఁ జెప్పవలసిన సంగతులు చెప్పక మోమోటపడిన లాభమున్నదే! ఆగుము.

మోహి—లోపున చిన్నపని యున్నది. ఎక్కబెట్టుకొని యిప్పుడే వత్తును. (పోవును.)

రణ—కుమారా! ఇంక రెండవది పరమరహస్యము. (చెవిలోనే మోచెప్పి ప్రక్కక్రింద గుప్తపరచిన యొక పేటికతీసియిచ్చి) అయ్యా! ఇందుఁగలవి గడింపరాని వస్తువులు. మనవా రుదయపురము తిరిగి స్వాధీనము చేసికొనిననాఁడుగాని దీనిఁ దెఱపింపఁజనదు. అంతవఱకు నిది ప్రతాపుని యాధీనమున నుండవలయును.

జయ—చిత్తము. దీనిని ప్రతాపుని కందఁజేయువఱకుఁ బ్రాణతుల్యముగాఁ గాపాడుటయే నాపనిగాని దీనిలోనున్నవానితో నాకు సంబంధములేదు. దీనిని తెరచువిషయమై తమయుత్తరవులు రాణావారి కెఱింగింతు.

మోహి—(తిరిగి ప్రవేశించి) దాదాజీ! కొంచెము పానీయము పుచ్చుకొనకున్న నుదయమునకు నీరసమెచ్చగును. (ఇచ్చును.)

రణ—(పుచ్చుకొని త్రాగి) బిడ్డా ! జయసింహుని జూచినంతనే నాకెక్కడలేని సత్తువయును వచ్చినది. ఇంకను నీరసమెక్కడ ?

మోహి—ఆప్తసమాగమ మట్టిదియే. అందులో సామాన్యులు కారు. ఆపద్బాంధవులగు నాప్తులు. వేఱ చెప్పవలయునా !

రణ—కుమారా! జయసింహా! నిన్న నాకొక పాడుకల వచ్చినదోయి ! అది కలగాదు నిజముగా జరిగినదానివలె నిప్పటికిఁ గన్నులకుఁ గట్టినట్లున్నది. ఎవరో యొక రసపుత్రస్త్రీ యఁట మనసన్నిహితబంధువర్గములోనిదేయఁట. ఢిల్లీలో జరుగు నౌరోజాపహారు మాడఁబోయినదఁట. ఎవఁడో స్త్రీవేషము నందుసంచరించుచుండి యామెఁ జూచి యరికట్టెనఁట. ఆమె నయమునను భయమునను వానిబుద్ధి మఱల్పఁ బ్రయత్నించెనఁట. అతఁడు వినక బలాత్కరింపఁజూచెనఁట. ఆమె తనయిలువేల్పు కాళీమాతం బ్రార్థించెనఁట. దేవి కత్తియిచ్చెనఁట. ఆమె కత్తియెత్తి వానిందెగవేయం బోయెనఁట. అంత నాతఁడామె కాళ్ళపైఁ బడెనఁట. అంతలో కాళీమాత బాణభట్టుగా మాఱిపోయె. ఆ ధూర్తుఁ డక్బరు పాదుషాయయ్యె. ఆపతివ్రతాశిరోమణి మన కమలాబాయియే. అక్కడ నేనుంటినఁట. ఇక్కడ మాకోట కాలిపోయినదఁట. మోహిని యేమయ్యెనోయని నేను మిగుల నారాటముతో బరుగులెత్తుచుంటినఁట. ఇంక నేవేవియో యూహింపరాని యసందర్భములు గల కల వచ్చినది.

జయ—మనసు చెదరియుండునపు డిట్టి కలలే వచ్చుచుండును. దీనినిగూర్చి విచారింపక నేటిరే నిశ్చింతగాఁ బండుకొనుఁడు.

రణ—సరే! మీరును సుఖనిద్రం జెందుఁడు.

(తెరజాఱును.)

శ్రీ

రాజపుత్ర తేజఃపుంజము.

(రాణాప్రతాపసింగు)

తృతీయాంకము.

1. రంగము—ఢిల్లీలో రసపుత్రసామంతులుండువీథి.

[బాణభట్టు వ్యాకులచిత్తముతోఁ బ్రవేశించును.]

బాణ—(తనలో) ఆహా! కార్పణ్యము! ఈపిశాచ మావేశించిన మానవుం డెంతటి పాపకృత్యములకైన వెనుదీయఁడు గదా.

ఉ. హైన్యపుఁజేఁతలా, వికృతులా, యతులశ్రిత మిత్రఘాతలా,
శూన్యపుఁజిత్తులా, యపరిశుద్ధప్రవృత్తుల, జీవహాత్యలా,
కన్యలపాట్లు, కాఁపురపుఘాతల, తా నెదిచేయలేదు! కా
ర్పణ్యముఁ గొన్న చిత్తమపురా! తలపోయునె పుణ్యపాపముల్.

పాపము! మాప్రతాపుఁ డెప్పుడో యీమానసింగునకు పంక్తిభోజన మీయలేదఁట. ఆ పగ మదినుంచుకొని యిప్పుడాతని కుటుంబమున కీనీచుఁ డెంతటి యుపద్రవమును జేయ సంకల్పించుకొని యున్నాఁడు. ప్రతాపుని సోదరియు పృథ్వీరాజు భార్యయు నగు కమలాబాయికి రాఁబోవు నౌరోజా మహాలులో మానభంగము చేయింపఁ బాదిషాను బురికొల్పి కార్యాంతరవ్యాజమున నామెభర్తయగు పృథ్వీరాజును బట్టణమునుండి పైకంపి, తాను రత్నపూరుపై దాడివెడలి ప్రతాపభార్యత సాగరజీ పుత్రి మోహినీబాయిని మొగలాయీజనానాకుఁ బంపుటకై భగీరథప్రయత్నములు చేయుచున్నాఁడు. జ్యేష్ఠుండగు సలీమును గులామును గావించి తన భాగినేయుఁడగు ఖుస్రూకు రాజశ్రీ

మిప్పించవలయునని చేయరానిపనులు చేయుచుఁ బడరాని కడగండ్లం బడుచున్నవాఁడు. పైకార్యసాధనోపాయము నిజభుజబల బుద్ధిబలంబుల కతీతంబగుటచేతఁ గాఁబోలు చంద్రికళయను నొక సానిదాని కాస చూపించి దానిచే నెన్నియో యకార్యములను గావించుచున్నవాఁడు. అదిగదిగో! చంద్రికళయే గాఁబోలు మానసింహుని మందిరంబుననుండి వచ్చుచున్నది. నిన్న సాముద్రికవ్యాజంబున దీనినోటినుండి కొన్ని రహస్యములను వెడలగ్రక్కించితిని గదా! మంచిమాటలాడి నేఁడు మిగిలినవాని నూడఁ దీయవలయును.

[అంత చంద్రికళ మానసింహుని మందిరమునుండి ప్రవేశించును.]

చంద్రి—ఓహో! సాధూజీ! ఇక్కడనే యున్నారా?

బాణ—ఆ! ఇక్కడకేవచ్చినారము. రాజామానసింగు లోపలనున్నాఁడా?

చంద్రి—ఆ! ఉన్నారు. నిన్ననే రత్నపూరునుండి వచ్చినారు.

బాణ—రత్నపూర్ మోహిని వచ్చినదా? ముసలిరణమల్లుఁ డెట్లున్నాఁడు?

చంద్రి—పాపము. రణమల్లుఁడు గతించేనఁట. మోహిని యింకను రాలేదు.

బాణ—(తనలో రిచ్చపడి పైకి) సరే! నేఁడు కాకున్న రేపుజరుగవలసినదే. నారోజాలో కమలాబాయి విషయమగు నుద్యమము మానుపించు ప్రయత్నము లేమైనఁ జేసితివా?

చంద్రి—చేసితిఁ గాని కార్యములేదు. ఆవిష యప్పుడే ఫాదుషా తలకెక్కినది. ఇఁక దింపుట కష్టసాధ్యము.

బాణ—సరే! పశ్చాత్తాపమే పర్యవసానము. రేపే గాఁబోలు ఖుష్‌రోజు. నీ వాపని మీఁదనే వారియింటికిఁ బోవుచున్నా వనుకొందును. పొమ్ము. పొమ్ము. విశేష దోహదము చేసితివా నీకొంప మునుఁగు. జాగ్రత్త.

చంద్రి—అయ్యో! నిజమునకు నాకీపని యిష్టములేదు. ఏమిచేయను! వారు ప్రభువులు. కాని స్వామీ! నాహస్తబలము పూర్తిగా సెలవిచ్చినారు కాదు. కమలాబాయిగారియొద్దకుఁబోయి తిరుగుఁ దలలో పురల తమదర్శనము చేసికొందును. తమ రీప్రాంతముననే కదా యుందురు.

బాణ—నీహస్తబలము బహుప్రశస్తముగానే యున్నది. సావకాశముగా చూడవలయును. మంచిది పోయిరమ్ము.

(నిష్క్రమింపఁ దొరజారును.)

2. రంగము—పృథ్వీరాజు మందిరము.

[కమలాబాయి విశ్రమించియుండును.]

కమలా—(తనలో) నేఁడే కాంబోలు కుష్రోజు పండుగ. అందఱును స్త్రీవేషముందు రఁట. దేశములో లేనివస్తువుల నెల్ల తీసికొనివచ్చి విక్రయింతురఁట. ఒకమాఱు పోయి చూచినం దప్పేమి? ఇంతకు భర్తగారి యనుజ్ఞ గైకొంటిని. బాణకవి ముసలిపిచ్చచే లేనిపోని యనుమానములు పెట్టును. ఆ యనుమానముల కంతగా నాధారము కానరాదు. అదిగో బాణకవియే మరల వచ్చుచున్నాఁడు.

బాణ—(ప్రవేశించి) అమ్మా! చివరకుఁ బోవుటకే నిశ్చయించినారా?

కమలా—ఆ! అట్లే తిరిగి రెండుగడియలలో వత్తును.

బాణ—సరే! మీచిత్తము. ఏదేని నవసరము తటస్థించినపుడు మనయిలువేల్పు మృగేంద్రవాహనను బ్రార్థింపుఁడు. గుప్తఖడ్గము మఱువకుఁడు.

కమలా—మంచిది. మీయుపదేశము శిరసావహించెదను.

బాణ—దేవి మిమ్ము రక్షించుఁగాక. నాకు సెలవు. (నిష్క్రమించును.)

[చంద్రికళ ప్రవేశించును.]

చంద్రి—అమ్మా! సవారీసిద్ధమయి చాలసేపయినది. ఇంక నాలస్యమేల? మనము తిరిగి వేగముగా రావలయునుగదా!

కమలా—ఇదే వచ్చుచున్నాను. (ఇరువురు గలిసిపోఁగాఁ దెరవాలును.)

బాణ—(పైకివచ్చి) సరే! మీరు వెడలినారు. ప్రచ్ఛన్నమున వీరిని వెంబడింపవలయును. స్త్రీలకుఁగాని ప్రవేశములేదఁట. మంచిది. ఆలోచించెదను. (పోవును.)

3. రంగము—అంతఃపురములో మహారు. మహారులో నొకగది.

చంద్రి—అమ్మా! ఈయంగడిలో చిత్రవిచిత్రములైన సరకులు ముద్దిమను వస్తువులు, నగలు, నాణెములు, జరీచీరెలు, బుటేపరికిణీలు సమస్తము గలవు. రండు. ఎవరమ్మా ఈయంగడిలో? తలుపుతీయుండండి.

[స్త్రీవేషమునున్న యక్బరు తలుపుతీసి చంద్రికళను పొమ్మని సైగచేయును.]

చంద్రి—అమ్మా! మీరిక్కడనే బేరము చేయుచుండుఁడు. ఇదే పొరుగంగడికి నేఁ బోయి యొకవస్తువు ఖరీదుచేసికొని చిటికలో వత్తును.

కమలా—చంద్రికళా! ఉండుము. నా కిది క్రొత్తస్థలము.

స్త్రీ—అమ్మగారూ! భయమూలేదండి. లోనికీదయచేయండి. వచ్చికూర్చోండి. మీరు కోరినవస్తువు తీసికొనివచ్చి యిస్తా.

కమలా—ఇది స్త్రీకంఠమువలె లేదు. మోసమాయేమి చెప్పుమా!

అక్బరు—(స్త్రీవేషము తీసివైచి నిజరూపముతో) కమలా! ఇఁక దాఁపనేల? నే నక్బరును. నీదయఁగోరియున్నాఁడను. చేసినమోసము క్షమింపుము.

కమలా—(విస్మయస్తబ్ధయై కొంతవడి మాటాడనేరకుండును.)

అక్బరు—సుందరీ! నీముఖచంద్రబింబమునుండి మందహాసచంద్రికలం బఱచి నా నయనచకోరములకు విందుచేయుము.

కమలా—(చెదరినహృదయము కుదురుపఱుచుకొని తనలో) దైవసమానుఁడగు చారణకవి చెప్పినమాట యేల పొరపాటగు! ఆఁడుబుద్ధిచే సాహసించి యాపదలఁ దెచ్చికొంటిని. కానిమ్ము. ధైర్యమవలంబింపవలయును గాని మించినదాని గుఱించి విచారించుచుండిన లాభములేదు. సరే! చిత్తూరరసపుత్రికల చిత్తములెంత మెత్తనివో నేఁ డీయక్బరుషాదుషా యెఱింగెడిం గాక (పైకి) సార్వభౌమా! ఇట్టి మోసముచేయుటలో నీయుద్దేశమేమి?

అక్బరు—నాయుద్దేశము నానోటనే చెప్పింపవలయునా? నీకొఱకే, నిన్నుఁగోరియే!

కమలా—ఓహో! అలాగునను? నీస్థితి చూడ నాకు మిక్కిలి జాలి కలుగుచున్నది.

ఉ. పుట్టినదా తలంప మాకప్పుట్టుకు, పంశము తానసూర్యమై
నెట్టన రాజమాత్రిక మణిప్రజ మీను మొగల్ కులంబు, చే
పట్టినదా యఖండసుగు భారతరాజ్యరమాసు రాంగి సీ!
యెట్టుల వేసితోయి! కడుహీనము నీమది యాఁడువేసముల్. 49

అక్బరు—సుందరీ! మీ స్త్రీజాతిని గౌరవించుటకే నే నీవేషము వేసితిని. దానికేమి? ఏదీ? నీకొఱకై వేసిన నా యీవేషమును బహూకరింపుము. రమ్ము. ముద్దిమ్ము.

కమలా—ముద్దా కావలయును? అయ్యా! మీరు పెద్దలు. భారతభూచక్రము నెల్ల నేకచ్ఛత్రాధిపత్యమున నింతదనుక మిగుల ప్రజారంజకముగా నేలుచున్న చక్రవర్తులు. నే నాఁడుదానను. విశేషించి మగనాలను. ఇట్లుగచాట్లఁ బెట్టుట తగవు గాదు. ఇంతకు నిది వృథాశ్రమ! నన్నేల కష్టనిష్ఠురముల పాలుచేసెదరు?

అక్బరు—కష్టమా! నిష్ఠురమా! బాలా నీ వెంత బేలవు?

చ. ఎఱుఁగవు గాక నీసిరి ఫలించియె గాదె సమస్త భారతే
శ్వరుఁడు తనంతఁ దావలచె, ప్రియపుటామని నిండుజవ్వనం

బరిగిన క్రిమ్మరం బొనఁగనౌనె సృజించిన బ్రహ్మకైన నీ
బిరుసుతనాలు మాని పదవే మునుముందఁగఁ బాదుషా యొసఁగ్.

కమలా—ఆర్యా! మూర్ధాభిషిక్తుండవగు నీనోట నిట్టిమాటలు వచ్చుటయు నే విని సహించుటయు నెంతకష్టముగా నుండును !

అక్బరు—ఏమీ! నామాటలు నీకుఁ గష్టముగా నున్నవా ?

చ. గరళము ద్రావుమంటినె దిగంబడుమంటినె నిప్పుముట్టుగోఁ
గఱఁగొని యేపిశాచి మెడఁ గట్టితినో పెనుగండగత్తెరన్.
పరువపుజాణవౌ నన్ను సెబాసనవచ్చును పాదుషాహకున్
హారువగుచేతి గాఁజి-నకవై ముదమొందుట కూడ కష్టమే.

ఓరమణీశిరోమణీ ! ఏరాజరాజేశ్వరుని కీర్తి డిండీరములు పూర్వాపరజలధీపరివలయిత మహామహీతలంబున పోటుపాటులు లేక నిరంతరము నాట్యమాడుచుండునో, ఏజగజ్జేతచేత నిలుపఁబడిన విజయపతాకావితానంబులు శీతాచలరత్నసానువులమీఁదను మేరుమహీధరపు గాలిగోపురములమీఁదను నెగురుచుండునో, ఏవసుంధరాధీశ్వరుండు స్వకీయరాజకీయ ప్రతిభాకౌశల్యముచే హిందూమహమ్మదీయ బృందముల స్వమత వైషమ్యముల నిమేషమాత్రములో నదృశ్యముఁజేసి రెండు తెఱంగులవారిని రెండుకన్నులుగాఁ జూచుచు నుభయుల మన్ననలకుఁ బాత్రుఁడగుచున్నాఁడో, ఏసర్వసర్వంసహాధీశ్వరుండు తన మహదైశ్వర్యసంపదచే శర్వుం దృణీకరింపఁజాలియు నిగర్వచూడామణియై మెలంగుచున్నాఁడో అట్టి భారతసార్వభౌముండు, హిందూస్థానమహాసామ్రాజ్యలక్ష్మీ మనోనాయకుండు, అక్బరుచక్రవర్తి నీచెట్టఁబట్టి నీ సేవఁజేయు మహాభాగ్యము దయచేయుమని యనిర్వచనీయప్రేమపూర్వకంబుగా నిన్ను, శిశోదియావంశభూషణమవగు నిన్ను, చిత్తూరువంశక్షీరపారావార కమలాలయవగు నిన్ను ప్రార్థించుచున్నవాఁడు!

కమలా—అయ్యా! స్వోత్కర్షమై దీర్ఘోపన్యాసముచేసి యెంతయు నలసియున్నాఁడవు. ఇఁక నామాటయు వినుము. ఏవంశమునం దాణిముత్తెములంబోలు పతివ్రతాశిరోమణులును, అభిమన్యుకల్పులగు యోధానుయోధులును, కుంతీదేవి కెనయగు వీరమాతలును, జనియించుచున్నారో, ఏరాజపుత్రశాఖ నేటిదాఁక తురుష్కసంపర్క కళంక దూరంబయియున్నదో, ఏరాట్కులమను రత్నాకరము స్వకీయమానసంరక్షణకై నిజప్రాణమైన తృణప్రాయముగా విసర్జించు

టకు లేశమాత్రమైన వెనుదీయని పతివ్రతాశిరోరత్నముల కాకరంబో, అట్టి శిశోదియావంశమునఁ బుట్టిన కమలాబాయి, అమిత ప్రతాపతేజఃపుంజమగు ప్రతాపసింహరాణావారి తోఁబుట్టువగు కమలాబాయి, నేఁడు ప్రమాదవశమున నీసామంతులలో నొకరుగానుండఁదటస్థించిన పృథ్వీరాట్ సత్కళత్రమగు కమలాబాయి, అమాయికలోకమునెల్ల నిటులనే వంచించుచు మంచివాఁడ ననిపించుకొనఁ బ్రయత్నించు మేకవన్నె పులివగు నీకు, సార్వభౌముఁడవగుటచే స్వకీయాదర్శనమున సమస్తప్రజలను సన్మార్గమున నడపించు నుత్కృష్టబాధ్యత గల నీకు, సంసారసుఖసారమునెల్ల నిరవశేషంబుగా ననుభవించి విసిగి వేసారి నీయంత తనయులను మనుమలను కనిన నీకు, ఇట్టి తుచ్ఛపు, హేయపు, నీచపు, గోర్కెతగదనియు అందునకుఁ దానెంతమాత్ర మంగీకరింపఁజాలదనియుఁ ద్రికరణశుద్ధిగాఁ జెప్పుచున్నయది.

అక్బరు—(తనలో) ఏమీ! సమస్తభారతోర్వీ సార్వభౌముండనగు నాతోడనే యింత నిర్భయముగా, ఇంతనిర్లక్ష్యముగా, ఇంతకచ్ఛితముగాఁ జెప్పుటకీమెకింత ధైర్యమెచ్చటినుండివచ్చినదో! ఆహా! అది వీరి చిత్తూరునీరసుట్టి సారము. ఆహా! భరతఖండమా! మేల్మేలు! నీక్షేత్రసార మెంతస్తోత్రపాత్రము! సరే! ఇది ప్రశంసలకుం దగినయదను కాదు. ఆఁగు దానిచే నిట్టి సూక్తిమాటలు పడి మిన్నకుండినచో నిఁక నన్ను గణించువాఁడెవ్వఁడు? ఎట్టయిన పట్టినపట్టు విడిచిపెట్టక వాకట్టి యీమె చెట్టఁబట్టఁ బ్రయత్నింపవలయును. (పైకి) సుందరీ! ఏమనుచున్నావు? నాదిహేయపు, తుచ్ఛపు, నీచపుఁగోర్కెయా! నీదేమో పవిత్రపు, పరిశుద్ధపు, పారమార్థికపు వంగడమా? అవును. ఆత్మస్తుతియుఁ బరనిందయు నగ్గతో రంగరించి పోసినవియేగదా మీవంగడంపు సంగనాములకు. దానికేమిలే నీవు చెప్పినట్లు నాకోర్కె తుచ్ఛమో స్వచ్ఛమో హేయమో శ్రేయమో యెట్టిదైన నగుగాక. నీవిప్పుడు దానికంగీకరింపక తప్పదు. వృథా ప్రయత్నములు మాని—

ఉ. బల్పపు తూలగోడలను భాసిలు మేడల హంసతూలికా
తల్పములన్ సుగంధములచెలువు మీరిన రత్నదీపికా
శిల్పరుచిన్ హసింపఁగ వశీకృత మన్మథ రాజ్యలక్ష్మివై
మెల్పునఁ బొల్పునం బెనఁగుమీ! తగుమీ! మొగమోటమేటికిన్.

కమలా—ఓహో! ఏమాసంపత్తి! హంసతూలికాతల్పములంట! రత్నదీపికలంట! తాళ హారములంట! ఎంతవెఱ్ఱివాఁడవయ్యా నీవు! ఎన్నఁడు నెఱుంగని గర్భదాసికిఁ జెప్పినట్లు చెప్పుచున్నాఁడవు!

అక్బరు—అయ్యో! నీ వాగర్భశ్రీమంతురాలవే యగుదువు. పాపము! జయపూర్, బికనీర్, జోద్పూర్ రాట్కుమారికలు గర్భదాసీలగుటనే కాఁబోలు మా జనానా యందున్నారు. లేక వారికి నీపాటి చదువుసాములు రావో!

కమలా—రాకేమి? నాకన్న మిన్నగానే వచ్చును. అందుచేతనే చదువుసాములయందు దమకు సమానపుఁ జేయివనఁదగు నీగరిడీయందుఁ జేరుచున్నారు. ఇంతకు శీలము సాంప్రదాయమునుబట్టి యుండును.

అక్బరు—ఏమీ! వారిసాంప్రదాయ ప్రతిష్ఠలకన్న మీవంశప్రతిష్ఠ లుత్కృష్టతర మైనవియా?

కమలా—ఏమో! ఎవరివంశప్రతిష్ఠలు వారివి. మంచిచెడ్డలు కాకులవలె లోకులు చెప్పుకొనుచునేయుందురు. ఇంతకును నీవిపుడు చెప్పినట్లు నేను జయపూర్, జోద్పూర్ బికనీర్ రాట్కుమారికలంత దర్జాగలదానను గాను, అంత జాణనుగాను! ఎందుకు నన్నుఁ బేఁపెదవు?

సీ. నీమాయమాటలన్నియు నమ్మి చెడిపోవ
బికనీరు రాట్కుమారికను గాను,
నీడాబుదర్పముల్ నిజ మనుకొని లొంగి
పోవ మానసింగు తోఁబుట్టు గాను,
నీబెదరింపుఁ బన్నికల లోనై పోవ
జోద్పురాధీశ్వరు సుతనుగాను,
మానాభిమానముల్ పోనాడి నిను గూడ
రైసింగు లబ్ధపు రమణిఁ గాను,

గీ. మానరక్షణకై నిజప్రాణమైనఁ
దృణగతి స్విడ వెనుఁదీని ధీరతర శి
శోదియావంశ భూషణమై దనరుచు
వెలయు చిత్తూరువిభు నింటి బిడ్డ నేను.

అక్బరు—ఓహోహో! చెప్పితివిగావు మీవంశప్రతిష్ఠ. నీమాటకుఁ దగినట్టులే ప్రత్యుత్తరమీయవలసివచ్చిన యెడల,

సీ. కమనీయరత్నముల్ గనులలోఁ దాఁచిన
రజతాద్రి మకుట మేరమణి వాల్చు
భూరిసింధుబ్రహ్మపుత్రా సరిద్రత్న
భుజకీర్తు లేబాహువులఁ దనర్చు
చారుభాగీరథ తారహారమరీచు
లేయురస్థలమున నింపు నింపు
వలెవాటు వలెనున్న బర్హ్మాంశుకాగ్రమే
కోమ పయోధరమహీధ్రముల మూఁగు
గీ. ఇట్టి భారత భూకాంత యే మదీయ
ప్రాణిఁగాని దేహాళిపురవక్షమాఁగ
నొప్పు నమూల్యభద్రాసనోత్తమమున
నిలిపె నీవెంత, నీకున్న నీమ మెంత! 54

కావున నోవగలాఁడీ! ఇఁక శెట్టుసేయక పట్టుఁదలమాని నన్నుచేపట్టి సామన్ననలందుము. ఇంతకువచ్చిన తరువాత నూరకుండుట కక్బరంతచేతఁగానివాఁడు కాఁడు. నీవో కృతవే మాటకారివియుఁగావు. చూచితివామాటకు మాట తెగులు! ఏలవాగ్వ్రియము?

కమల—అయ్యా! నాభర్త నీకు సామంతుఁడనియు, మేము నీరాజధానిలో నుంటిమనియు, సార్వభౌముండవగుటచే సర్వాధికారములు నీచేతఁగలవనియు గర్వింపకుము. నిజము. సమస్తభారతీయులకు నీవే యిప్పు డధికారివి. కాని నీమీఁది యధికారి దైవమున్నాఁడు. అతఁడు మనుష్యుల పుణ్యపాపము లనునిత్యము వేయిగన్నులతో పరిశీలించుచుండును. ఓయీ! నీయీపాపకార్యముల కాసర్వేశ్వరునియెదుట నేఁడు గాకున్న రేపు విమర్శింపఁబడక తప్పదు. ఇప్పుడు లోకులకన్ను బ్రామినట్లప్పుడు పరమేశ్వరుని కన్ను బ్రామి లేశమైన మభ్యపరచఁగలవా? ఎంతమాత్రము మభ్యపరచలేవు! చేసినతప్పొప్పుకొనకతప్పదు. అప్పుడుఁగదా చూడవలెను ఢిల్లీపాదుషావారిస్థితి! నోటమాటరాదు. ఒడలు కంపింపనారంభించును. తల దిమ్మెత్తును. కనులనుండి సంతతధారగా నశ్రుబిందు

పులు గాలుచుండును. సిగ్గుచే మోమెత్తి నలువురి మొగములు జూడఁజాలరు?

అక్బరు—కమలా! ఈమెట్టవేదాంతములతో నాకిప్పుడు పనిలేదు. ముమ్మాటికిఁ జెప్పుచున్నాను వినుము. చెప్పిన నొప్పుకొననిచో బలాత్కరింపవలసి వచ్చును.

కమలా—ఏమేమి బలిమిచేతఁ బట్టెదవా? నీపదవిని నీవయస్సును ఆలోచించుకొని వెండియు సిగ్గుపడుము. పవిత్రశిశోదియావంశసంజాత నీతిమాలిన నీ బెదరింపులను నదలింపులను నించుకేనియు సరకుసేయదు. ఏమి! పశుబలమున నాదు మానభంగము చేయుదువా?

ఉ. ప్రాణము గొంకువా యొడలిపై పొటఁజీల్తువ ప్రాణముండఁగా
మేనునఁ గీలుకీలునకు మేకులు దింతువ కేల ఆపముం
బూనుచుఁ గాలుసేతులును మొండెముఁ జెండుదువా యొనర్పుమె
ల్లేనియు మానభంగ మొనరింపఁగ నీతరమా దురూహాహా! 55

నీ వెప్పుడును స్వచ్ఛతరశిశోదియావంశ సంజాతయగు మేవారు రసపుత్రకాంతశుద్ధాంతరంగము పరిశోధించియుండలేదు. శాంతస్వాంతుండవై తల్లక్షణములు వినుము. ఏదీ! నీచేతను చంద్రహాసమున్నదా!

సీ. ఖండింపు మీరెండు కరములు ముంజేతు
లూడ మోచేతు లల్లాడుచుండు
కమల తా నప్పుడైనఁ గదలదు మెదలదు
దుఃఖింప దించుక త్రొట్రుపడదు
ఇఁక నొక్కమాట నే నిటనిల్తు ఆపము
తెమ్ము తెచ్చియు శరీరమ్మురుగడ
నెడకోఁత పెడకోఁత లిడికోయఁదొడఁగుప
టుత్వంబు సడలు నిస్సత్వమొదవు
కంఠనాళముల రక్తము జుమ్ముమని చిమ్మ
చిమ్మనగ్రోవి నీర్ చిమ్మునట్లు
అప్పుడేనియుఁ గమల నీయడుగులఁబడి
యుడుగు మిది సైపనోప నంచడుగఁబోదు

అడిగెనేనిఁ దాను శిశోదియాన్వయంపు
క్షత్రియకుమారి కాదు తార్కాణమిదియె ! 56

ఇంతయేల? తమ తమ భర్తలసంగరరంగంబుల కనిపి వారివిజయముంగూర్చి యనుమానము కలిగిన వెనువెంటనే పవిత్రులగు రసపుత్రశుద్ధాంతఃపురకాంత లెంతమంది నిర్భయముగా, నిర్లక్ష్యముగా, భగభగ మండుచున్న యగ్నికుండములంబడి తమ ప్రాణములఁ దృణప్రాయముగా నాహుతిచేసి యతిపవిత్రంబగు జహరవ్రత మాచరించి నిజమానరక్షణము చేసికొనుటంగూర్చి నీవు వినలేదు. నేను నట్టివంగడంబునఁ బుట్టినదాననే సుమీ!

అక్బరు—ఓసీ బేలా ! ఇవియన్నియు నేనెఱుంగని సంగతులుకావు. నీవును నన్నెఱుంగనిదానవుకావు. కావున నిఁక నెందుకు సందియము. ఇదిగో యీసొరంగమార్గమున మన యంతఃపురమునకుఁ బోవుదముగమ్ము. ఇఁక జాలముచేసితివా నేఁడు బలాత్కారము తప్పదు.

కమల—ఏమీ! నీ మొఱకుఁదనము. ఇంతచెప్పినను నన్ను సామాన్యస్త్రీవలె నూహించి బలాత్కరింతునని భయపెట్టుచున్నావే. పొరపాటు. నాతండ్రి వీరవర్యుఁడు; నాతల్లివీరమాత ! నేనో వీరకాంతను. నీచేతభంగపడి యూరకుండుట కంత మొక్కవోయిన వంగడముకాదు మాది. కావున నామాటవినుము. ఇప్పటికి మహమ్మదీయచక్రవర్తులలో నెల్ల మిగుల మంచివాఁడవని పేరు సంపాదించియున్నాఁడవు. నీతాతముత్తాతలకన్న నుత్తమతర నీతికోవిదుఁడవనియు ధర్మమూర్తివనియుఁ బ్రఖ్యాతిపొందినాఁడవు. సామాన్యమానవుఁ డెవ్వఁడేనియు నిట్టి యసత్కార్యములు చేసినచో నది లెక్కలోనికి రాదు. నీవు సామాన్యుఁడవు కావు. ఒకదేశపుఁ జక్రవర్తివి. ప్రపంచకమునందన్ని దిక్కులనుండియు లెక్కకు మిక్కిలియగు కన్నులు నిరంతరము నీదిక్కునఁజూచుచున్నవి. నీనోటవచ్చుమాట, నీనడచెడి నడక, నీచేయుపని, వేయేల బాహ్యాంతరములగు నీకార్యము లన్నియుఁ జరిత్రకారులు తమ తమ లేఖినులచే లిఖించి శాశ్వతధ్రువములుగాఁ జేయుచుందురు. నీవు గతించినను నీచరిత్రము మాత్రము గతింపదు. ఇట్టిదౌర్జన్యముల కొడిగట్టిన నీజీవితచరిత్ర మెంత తేలికయైపోవును ! ఎట్టి పరిహాసములకు పాల్పడుదువు ! నీసొమ్ముఁ దినుచుండుటచే మహమ్మదీయ చరిత్రకారు లిట్టి నీలోపములనే గుణములుగా ప్రశంసింతు రనుకొందువేమో? నిజము నిలుకడపై బయలుపడకతప్పదు. ఓ భారతసార్వభౌమా ! నీకీర్తికొఱకు, దేశముకొఱకు, ప్రజలకొఱకు నిన్ను బ్రతిమాలుకొందును. నామాటవిని, నన్ను

మన్నించి, నాహితములను చెవియొగ్గి, నీహితముఁగోరి, నీవంశహితముఁగోరి, నీసంతతి హితముఁగోరి, ఇట్టి హేయపు, హీనపు, తుచ్ఛపుఁగోర్కి నిప్పటికైనను విడిచి బుద్ధిదెచ్చికొనుము. నీదారిం జనుము. ననుఁ బోనిమ్ము. దారిలో లెమ్ము. (పోవుచుండును)

అక్బరు—(దారికడ్డముగావచ్చి) సుందరీ! ఈనారోజాపహారులో నాకిట్టి మచ్చరానే వచ్చినది. ఇఁక నిన్ను విడిచిపెట్టువాఁడను కాను. ఆగుము (అరికట్టును.)

కమలా—ధూర్తా! తొలఁగుము. నీకట్టికోర్కి యుండిన వేశ్యాకరితోఁ దీర్చికొనుము.

ఉ. నందలు వేలునుందురు సెబాసని నిన్వలపించువారు న
న్నెందుకు బాధపెట్టెదవు; నిసిరి రాజ్యముఁ జూచి యూఁకు వా
రెందఱు? నీకుఁ గాంత లరుదే, పరకాంత నను న్గలంప కో
మందమతీ! నశించెదవు సుమా వినుమా వనితార్తి సోఁకినన్. 57

అక్బరు—ఓ, యిట్టి శ్రీరంగనీతులు నేను నెఱుంగుదును. (వినిపించుకొనక ఎదుటకు వచ్చి కొంగుపట్టుకొనును.)

కమలా—(తప్పించుకొని పెనఁగులాడి దూరముగా నిలిచి) హా! భక్తవత్సలా! దీనజనమాన సంరక్షిణీ! కాత్యాయనీ!

పాదప. హైమవతీ! మగనాలను దీనన్
గాముకు లర్భులు కన్నులు గప్పన్
సామరుఁ డక్బరు బల్మిఁ బట్టన్
గా మదినెంచెను గావుమ దేవీ!. 58

అక్బరు—నీదయ్యములు, సైతానులు ఢిల్లీశ్వరు నాపనేరవు. (పట్టుకొనఁబోవును.)

కమలా—క. ఏను పతివ్రత నేనిన్
నానాథుఁడె దైవమని మనంబున నెపుడున్
నే నిష్ఠఁగొలుతు నేనియు
నీనీచుం డిపుడు శక్తి హీనుం డగుతన్. 59

(సారంగములోనుండి శక్తి ప్రత్యక్షమగును. అందఱు స్తబ్ధులగుదురు. అక్బరు మ్రాన్పడి యుండును.)

శక్తి—పుత్రీ! ఇదే యసిపుత్రిక. దీనిచే భవన్మానసంరక్షణము గావించుకొనుము. (కత్తియిచ్చును.)

కమలా—(తెచ్చుకొని వీరావేశముతో) ధూర్తా! ఇంకనైన బుద్ధి తెచ్చుకొని తొలఁగి పొమ్ము. లేనిచో నాకత్తి నీకుత్తుక నుత్తరింపఁగలదు.

అక్బ—(తనలో) ఆహా! ధర్మమునకు దర్పమునకు నిదియేగదా వాసి! (పైకి)

ఉ. దర్పముచే నసాధ్యరిపు దండము గెల్చిన నేనుఁ గోరఁగాఁ
గూర్పఁగరాని దేవి యస్క్రొవ్వి మదించుచున్న నాకిటుల్
నేర్పితివో సతీ! మఱుపనేరని పాఠము; ధర్మవేదిసన్
దర్పమొకర్ప లేదెదియుఁ దథ్యము, తథ్యము, తథ్యమిద్దియే. 60

సతీతిలకమా! క్షమింపుము! ఇదిమొదలు నీవు నాకు సోదరివి. ఒక్కనీవే కావు. మీ శిశోదియావంశసంజాతలగు రజపుత్రికా శిరోమణులందఱు నాకుఁదోఁబుట్టువులే. మీ వంశపవిత్రతను బరిశోధించుటకే నేనిట్టి పనిచేసితిని. ఈచిడిముడి నీకడుపులోఁ బెట్టుకొనక నన్ను మన్నింపుము. (తెరజాఱును.)

6. రంగము—ఢిల్లీనుండి యుదయపురమునకు వచ్చుమార్గము.

[కమలాబాయియును బాణభట్టును బ్రవేశింతురు.]

కమలా—ఆర్యా! నేనీ యుదయపురములో నాలుగుపూటలాగదను. ఇప్పటిలో వారిమొగము చూడఁజాలను.

బాణ—దేవీ! ఏమట్లు సంకోచింతురు! విజయగర్వముతో మీరుభర్తగారిసందర్శనము చేయవచ్చును. రాణావారును ఈవృత్తాంతము విన్నచోఁ దమసోదరి నభినందింతురుగాని నిందింపరు. సమస్తభారతసార్వభౌముండగు నక్బరంతవానిఁ దృణీకరించి క్షణములో మంచిదారికిఁ దీసికొనిరా మీకుఁగాక మఱియెవ్వరికిఁదగును!

కమలా—ఆర్యా! లోకులు కాకులవంటివారు. వారికీలోపలి సమాచారమంతయు నెట్లుగోచరంబగు!

బాణ—గోచరముకాకేమి? ఒకవేళ నీలివార్తలు గాలిలో వ్యాపించినను నిజము నిలుకడపై బయలుపడక తప్పదు.

కమలా—అందుకొఱకే నాలుగుదినము లిక్కడనాగెదనంటిని. మీరుమాత్రి మీద్రవ్యమెట్లయినను వారికందఁజేయవలయును. నాసొత్తని చెప్పిన మాయన్నగారు పరిగ్రహింపరు. స్త్రీధనము! అందులో పుట్టినింటియాఁడుబిడ్డవిత్తము! కావున మీరు వేఱొకరిదని చెప్పుఁడు.

బాణ—చిత్తము. కాని మీ రీపట్టణమున నెక్కడబసచేయుదురు?

కమలా—రాజనగరునకుఁబోను. ప్రచ్ఛన్నముగ నుందును.

బాణ—చిత్తము. ఒకవేళ మోహినీబాయిని సాగరజీప్రభృతు లిచ్చటికిఁ దీసికొని వచ్చినయెడల నామెవిషయమై కొంచెము కనుగలిగియుండఁగోరెద. చంద్రికళ యిక్కడనే యున్నదఁట. సాగరజీ దానిని బెండ్లిచేసికొనునఁట. చూచుచుండుఁడు! విని కని యెఱుఁగని విడ్డూరములు మనయుదయపురములో త్వరలో జరుగనున్నవి.

కమలా—సరే! నేనును వానినారయుచుందును. అగత్యమైన తత్క్షణమే మీకెఱిఁగించుచుందును.

4. రంగము—కుటుంబముతో ప్రతాపుఁడుండు గుహాముఖము.

[ప్రతాపపృథ్వీరాయ లొకచెట్టునీడను బండరాతిగద్దెపై విశ్రమించి యుందురు.]

పృథ్వీ—ఆశ్చర్యము! రాణావారిముఖమునం దెన్నఁడు లేని విచారము ద్యోతకమగుచున్నది!

ప్రతా—ఆర్య పృథ్వీరాయా!

ఉ. జంకును గొంకు లేని పటుశౌర్యధనుల్ రసపుత్రులే నిరా
తంకముగాఁ దురుష్కరచితంబగు సంకిలి నెన్ సువర్ణపుం
గంకణమట్లు దాలిచి సుఖంబున నింతయుఁ గుంక్కుచుండఁగాఁ
గంకణముల్ కనుంగొనఁగఁ గాల్చెను గట్టెనె కీర్తి నామికిన్. 61

పృథ్వీ—ప్రభుచంద్ర! నేనొక్కమాటాడెద. కోపగింపరుగదా!

తే. గీ. మహితసంగునకుఁ బోఁకు మధ్యభీరుఁ
డుదయసింహుఁడు పుట్టక యుండెనేని
మ్లేచ్ఛసర్దార్లు తమకు సేమింపఁ గొలుచు
దీనగతి పట్టియుండునే దేశజులకు! 62

ప్రతా—ఇందు కోపకారణమేమున్నది. అంద అనుకొనుమాటయే. దానికేమి? రాజధానివిశేషములేమి? పాదుషాయొద్ద మనవారిచనవు మనవు లెట్లున్నవి?

పృథ్వీ—రాణావారెఱుంగని సంగతులేమిగలవు నానోట వినవలతురేని మనవిచేసెద.

సీ. సోదరి నర్పించి షాహుపాదయుగాంచి
మానసింగు గతాభిమానియయ్యె
యవనులతో వియ్యమంది వింతలు పొంది
మాలదేవుఁడు పచ్ఛిమాలయయ్యె
సుతమానమమ్మి విస్తృతరాజ్యముం గొని
కళ్యాణమల్లమాంగళ్యుఁడయ్యె
కులసతిమానంబు కుష్రోజుపాల్సేసి
రైసింగు కులయశోభ్రష్టుఁడయ్యె
పేరు మోసిన రసపుత్రవీరులెల్ల
స్త్రీలమానంబుఁ దురకల పాలుచేసి
మురియుచున్నారు కాసంత పరువుపోక
పరువుఁ గోరెడు వారికే బ్రతుకులేదు. 63

పరితా—సరియే. ఇవన్నియు విన్నసంగతులే. కాని ఆర్యా! వీరాధివీరులని పేరుపొందిన వారుగదా మీరిప్పుడు పేర్కొనినవారు. ఇట్లు పౌరుషము జూఱఁబుచ్చుటకుఁ గారణ మేమయియుండునో?

పృథ్వి——కారణమా! (నిందాగర్భముగా.)

సీ. రాజ్యభారంబు దుర్భరమూచు నొందఁ
బెంచి మ్లేచ్ఛుల కప్పగించినారు
కాపాడుటెంతయుఁ గష్టమంచు ధనంబు
మొగలఖజానాలఁ బోసినారు
స్త్రీలమానముఁ గావఁ జాలమేమోయని
తురకజనానాకుఁ ద్రోలినారు
రణరంగమందు దుర్మరణమేల యటంచు
నెంచి యక్బరు నాశ్రయించినారు

గీ. పిటికికండయై లేనట్టి బిరుదుమగలు
రాజపుత్రికు లిన్ని కారణమ్ము లెన్ని
దీర్ఘకాలస్వతంత్ర ప్రదీప్తిఁ గోసి
పారతంత్ర్యంబు చవిఁ జూడఁ గోరినారు. 64

ప్రతా—సెబాస్! పృథ్వీరాయా! చక్కఁగాఁ జెప్పితివి. అక్బరు తనవెనుక రాజ్య మెవరి కీయనున్నాఁడో?

పృథ్వి—సలీమున కీయవలెనని యక్బరునకున్నది. వానినెట్లయినను దాగుంబోతుఁ జేసి తన మేనల్లుఁడగు ఖుసూ్రనకిప్పింపవలయునని మానసింగు భగీరథప్రయత్నములు చేయుచున్నాఁడు. కాని సాఁగదు.

ప్రతా—సాఁగ కేమి? అక్బరున కతనిమాట గురుపదమఁటే.

పృథ్వి—ఎక్కడైన బావగాని యిక్కడమాత్రము కాఁడు. ఆతఁడు పరమ లౌకికుఁడు.

ప్రతా—మానసింగిప్పు డెక్కడనున్నాఁడు?

పృథ్వి—సలీముతో వెడలి రత్నపూరు ముట్టడించుచున్నాఁడు. తత్కారణ రహస్యము మీ రెఱింగియే యుండవచ్చును.

ప్రతా—ఎఱుఁగుదుము. ఎఱిఁగి తత్ప్రతీకారము చేయుచునే యున్నారము.

పృథ్వి—ఇఁక నొక్కసంగతి దేవరవారి నడుగ సంకోచించుచున్నాఁడను.

ప్రతా—సంకోచమేల? నిరభ్యంతరముగా నడుగవచ్చును.

పృథ్వి—(చెవిలో నేమో చెప్పును.)

ప్రతా—ఓయీ వెఱ్ఱిబావా! నేనక్బరును శరణువేడి యుద్ధమునకుఁ గొంచెము కాలావధిఁ గోరితినా? ఎవరన్నారు! ఈ త్తది నాస్వభావ మెఱుఁగని దోసంగున మానసింగు ప్రభృతులు నమ్మిరేమో! సర్వమెఱిఁగిన నీ వెట్లు మోసపోయితివోయి!

చ. జననము నొందినాఁడనఁట స్వచ్ఛతఁ గాంచు శిశోదియా కులం
బున, రిపుహస్తిసింహములఁ బొల్పుఁ డమీరగు మాంకువంశ భూ
షణుఁడఁట, సంగరాణ రిపుజైత్రుఁడు నాదగు తాతయంట, మ్లే
చ్ఛునకు శిరంబు వంచుదునె క్షుద్రసుఖంబులకై యొకప్డుఁ గా.

పృథ్వి—దేవా! మీరంతకన్న నధికులే. నిజము మనవిచేయుదు. చిత్తగింపుఁడు.

మ. కులమర్యాదలు మేము గోల్పడిన సద్గోత్రంబు నిల్పంగ ని
ర్మలబీజంబు త్వదీయవంశమున నే ప్రాప్తించుగా యంచు పు

ట్టెను నా సంగోని యున్నవార మింక మీరే కీర్తిగోల్పోవ నే
జలధింజొత్తుము రాజపుత్రకులశౌచంబంతతోఁ దీఱదే. 66

ప్రతా—ఆర్యా! నాబొందెలో ప్రాణముండ, నాబుద్ధి యీబొందెం బొందియుండ లోకనిందితంబగునట్టి పనిపుట్టదు. అదియేమి? చేతిలో నేమో యున్నట్టున్నది.

పృధ్వీ—ఇదియొక యుత్తరము. దేవరవారికొక రసపుత్రసామంతుఁడు శ్రేయాభిలాషి యను మారుపేరున వ్రాసియున్నాఁడు.

ప్రతా—ఏదీ! దయయుంచి చదువుము.

పృధ్వీ—చిత్తము. (ఉత్తరముతీసి యిట్లుచదువును.)

దండకము—శ్రీమన్మహారాజ! చిత్తూరుసామ్రాజ్యలక్ష్మీమనఃపద్మమిత్రా! పవిత్రోద్యయా సారవత్ భారతీమాతృగర్భంబునం దుద్భవం బాదుపున్నింబు గన్నట్టి హిందూజమీందారి బృందమ్మునందన్నిటన్ మిన్నునే నమ్మియున్నార మంబర్ పురాధీశ ముఖ్యాదిభూమీంద్రులు స్వీయ వారంచునుం బేరుకోనేల పేర్వడ్డ వీరాధివీరుల్ కులాచార మర్యాదలన్ వాసి కాసించి పోఁద్రోసి మాయాంశ లెల్లన్ నిరాశల్ పొనర్పన్ ప్రతాపా! భవత్కీర్తి నేవమ్మియున్నార ముద్యత్ప్రతాపా! మహాసంగరాణా! హమీర్ బప్పరావల్ జగజ్జేతృ విఖ్యాతమూర్తుల్ చిరస్థాయిగా నింపు స్థాపించి యున్నట్టి సత్కీర్తిడింఢీరముల్ సప్తవారాశితోయంబులన్ నాట్యమాడంగ నేఁడక్కటా! దిక్కుతేనట్టులీ రాజపుత్రుల్ స్వవంశాభిమానంబు పోనాడి స్వస్త్రీలపావిత్ర్యముల్ మానముల్ లజ్జనాఁబోవఁగా మ్లేచ్ఛసర్దార్ల పాల్సేయుచున్నారయో మొన్న మాజ్ఞాతి రైసింగు భార్యాచరిత్రంబు విన్నట్టి యేరాజపుత్రుండు దామూఁతిపై మీసముల్ పూని మోమెత్తఁగా నేర్చు మాగౌరవంబుల్ ప్రతిష్ఠల్ సదాచారసంపత్తు లీరీతిగా నగ్గిలో బుగ్గిగా నాఁడుమమ్మా! యటంచున్ స్వగర్భంబునం గన్న కూఁతుండ్రనుం గట్టుకొన్నట్టి యిల్లాండ్రఁ దోఁబుట్టులన్ సంతఁ బెట్టి తన్మానముం గొల్లగా నమ్మి యార్జించుకొన్నట్టి విత్తంబునం బొట్ట పోషించుకొం

చు న్మదం బందుచున్నార మీవంశమం దొక్క మీరే కులాచార మిందఱ రక్షించియున్నారు, రక్షించుచున్నారు, రక్షింపనున్నారు; సుక్షత్రియా! పూతచారిత్ర! మీశీల సౌందర్యతుల్యంబుగా నెంచు కొంచెం దనిం జేయు నాచిన్ని విజ్ఞాపనం బున్న దాలింపుఁడీ! సుప్రసిద్ధంబు సన్మానసంపత్సమృద్ధంబును న్నిష్కళంకంబు మీవంశపున్ సాంప్రదాయం బయో! నేఁడు నౌరోజ్ బజార్ లోపలన్ బెట్టవద్దంచు వేమాఱు ప్రార్థించెదఁ సర్వసంపత్తియుఁ లౌకికోద్యోగ సద్యోగచిహ్నంబులున్ నశ్వరంబుల్ సదా శాశ్వతంబై మనుంగీర్తియొక్కండయో! సర్వసర్వస్వముం గోలుపోవన్ స్వదారప్రజానీకముఁ దైన్యమందన్ మహాఘోరదారిద్ర్యదుఃఖంబు నేఁ బొందుచున్నా నటంచు న్విచారింతు రా! మీకు నిప్పట్టునన్ నష్టమైనట్టిదెల్లన్ యశోవృద్ధిచే రెట్టియై నట్టుగా నెంచుఁడీ, నేఁడు పేరాసచే మ్లేచ్ఛసంపర్కసంతోషితస్వాంతులై పొంగుచున్నట్టి యీరాజులే వచ్చి మీకాళ్ళపై వ్రాలి మాజాతి మాకీయుఁడీ! మాబహిష్కారముం బాపుఁడీ! యంచుఁ బ్రార్థించుకాలంబు దూరంబుగా లేదు; మేవారువీరాంతరంగాగ్నిభూమీధ్రగర్భంబుల న్నిద్రితావస్థయం దున్న శౌర్యోగ్రగంధాశ్మవాతాగ్నులం బ్రజ్వలింపింప మీఖడ్గధారామహద్ఘర్షణం బొక్కటే తక్క వేఱొక్క దిక్కెద్దియుఁ లేదు ముమ్మాటికి న్నిమ్ము నే నమ్మియున్నార మో బప్పరాయాన్వయా! కార్యదీక్షాపరిపూర్ణంబు మీచిత్తముఁ నిత్యసద్గౌరవాసక్త మౌ న్వృత్తముఁ వజ్రివజ్రాయుధం బేని నిర్జింపఁగాఁజాలు మీచేతిఖడ్గంబులే ముఖ్యసాహాయ్యకర్త్రుల్ సహాయంబు వేఱొండు లేదంచు శంకింపఁగాఁ బోకుఁడీ! ధర్మ మెచ్చోఁ జెలంగుఁ జయం బందు తథ్యం బటంచు న్వినన్ లేదె భూమీధవా! ఘామపానేమొ సంగ్రామకాలావధిం గోరినా రంచు నేకింవదంతి న్వినంగల్గుటం జేసి మిమ్మింత ప్రార్థింపఁగా వ్రాసితిన్ దైవమే మీకు సాహాయ్యమౌఁగాత మీ

ఖ్యాతి రక్షించుతన్ శత్రురాడ్మర్దనా కీర్తిసంవర్ధనాంగా జయస్తే!
జయస్తే! జయః! 67

ప్రతా—ఆర్యా! ఎవరువ్రాసిననేమి? కవితాబద్ధమగు నీయుత్తరముం గనినంతనె నాకు వే యేనుఁగుల సత్తువవచ్చినది. చూడుఁడు. ఈమాటలచేతనే,

మ. జయలక్ష్మిన్నలరింతు నీక్షణమ, రాజస్థానసుక్షాత్ర భూ
జయశశ్శాఖలలర్ప వర్ష ఘనఘోషల్ నాఁ జెవింజొచ్చె స
న్నియు ఢిల్లీశ్వరుఁడేని నన్నెదురనీ, నేఁడే చిరస్థాయిగా
జయకాళీయని పాఁతినాఁడిదె జయస్తంభంబు మేవాడునన్! 68

పృథ్వి—జయము! జయము! మహారాణావారి ప్రతిజ్ఞ యప్రతిహతమగుఁగాక!

భాణ—(ధనపుఁ బెట్టెలతో ప్రవేశించి) జయము. జయము. మహాప్రభూ!

చ. జయము! ప్రతాపభూప! తమసన్నిధికంపె ధనంబు యుద్ధపున్
వ్యయమున కాఱుకోటులు సువర్ణము లివ్వియె!

పృథ్వి— ఎవ్వరాయుదా
రయశులు?

భాణ—పూర్వపున్ సచివసత్తము భామసి!

ప్రతా— మంచిదే! రణ
వ్యయ మొనరింపుఁడీ! యిపుడెపంపుఁడిమంత్రికిమన్నమస్కృతుల్.

పృథ్వి—కవిశిరోమణీ? ఈధనము మనకెంతకాలము వచ్చునో లెక్కవేసి చూచితిరా?

భాణ—చిత్తము! ఇరువదివేల సైన్యమునకు పండ్రెండు సంవత్సరములకు-

ప్రతా—సరియే! విత్తపుమొత్తముమాట కేమిగాని యుపశ్రుతి మనకత్యంతోపకృతి చేయుచున్నట్లున్నది. ఇఁక మహూర్తము స్థిరపఱ్చుకొని చైత్రయాత్రకు వెడలుటయే తడవు. ఈవిత్తము యుక్తమగునెలవున భద్రపఱ్చుఁడు. రండు! లోనికిఁబోవుదము. (అందఱు లేవఁగా లోనితెర యెత్తఁబడును. లోపల ప్రతాపుని బిడ్డలును భార్యయు విశ్రమించి ప్రసంగించుచుందురు.)

కమల—అమ్మాజీ సర్కార్! రత్నపూర్ సమాచార మిటీవల నేమయినఁ దెలిసినవా?

కరుణా—లేదమ్మా! పాపము! దుష్టుఁభరుఁడగు నల్లుని మూలమున రత్నవల్లునకు ముసలికాలమున మిక్కుటములగు చిక్కులు రానైయున్నవి.

కమల—అమ్మాజీ! పాప మక్కయ్య మోహినీబాయి యిప్పు డెట్టి యవస్థయం దున్నదో గదా!

కరుణా—ఏమియుఁ బ్రమాదము రాకూడదు.

అమర—భయములేదు. సింహవిక్రముఁడగు జయసింహుఁ డామెరక్షణకై పోయియుండెను. ఆమె వానినివరించి కంకణముఁగూడఁ బంపియుండెను గదా! తన్నే నమ్ముకొనియున్న కన్యాశిరోమణి రక్షణ నుపేక్షించుటకు మనజయసింహుఁ డంత మగటిమిలేనివాఁడు కాఁడు. అదిగో బాబాజీగారు సమిత్రబాంధవముగా నేవియో పెట్టెలు పట్టించుకొని యిందు విచ్చేయుచున్నారు. మీరు లోనికరుగుఁడు. (కరుణాదేవియును కమలయును లేచి లోనికరుగుదురు. అంత ప్రతాపాదులు పూర్వోక్తరీతిని బ్రవేశింతురు.)

పృథ్వి—అబ్బా! ఈగుహాంతర్భాగము పోవుట కెంతయు శ్రమముగా నున్నది! ఒక్కమానిసియేనియు ధారాళముగాఁ బోవుటకవకాశమున్నట్టు లేదే!

ప్రతా—ఆర్యా! చిలుకపిల్లలను పిల్లులు మొదలయినవాని బారిఁబడకుండఁ బంజరములోఁ బెట్టి రక్షించుచుండుట యెఱుఁగుదువుగదా! భయావహంబగు ప్రస్తుతపాలనంబునను నస్మదీయునపిల్లలను మ్లేచ్ఛసైనికశార్దూలజాలము వాతఁబడకుండ నిట్టి గుహాపంజరములలోఁ బెట్టి బంధింపవలసి వచ్చెను.

పృథ్వి—ఆర్యా! ఇట్టికష్టములు తమవంటిక్షత్రియులకు మాత్రమేగదా!

ప్రతా—అవును. ఏధనముఁ గోల్పోయినను మానధనముమాత్రమిట్టి పెట్టెలలోఁ బెట్టియే కడుభద్రముగా రక్షించుకొనుచున్నాము. ఆర్యా! భద్రము. ఈయడ్డబద్దనానుకొని కడుజాగ్రత్తగా నీబండపైఁ గాలువేయుము. కాలుజారెనా పాతాళముఁ జొచ్చియున్న యీకొండకాలువలోఁతు చూడఁగలవు.

బాణ—ఆర్యా! చేయూఁత యొసంగుదునా!

పృథ్వి—వలదు. వలదు. నేనే మెల్లఁగా దాఁటెదను. (దాఁటి) అబ్బా! నేటికి ప్రమాదము తప్పినది. (అందఱు గుహలోఁ బ్రవేశింతురు.)

ప్రతా—ఆర్యా! పృథ్వీరాయా! తిలకించితివా మాసంపత్తి?

శా. సత్పుణ్యప్రభఁ బుష్పభోగులయి రాజ్యశ్రీసుఖంబంది సం
పత్పూర్ణానుభవ ప్రమోదములు పూర్ణంబౌలు మే నాదు భూ
భృత్పుత్త్రుల్ గద నీరసీకరణి దారిద్ర్యంబు ప్రాప్తింపఁగా
మృత్పాత్రంబులఁ దోఁటకూరలల బాలించబోవుటం గంటివే.

పృథ్వీ—మహానుభావా! ఇదియొక లేమి కాదు.

మ. అభిమానంబును మానము న్యశము మ్లేచ్ఛాధీనముం జేసి శ్రీ
లభియింప న్మదమొందు మాదుసిరి యేలా, కాల్పనా, సద్యశ
శ్శుభ సంధాయకమౌ ధనున్నిలిపి నిమల్ గోరు కాలాగ్ని స
న్నిభమౌ ద్రవ్యము జాలఁ బుచ్చితివహా! నీకేవి దారిద్ర్యముల్.

ప్రతా—ఏమో మీరందఱి ట్లభిమానించుటయే మాకుఁ గావలసినది. మిత్రులారా! రండు విశ్రమింపుఁడు. కవిశిరోమణీ! ఢిల్లీపురవిశేషము లేమి?

బాణ—ఢిల్లీవిశేషములు విశేషముగానే యున్నవి. మొన్న నౌరోజాపహాయులో నొక విచిత్రము జరిగినది. పవిత్రక్షత్రియవంశ సంజాతయు పతివ్రతా శిరోమణియు నగు రసపుత్రకాంత యొకర్తుక యందందఱు స్త్రీలే యుందురుగదా యని తనభర్తగారి యనుజ్ఞ నంతరముం దేపొంది యుండి కుతూహలముచేత నుత్సవము చూడఁబోయినది. అందక్బరు స్త్రీవేషమును ధరించి సంచరించుచుఁ దొలకరి మించుం దృణీకరించు నామించుబోణి మేనిహొయలు గాంచి మించువిలుకానిచే నంచితుండై-

మ. అరికట్టెం జెనుబుద్ధి నాసతిని సాధ్యంబంచు నూహించి సు
స్థిరసాధ్వీమణి దైవశక్తు నుగు కత్తిం దీసి ఝుళిపించి ము
ష్కరుఁడా! రాయిఁక నంటునన్ననిన పశ్చాత్తాపతప్తాత్ముఁడ
క్బరుతుమ్యోస్మియటంచుఁ దానరిగెఁ దత్పాదంబుఁ బ్రార్థించుచున్.

ప్రతా—సెబాస్! సెబాస్! వీరపత్ని వంశసహజంబగు పని చేసితివి.

పృథ్వీ—హాయి! హాయి! కాంతాశిరోమణీ! నిను గట్టుకొన్న యాతఁ డెంత ధన్యుండై యుండఁబోలును.

ప్రతా—ఎవరోయి జగత్కీర్తనీయ కీర్తిశాలిని యగు నాపతివ్రతాశిరోమణి?

బాణ—అట్టివారు వీరశిశోదియావంశమునఁ గాక యొందుచోఁ బుట్టనేర్తురా. ఆసాధ్వీమణి దేవరవారి సోదరి కమలాబాయి దేవిగారు.

పృథ్వీ—ఏమేమి? కమలయా! నీచుఁడక్బ రెంతపని కొడిగట్టెను? ఆమె యిపుడెచ్చటనున్నదో?

బాణ—ఇఁకను బ్రాణముండఁగా ఢిల్లీపురవుమట్టి తొక్కనని ప్రతిజ్ఞఁబట్టి యుదయపురముఁ జొచ్చినారు. నేడో రేపో యిచ్చటికి రానున్నారు.

పృథ్వీ—దేవా! ఇంతవచ్చినతరువాత నింకనుపేక్షింతురా!

ప్రతా—ఉపేక్షయేది? సైన్యములు సర్వసన్నాహములై సన్నిహితములుగానే యున్నవి. ముందు కమల్ మియరు, ఆమీఁద రత్నపురము, పిమ్మట నుదయపురము స్వాధీనముచేసికొనుట కేర్పాటు—

బాణ—చిత్తము.

[అంత ప్రతాపపుత్రుఁడగు నమరసింహుఁ డొక యుత్తరముపట్టుకొని ప్రవేశించును.]

ప్రతా—కుమారా! ఆయుత్తర మెందునుండి?

అమ—జయసింహుని యొద్దనుండి. చిత్తగింపఁదగు. (ఇచ్చును.)

ప్రతా—(పుచ్చుకొని చూచి) కుమారా! మామాజీగారిఁ దోడ్కొని నీవు లోనికిఁ బొమ్ము. కవిశిరోమణీ! మీరునాతోరండు. ఆర్య పృథ్వీరాయా! వీడ్కొని త్వరలో మరలవత్తును. (పైకిరాగాఁ దెరబాఱును. బూరా యూదఁగా భిల్లులు మూఁకలు మూఁకలుగాఁ బ్రవేశింతురు.)

పాట—రారే! రారే! మీరు! (పల్లవి)

ధీరప్రతాపు, బూరావినంబడె ॥ రారే ॥

1. చారుగా కత్తిక । ఠారులనూరి
దారిమొగలగాసి । వైరులనరికట్ట ॥ రారే ॥

2. తురకమూకలజూసి । చెఱుకుగడలలీల
చరుకు చరుకున నఱికి । దొరగారికర్పింప ॥ రారే ॥

3. ఘూటీలు నాటుచో । మీటరాలంబన్ని
బాటపూటలుకాగ మీటుల వెడలింప ॥ రారే ॥

1. భిల్లు—బాబూ! బాణకవి బాబూ! బుద్ధి బుద్ధి! రాణాగారితో ముందునామీఁద సెప్పాల. దేవిడీకాడ మామిడైన నక్కపోఁతు భాకలు సేసికొన్నాను. నిన్ననే మాయియారకోడు మాటొగ్గియేసినాడు.

2. భిల్లు—కవిబాబూ! బుద్ధి బుద్ధి! ఈదొప్పలో యిప్పతేనె మాజగిలీఁడొంతు. ఇదిగో యీదొన్నెలోంది సిన్నిపూదేనెనాది. ఆడికింద నాపేరు సెప్పాల బాబయ్యా!

౩ భిల్లు—బానయ్యబాబోరూ! బుద్ధి బుద్ధి! ఇదిగో గోరోజనం, కస్తూరీ, పుణుఁగు, జవ్వాజి నజరుపట్టుకొచ్చినాను. పెద్దపెబ్బుగారితో సెప్పాలిబాబూ

బాణ—ఓరీ! భిల్లులారా! మీమీ కానుకలు పేరు పేరువరుసనను దెలిపెదను. కాని మనరాచవారి బలములను, తక్కినవారి నందఱిని రేపిక్కడకు వచ్చునట్లు మీరున్నపాటున నూరూరు పల్లెపల్లెకుఁబోయి రాణావారిముదల చెప్పిరావలయును. రేపేదర్బారు. ఇదివఱలో మొహానత్ గా పనిచేసినవారికి నాము లీయఁబడును.

భిల్లులందరు—చిత్తం. బాబోరూ. బుద్ధి బుద్ధి. (నమస్కరించి పైపాటనే పాడుచు నిష్క్రమింపఁగాఁ దెర వాలును.)

శ్రీ

రాజపుత్ర తేజఃపుంజము.

(రాణాప్రతాపసింగు)

చతుర్థాంకము.

1. రంగము—రత్నపురాసకోటలోని ప్రమదావనము.

[మోహినీబాయి యేడ్చుచు జయసింహ ద్వితీయయై విశ్రమించియుండును]

మోహి—హా! దాదా! నామీఁద క్రోధమా! ఒక్కమాఱు నాతో మాటాడరాదా! నీకు దయలేదా! దాదా! దాదా!

జయ—బాలా! ఊఱడిల్లు మూఱడిల్లుము ఎంతకాలమిట్లు దుఃఖించిన కలసివచ్చును!

మోహి—మిత్రరత్నమా! మాదాదాను ఆచూపట్టు చెట్టుక్రిందనేగదా మగుడలేవని పొన్నునఁ బవళింపఁజేసివచ్చితివి. ఒక్కమాఱుచూపరాదా! దిక్కుమాలిన నాపయి నీకు నక్కటికములేదా! దాదా! హాదాదా!

జయ—రాజపుత్రీ! ఇది నీవంటిప్రాజ్ఞురాలికి పీలా! జేలా! ఒక్కనివేషము ధైర్యము చిక్కంబట్టుము.

మోహి—ప్రియమిత్రమా ఎట్లుచిక్కఁబట్టఁగలను? మాదాదా యందఱు తాతల వంటివాఁడు కాఁడే!

సీ. చిన్నప్పుడే నాకుఁ గన్నతల్లి నశింప
నగ్గువాల్పోసి నన్నోమినాఁడు
కండనా నన్నిట్లు కొండను గావించి
కొండంతకొని పొంగుచుండువాఁడు

నాకోఁడిదే యెల్లభూతలంబు చు నా
ముద్దుల చెల్లించి మురియువాఁడు
జవ లేసి తటి తల్లి చాపపిల్లను నన్ను
పొత్తిట నిడుకొని ప్రోచినాఁడు
వినుము నాకింత చీమ కుట్టినను దనకుఁ
దేలు గుట్టినలీలఁ జింతించువాఁడు
నెపుడు నాసౌఖ్యమే మది నెంచువాఁడు
నెనరు గలవాఁడు మాదాద నేఁడు లేఁడు. 73

జయ—బాలా! ఈలీల పనవి పనవి దుఃఖించిన కొంచెమైన లాభమున్నదే?

మ. శతవృద్ధై చనె తాత నీవిటులు పజ్జన్ ఘోరమున్ చేద్వ నా
మతిపోవుఁ గతియేమి? యూఁబడిలు లేమా! గర్భనిర్భేద్యమీ
వెతకుం బారముగద్దె, దైవవిధి యుర్విం దప్పనేమింకు సం
గతియోచింపఁగవద్దె, యొక్కత్రుటిచిక్కంబట్టుమీ ధైర్యముఁ.

మోహి—కొండంత తాతనే మ్రింగివేసిన మొండికట్టియును, ఈ దుఃఖము మాత్రము దిగమ్రింగఁజాలనా? ఇదిగో దుఃఖమంతయు నడచిపెట్టి నిబ్బరముగానుంటిని. ఏమిచేయుదుమందురో చెప్పుఁడు.

జయ—సుందరీ! ఈ మందమతుల సుందరి యాలోచనయేమియో నీకుం దెలియునా?

మోహి—తెలియకపోవుటేమి? దుర్గమాక్రమించుకొందురు. అటుపిమ్మట చేఁజిక్కిన నన్నెత్తుకొని ఢిల్లీకో, ఉదయపురమునకో గొంపోవుదురు.

జయ—అది కలలోనిమాటలే! దానికేమి? నేఁటు రేపటు వారుచేయనిశ్చయించిన కార్యముమాట చెప్పుచున్నాను విను.

మోహి—అనిశ్చితమేమి?

జయ—కోట కాల్చివేయుట.

మోహి—కారణము?

జయ—ఎంతవెదకినను మనజాడ కానరాని కార్పణ్యమున.

మోహి—హా! ఎంతపని! (తనలో) రణమల్ రాజచంద్రా! నిశ్చయముగా నీవద్భుతవంతుఁడవు. ఈ దుష్టచేష్టితములు చూడకమున్న నీ వారింబట్టితివి. (జయసిం

హునితో) రాజకుమారా! ఏమీ! కోట కాల్చివేయుదురా? నావిషయమగు తుచ్ఛపు టూహతో నాతండ్రియు మానసింహుఁడును, ఇక్కడ యవనచమూ సమూహముతో నేముహూర్తమున కాలు పెట్టిరో యాగడియయందే కాలిపోయి నదే రత్నపూరుకోట!

సీ. కన్నతండ్రియె యిటు గావించె నని భోరు
మని యేడ్చునాదు శోకాగ్ని చేత
అల్లుఁడే తనయింటి కంతకుం డయ్యెఁగా
యని దిట్టు తాత శాపాగ్ని చేత
కుక్షింభరతఁ గన్నకూఁతు మ్లేచ్ఛుల కమ్మ
నైయున్న తండ్రి పాపాగ్ని చేత
ఎటియెదో చూపి సోదరుఁ జీల్చినద్రోహి
యా మానసింగు దోషాగ్ని చేత
దగ్ధమైపోయె నీకోట తనర నాఁడె
మ్లేచ్ఛు లిట నేక్షణమున కాల్పెట్టినారొ
బొగ్గుమాత్రంబె మిగిలె నిప్పులనునార్పి
సంచయనకర్మ తగునింక సాగరునకు.

అయ్యో! దాదాజీ! ఆపరానిదైయెంత దిగమ్రింగినను సముద్రతరంగముల భంగి తెర తెరలుగా పొంగి పొంగి పొరలివచ్చు నీయగాధ బాధ నెట్లు భరింతును.. ఈ యపార విచారపారావార మెట్లు తరింతును! హా! దాదా!

చ. బ్రతికితి వెన్నదేడు లిలపైఁ గులగౌరవ మొక్కనాఁడునున్
వదలక చీకుకాఁ మున నాకతన న్వెతగల్గె, ప్రాణముల్
హృది కరముంచి నిర్మలతనీఁగెడు సౌఖ్యము లేకపోయె నేఁ
గద కత మూఁపృధావ్యధకుఁ గాల్పనె నాతనువింక భూమిపై 76

హా! దాదా! చిన్నతనంబుననే కన్నతల్లి కఱవైపోవ నన్నిటికి నీవయ్యె యేకొఱంతయుఁ జేకూరనీయక కొండంతాసతో కన్నులఁగద్దుకొని కాపాడుచుండినందుకు నావల్ల నీకుఁ దుదకు మంచిసౌఖ్యమే కలిగినది.

జయ—కాంతామణీ! ఇంత కడుపు పగిలి శోకించుట న్యాయమా! దురంతమగు నీవిచారకాసారమునకు పరీవాహ ముండఁగలదా! ఇంతకు మీతాతగారు నిశ్చింతగా నస్తమించినారు. ఇఁక శాంతిఁబొందుము.

చ. మగువరో గద్దమూని బతిమాలెద నీ వెత మానుమింక తే
నగునఁటె యెంత మొత్తుకొన నాతని నెతరుప్రుల్ తిరంబు లే
జగమున చావుపుట్టుకలు జ్ఞానుల కొక్కటియే సుమీ శమిం
పఁగదె సుధీనిధీ! నతగుణా! తగునా! తెగునా వగందిగుల్! 77

మోహి—శూరాగ్రేసరా! మాదాదాజీగారు తమయవసాన సమయమునఁ దమతో నేమయిన చెప్పియుండిరా? నేనపుడు కార్యాంతరమున లోనికిఁబోయియుంటిని.

జయ—శూరుల కుపదేశింపఁదగిన రహస్యము లనేకము లుపదేశించిరి. తరువాత నీవిషయమును గొంచెము చెప్పిరి.

మోహి—మిత్రరత్నమా! కరుణించి నన్గురించి దాదాగారేమి వినిపించిరో యానతిచ్చెదరా?

జయ—సుందరీ! సాంతముగాఁ జెప్పవీలులేదు.

మోహి—(చనవుతో) పోనిండు. వీలయినంతవఱకే సెలవిండు. అతికుతూహలమునకు క్షమింపుఁడు.

జయ—సుందరీ! ఇందు క్షమించుటకేమున్నది! వారు నాతోఁ జెప్పినదంతయుఁ జెప్పెదవిను.

ఉ. తల్లి గతింప నీలలనఁ దల్లియుఁ దాతయు నేనె మల్లికా
వల్లియొ నాఁగఁ బెంచితిని; పాతకుఁడల్లుని వల్ల చేటు నా
టిల్లఁగనుండె; నెవ్వేది ఘటించెదొ మత్కులకీర్తి నిల్ప మా
పిల్లయు రాజ్యమింక వినిపింపఁగ నేరను నీకుఁ బైకథ. 78

మోహి—(తనలో) అంతటిభాగ్యమా! ఈమందభాగ్యురాలికి. (పైకి) పోనిం డింతవఱకు విన్పించితి రిందులకే నేకృతజ్ఞురాల. పైరహస్యములు నాకేల?

జయ—సుందరీ! నీవిషయమై దాదాగారు చెప్పిన ప్రత్యక్షరముం జెప్పివేసితినిసుమా! ఇంచుకంతయు దాఁచియుండలేదు.

మోహి—మీరిపుడు "ఇంకవినిపింపఁగ నేరను నీకుఁ బైకథన్" అనుటచే నేమేని దాఁచియుంచిరేమో యనుకొంటిని.

జయ—అదియు దాదాగారు చెప్పినమాటయే. అంతవఱకే వారికి మాటాడుశక్తి యుండె.

మోహి—హా! దాదా! కడుపులోని యూహ పూర్తిగా వెలువరించుటకైన నవకాశము లేకపోయెనా! హా! దౌహిత్రీవత్సలా! ఇంక నేమియు చెప్పియుందువో కదా! దాదా!

జయ—సుదతీ! మరల నేడ్పులోనికి దిగితివా! కొంచె ముపశమించితివేని దాదాగారు చెప్పిన పరమరహస్య మొక్కటి చెప్పెద. ఇందాకఁ జెప్ప మఱచితి.

మోహి—ఏదీ! ఏదీ!

జయ—గుట్టి యూఁడిలుము. (నలుదెసలు పరికించి) ఇందెవ్వరును లేరుగదా! ఆమా పట్టు చెట్టు గుబురు జొంపములలో గలగల నేదో చప్పుడైనది.

మోహి—(దనలో) ఎవ్వరును లేరు. ఏవోపక్షుల ఱెక్కల చప్పుడై యుండవచ్చును.

జయ—పక్షుల చప్పు డట్లుండదు. చెట్టుపై నెవ్వఁడో మనుష్యుని సడియైనది.

మోహి—ఏమానిసి సడి యుంగాదు, అబ్బా! నన్నూరింపక చప్పున చెప్పుఁడు.

జయ—సుందరీ! అపాయసమయమున మనమిచ్చటినుండి తప్పించుకొని పైకిఁబోవుట కదియొక సులువైనమార్గము. ఈకోటప్రాణిద్వారమునకుఁ బడమటికొమ్మన నొకపుష్కరిణి కలదుగదా! తద్గర్భగతంబయి సోపానములక్రిందినుండి యొక సురంగమార్గము గలదు. తద్ద్వారమునఁ బోను పోను వెల్లడియై యేనామడబారల దూరములో నొక నేలమాళియయుం గాళికాలయమునుం గలవు. ప్రస్తుతమచ్చటికిఁ బోవుటయే కర్తవ్యముగాఁ దోఁచుచున్నది.

మోహి—మిత్రరత్నమా! చిత్తము! ఎట్లైన నీప్రమాదస్థలమునుండి బయలఁబడినఁజాలు.

జయ—సరే! నేటిరాత్రియే ప్రయాణము. నీనగలను నాణెములను జక్కఁబెట్టుకొనుము.

మోహి—అన్నియు సిద్ధముగానే యున్నవి. మీసహాయమువలన నొక్కనగం గాపాడుకొనినంజాలు. అది యాత్మగౌరవము. ఆనగకు విలువలేదు. తక్కిన నగలు నాకంత లెక్కింపఁ దగినవి కావు.

జయ—కాంతాశిరోమణీ! అంత నిస్పృహ బూనుటకు నీకిపుడువచ్చిన భయమేమియు లేదు. నీగదిలోనికి రమ్ము. నీవస్తువులలో విలువగలవాని నాచేతికిమ్ము. లెమ్ము. (ఇరువురు నిష్క్రమింతురు.)

గులాం—(చెట్టునుండి దిగి పిఱికితనముచే బెదరి బెదరి చూచుచు) ఆ! అచ్ఛారే! దోనోంబీ చెల్గయా! పర్వానహిఁ! యాదీమంచిహాదృష్టమ్. దొంగా దొరికీనాఁడు.

పాట—దొరికినాఁడుదొంగ దొరకినాఁడుమాకి ।
దొరకినాఁడుచోరు । దొరికినాఁడురా ॥
దొరకిసెప్పిమాము । సరిఖివేయిస్తాము ॥ దొరికి ॥
మెల్లిగా బెల్లించి । మాటీమాటలాడి ।
పిల్ల దాన్నియీఁడు । పెళ్ళాడా సూస్తాడు ॥ దొరికి ॥
పయాషూర్కి పోతామ్ । హలుపాకిచేస్తామ్ ।
కాఫిర్ దగాసెప్పి । ఖైదూసే యిస్తాము ॥ దొరికి ॥
(పాడుచుఁబోఁగాఁ దెరజాఱును.)

2. రత్నపూర్—కోటనుండి కాళికాలయమునకుఁ బోవు రహస్యమార్గమున

[మోహినీ జయసింహులు ప్రవేశింతురు]

మోహి—అమ్మయ్యో! ఎంతభయంకరముగా నున్నది. అగ్నిరక్కసుండు దుర్గమెల్ల నొక్కగుక్కం గబళించుచున్నాఁడు.

తే. గీ. శిరమునందుండి ధూమము కేసరము లెగయ
మంట లనునాల్కలను జవలంటఁ జాఁపి
చటచటధ్వని దంష్ట్రలు చగులఁ జేయు
నగ్నిరక్కసి మ్రింగు సౌధాళి నెల్ల. 79

జయ—సుందరీ! భయములేదు. మనము ప్రమాదస్థలము దాఁటి కడుదవ్వు వచ్చితిమి. నా వెనువెంటనే రమ్ము. గమ్యస్థానము సమీపముననే కలదు.

మోహి—ఇదే వచ్చుచుంటి. (కోటవంకఁ జూచి) అయ్యో! సమయమున కొఱగాలి కూడ దాపరించినది. అగ్నిరాశియై యగ్నిహోత్రి మంతకంతకు విజృంభించుచున్నది!

జయ—అవునట్లేయున్నది.

లయవిలాసిని, భుగభుగశిఖజ్వాల, గగనానిలజ్వలిత
ఖరబింబమోయనఁగ, నగరులను గాల్చున్

పొగ లెగయఁ గా నగ్గి, సెగ మూఁడి ప్రోడువడి
దిగులంద బొగ్గగుచుఁ, బగలగుమి మ్రగ్గఁగ—
ఖగతతీ వగంగూలి, గగనాంగణం దటిమ
నగునంచుఁ బాలుగతి నెగులు వినువీధిఁ—
భగభగ వియద్వీధి, కేలఁ బ్రాకు మంటసెగ
వగసంపి ఖేచరుల్ బెగడువడఁ జేయుక్. 80

మోహి—ఓహోహో! మ్లేచ్ఛశిబిరముల మందుగిడ్డంగి యంటుకొన్నట్టున్నది. ఈ మాఱు జ్వాలాజిహ్వుం డొకంత శాంతించునట్లు లేదు. అగ్నిదేవునకు వాయుదేవుండు సహాయభూతుండు కాఁగా మంటలు నల్దెసల నొక్కపెట్టునఁ జుట్టుముట్టినవి. పాపము. రాకపోకలకు వీలుచిక్కక యవనచమూసమూహం బంతయు నొక్కమహాగర్తంబున హుతాశనువాతఁ బడునట్లున్నది. జ్వలనా! హవ్యవాహనా! శాంతింపుము. హా! హా! స్కంధావారములందు హాహాకారములు మిన్ను మ్రోయుచున్నవి. శిఖిజ్వాలలు మ్లేచ్ఛశిబిరంబుల దెస కొఱలు వారుచున్నవి.

జయ—దంతిగమనా! వీతిహోత్రుని శాంతుంగమ్మని వేడుచుంటి వెంతబేలవు. పలుగాకులగు నీకాకిమూకలసాకు దెరవు లేదనియూ విచారించుచుంటివి. ఎంతసత్యకాలము!

తే. ధీరరసపుత్రి నాశహారిణిపై నగు
నిన్ను బట్టఁగ వచ్చి రీనీచమతులు
దివ్వె పువ్వని ముద్దిడ దివురుమిడుత
లగ్నిఁబడి దగ్ధమూఁగాక హాయిఁగను నె! 81

వనజముఖీ! మనసైనిక నికాయంబు సర్వంబును మానసింగు కైదుచేసి యుదయపురమునకుం బంపివేసెనఁట. పోనిమ్మది యుమేలే. ఇక్కడనే యుంచినచో వీరిపాట్లే మనవారికిని తటస్థించి యుండును.

మోహి—వీరవర్యా! అగ్నిహోత్రుఁ డింకను శాంతించినట్లు లేదు.

జయ—లేదు. లేదు. (అగ్నికభిముఖుఁడై కేల్మోడ్చి) హుతాశనా! సర్వభక్షకా! సంపూర్ణాహుతిం గొనక శాంతింపకుము.

మ. జ్వలనా! కాల్చుము కాల్చు మింక నిటు మర్వ్యాప్తపాపములున్ పా
పులు లేకుండఁగఁ జేయుచూ గొనుము సంపూర్ణాహుతిన్ స్వర్గమున్
ఖలుఁడౌ సాగరజి వంశవైరి నుగ్రుగ్రన్ మ్రింగుచూ హేయమ
న్చుతుఁగంబోకుమ సర్వభక్షకుఁడ నీనోటుంబడన్ పూతుఁడౌ. 82

(ఇరువురు నిష్క్రమింపఁ దెర జారును.)

3 రంగము—రత్నపురికోట ముందటి మైదానము.)

[సాగరజీయును మానసింహుఁడును బ్రవేశింతురు.]

మాన—ఆర్యా! సాగరజీ! ఆజయసింహుఁ డెంత మోసము చేసెను!

సాగ—అతఁడు జయవల్లరి కుమారుఁడుగదా! ఎంత సాహసకార్యమున కైన వెనుదీయువాఁడు కాఁడు. దుర్గదాహము వానిపనియే యని నా యనుమానము.

మాన—కోటకు నిప్పంటించి ఏయర్ధరాత్రిసమయమునో వారిందుండి దాఁటివేసి యుండవచ్చును.

సాగ—నాకు నదేయనుమానము. ఏదేని రహస్యమార్గమున వారు తప్పించుకొని యుండవచ్చును.

మాన—కోట నాల్గుప్రక్కలను, ఆమీఁద పట్టణము నాలుగుదిక్కులను మనసిబ్బందులు కనుగలిగి కావలిగాచుచున్నవే. ఎక్కడికిఁ బోఁగలరు? ఎట్లుపోఁగలరు?

సాగ—జయసింహుఁడు కడు నేర్పరి. అతఁ డెట్లిందుఁ బ్రవేశించెనో మన మిదివఱ కూహింపఁ గలిగితిమా! ఎట్లుప్రవేశించెనో అట్లే దాఁటిపోయి యుండవచ్చును.

మాన—అయినఁ గావచ్చును. అదే సలీంఖానుమాయుం డత్యుత్సాహముతో నిటు వచ్చుచున్నాఁడు.

సాగ—వారి కుత్సాహము లేనిదెప్పుడు! చిదానందపురుషులు!

సలీం—(ప్రవేశించి) మామాజీ! హుషారీమే దర్యాఫ్త్ చేసి మోహినీబాయి సమాచార్ అవుర్ దగాఖోర్ జయసింగ్ పరారీహూపే చతురార్కే పైకితీసినామ్.

మాన—ఎక్కడ? ఎందున్నారు?

సలీం—బోలోరే గులాం! బోలో!

గులాం—అచ్ఛాసర్కార్! ఖల్ రాత్కో ఖానీక్కేమె ఖిల్లాఖాళీసేసి ఖందక్సే ఖాళీగుడ్కీ యెళ్ళినార్ యిన్నామ్. సర్కార్.

సాగ—చిత్తగించితిరా! మన మూహించినట్లే.

మాన—సరే! అయియుండవచ్చును. నీ కీసమాచార మెవరుచెప్పినారు?

గులా—మాకీ యీరెండు నేత్రాల్ ప్రత్యక్ష్ జూసినార్ సర్కార్. ఖల్ ఫూల్ బాగ్ మే జయసింగ్ మోహినీభాయి దోనోం భీ ఖానీక్ మే బడే కమామిష్ సేస్తూవుండే సెట్టూమీదనుండి యిన్నామ్ సర్కార్. జూటీబాత్ బోల్తో జూతీసే మార్ మహారాజ్!

మాన—సరే! మేమిప్పుడే ఆసురంగమార్గమునఁ బోయి నిజ మెఱింగివత్తుము.

సలీం—మామాజీ! మాకీ రావాల్నీ హుద్దేశం ముఖ్యంగా వున్నాది.

మాన—కుమారా! వద్దు. వద్దు. అందొక వేళ శత్రుసైన్యములుండిన నుండవచ్చును. లేదా, మోస మేనియుఁ గావచ్చును. భవిష్యత్సర్వభారముండవగు నిట్టి ప్రమాదస్థలము నకుఁ దోడ్కొని పోరాదు. మిత్రమా! సాగరజీ! ఆయుధపాణులయి మీరు నావెంటరండు!

సలీం—మామాజీ! జయసింగ్ కీ జేడీల్ యేసి మోహినీబాయికీ మేనాపర్ యేసి హాన ష్యం పట్కొరావాల.

మాన—సరే! వారచ్చట నున్నచో నట్లే చేయవచ్చును. మీరుమాత్రము శిబిరమున మిగుల భద్రము. (సాగరజీతోఁ గలసి నిష్క్రమించును.)

సలీం—అచ్ఛా! అరే! గులాం. దారూ జరూర్ల్లే ఆవు.

(ఇరువురును త్రాగుచుండఁగాఁ దెరవ లును.)

4. రంగము—కాళికాదేవ్యాలయము.

[మోహినీబాయి తదేకచిత్తముతో విగ్రహము నెదుట ధ్యానించుచు మోకరించి యుండును.]

మోహి—భుజంగ. భవానీ! మృడానీ! శివా! సింహవేణీ!
భువిన్నీవె దిక్కంటిఁ బోషింపు మంబా
ప్రవాళాధరీ! నన్ గృపం జూచి నారే
రు! వేగావ రావే! సరోజాక్షి దేవీ! 83

ఓకాత్యాయనీ ! ఆర్తజనాభయప్రదాయినీ ! సదా త్వదీయపదారవిందంబులే మదీయ హృదయ మందిరమునందుం బొందుపఱచి నిఖిలప్రపంచమున్మఱచి నీవే సర్వమ్మని నమ్మికొనియున్న దాన. కడుదీన. మతిహీన. నడిసముద్రములోని పడవ వడుపున సుడిగాలి కడగం ద్లేదిక్కున కీడ్చిన నాదిక్కునం బోవుచు నేగడియనో దరిగానరాని యీవిచారంపు గడలిం గడువనేరక దీని కడుపునం బుడుంగునంబడి యడుగంటనున్న దాన. చిన్నప్పుడే కన్నతల్లి కఱవైపోయె. కన్నతండ్రి దయాపహీనమానసుండయి మానాభిమానములు పోనాడి కుక్షింభరత్వముచేఁ గన్నకూఁతురని యించుకేని సంకోచింపక కులభ్రష్టంజేయ నుద్యుక్తుండయి యున్నవాఁడు. పుట్టిననాటం గోలె కన్నసంతానముకన్న మిన్నగా నెన్నికొనుచు నెండకన్నెన్నఁడేని నెఱుంగనీయక కన్నులనద్దుకొనుచుఁ గంటిఱెప్పవలెఁ గాపాడు మాతామహుండు, మహనీయసదాచారపరాయణుండు మాయదారిమిత్తి వాతంబడి మటుమాయమైపోయె. కన్నవారికిని బెంచినవారికింగాక యేకాకినై వీకదక్కి తమోమయంబై సర్వశూన్యంబగు నీలోకమున దారితెన్నులు గానరాక కూరక పరిభ్రమించుచున్న దాన. ఓజగజ్జననీ ! జగదేకరక్షిణీ ! ఆర్తజనాపన్నివారిణీ ! దుష్టసంహారిణీ ! నాయవస్థంగని కనికరింపుము. కరుణింపుము.

అర్చకుఁడు——(తొందరగాఁ బ్రవేశించి) రాజపుత్రీ ! మీతండ్రిగారగు సాగరజీయును జయపురాధీశ్వరులగు మానసింగుగారును లోనికివచ్చుచున్నారు. ఏమి సెలవు ?

మోహి——ఇఁక సెలవేమి ? నాకడపటిగడియలు సమీపించినట్లున్నవి. అయ్యో ! సమయమున రాజయసింహ కుమారుండును లేకపోయెను. కోటలోని పూఁదోఁటలో దాదాగారిచ్చిన లోహపేటిక వఱలివచ్చుటచేఁ దిరిగి దానిఁ దెచ్చుటకచ్చోటికిఁ బోయియుండెను. పోనీ ! నామాటకేమి ? దారిలో నాతనికేమియు నపాయము రాకుండిన నాకదియేపదివేలు !

శా. దేవీ! పావనరూపిణీ! భగవతీ! దేదీప్యమానప్రభా
నా! విశ్వాత్మకదేహినీ! శరణు నీపాదాంబుజాతంబులే
నావిజ్ఞాపన మాలకించి రిపుల న్నామావశిష్టంబుగా
గావింపం గదె భక్తవత్సల జగత్కల్యాణి కాత్యాయనీ!. 84

(మోకరించి తదేకచిత్తయై ధ్యానించుచుండ సాగరజీమానసింహులు ప్రవేశింతురు.)

మాన——మిత్రమా ! దేవీవిగ్రహము నెదుట మోకరించి తదేకదీక్ష ధ్యానించు నామించుబోణియే మీకుమారీరత్నముకాఁబోలు ! అహా ! ఏమి యామె దైవభక్తి ! మీ కన్నియ చక్కఁదనముల కిక్కయే గాదు. గుణాలకుప్పవలెఁగూడ నున్నది.

గీ. రాజ! యిటువంటి పుత్రికారత్నములకు
సాగరుఁడ వౌట సహజమె రత్నాకరుఁడను
నర్థ మిచ్చుచు సాగరాహ్వయము మీకుఁ
బెట్టినారేమొ మీవారు పుట్టినపుడె 85

సాగర—ఆర్యా! ఇది కేవలము కవితాబద్ధమగు ప్రశంస. మాకుటుంబమునం దాపెయం డియుఁ దమకుఁగల వాత్సల్యముచే నట్లందురుగాని మేమేపాటివారము!

మాన—మిత్రమా! ప్రశంసకుఁగాదుగాని మీపుత్రిక సర్వోత్కృష్టచరిత్రవలె నాకుం గనుపట్టుచున్నది. సౌందర్యరూపవతి; తదనుగుణ్యముగ గుణవతి, వివేకవతి, వినయవతియునై యుండఁబోలు. ముందుగా మీరు కన్నడి పుత్రికాస్నేహమునఁ బ్రసంగించి యెట్లయిన నిచ్చోటు వాపి యుదయపురమునకుఁ దోడ్కొని చను బందోబస్తు చేయుఁడు. ఇందు బహిరంగముగా నేను జోక్యము కలుగఁజేసికొ నుట యతిక్రాంతమర్యాదగా నుండును. జయసింహుఁ డిప్పుడిందు లేనట్లున్నది. ఆతఁడిప్పు డెక్కడికిఁ బోయినదియు నెందున్నదియు విస్పష్టముగా కనుంగొన వలయు. నే నిందే యుండెద. మీ కసాధ్యమైనచో నేవత్తును. మతిపోంకు పనిపడించుకొనిరండు.

సాగర—చిత్తము. మహదేవుని కోరిక. సాధించుటకేమి కష్టము! వెఱ్ఱి తెలివులు నాలుగుకనా! మొదటియూహము నిర్ధకమ్మైన తుకిమఃపంధ యుండనే యున్నది.

మానం—గోటం జిమ్ముదగువానికి గొడ్డండ్లేల? పోయిరండు. నేనిందే యుండెద.

సాగర—(పోయి దేవీవిగ్రహము నెదుట మోకరించియున్న మోహినిని సమీపించి బిడ్డా! ఇక్కడనా యుంటివి! అక్కటా! ఇంతదిక్కుమాలియుండ నీకేమి కర్మమమ్మా. లెమ్మా. మనయింటికి పోదమురమ్మా.

మోహి—అయ్యా! నాదిక్కునకు రానుఁడు. నా కీలోకమునో నెవ్వరునులేరు. లోకులతో నాకు జోక్యములేదు.

సాగ—అదేమమ్మా! అట్లనెదవు నీమనసు సరిగా నున్నట్లులేదు. ఆపదలపై నాపద లువచ్చుటచేఁ గాఁబోలు మది బెదరి చెదరిపోయినది. మోహినీ! మది కుదురు పఱచుకొనుము. నేను నీతండ్రిని. మనయింటికి పోదమురమ్మా.

మోహి—నాకుఁ దండ్రియును లేఁడు తల్లియులేదు. భక్తజనకల్పవల్లియగు నీసతీమ తల్లియే నాతల్లి. ఇతరులెవ్వరును నాకుఁగారు. నేనితరులకుఁ గాను. కరుణించి

మీదారిని మీరుపొండు. మీరెవ్వరో దేశద్రోహులవలె నున్నారు. మిమ్ము చూడ నాకుభయము- కాదు- అసహ్యముగా నున్నది. అదిగో మ్లేచ్ఛశార్దూలముల నాశ్రయించుకొన్న తోఁడేలు ఆపదను పొందియున్నది. దానియొంగిలిదిను నీదుమ్ములగంతు నాకుఁ దండ్రియఁట. ముందుగా పసిఁబట్టుటకిక్కడికి బంపఁబడినది. దుష్టసత్వములారా! పొండు! పొండు! తెలియదా ఇది మృగేంద్రవాహన యుండుచోటు. మీయాట లిచ్చోటసాఁగవు

సాగర—ఆర్యా! మానసింహా! ఇటురండు. ఈమె చిత్తము స్వస్థముగనున్నట్లులేదు.

మాన—(సమీపించి) ఇవియున్నియు వేషములు. నీమాయకు లొంగువాఁడను. నిమిషములో నేఁ జక్కఁజేసెదను. (మోహినితో) ఓ రాజపుత్రీ! ఇట్టిపిచ్చివేషములవలనఁ బ్రయోజనములేదు. నీతో నొక రాజద్రోహి యరుదెంచెనఁట. ఆతఁ డెందున్నాఁడో చెప్పుము. లేకున్న నీకుఁ బ్రమాదించును.

మోహి—రాజద్రోహియా! దేశద్రోహులు, వంశద్రోహులు, స్వామిద్రోహులు, భ్రాతృద్రోహులు, లోకములో మీకు మించిన ద్రోహులీప్రపంచమునందు, కాదీము ల్లోకములందును లేరు. పొండు. పొండు. మీరుతప్ప మఱియొక్కద్రోహు లిప్పట్టునలేరు.

మాన—ఓనంగనాచీ! దొంగవేషములుమాని గజదొంగయు రాజద్రోహియును దుర్గదాహకుఁడును నగు జయసింగిందులేఁడా! చప్పునఁ జెప్పుము. లేనిచో నాతని తప్పు నీమూపునంబడి నీకు ముప్పుఁదెచ్చిపెట్టును.

మోహి—అయ్యో! నీవేనా మానసింగవు? మీసోదరియే కాదా పాపపాపట్టుదేం! పాపము! మీచిన్ని మేనల్లుని యాటసామానే కాంబోలు, షోలాపురినుండి వచ్చుచుండఁగా దొంగలెత్తుకొనిపోయిరి. ఆదొంగతనమా యిప్పుడు జయసింహునియం దారోపించుచున్నావు?

మాన—వగలాఁడీ! అధికప్రసంగముమాని జయసింగెందున్నాఁడో చూపుము.

మోహి—ఓహో! మీకు జయసింహుఁ జూపింప వలయునా!

మ. జయసింహుం గనిపింపఁగా వలయునా? జాడే నెఱింగింప ని
ర్భయులై పట్టఁగలారె! మెచ్చఁదగు; సేబాష్! యోధులే! పైకర
ద్వయముంబట్టి యొసంగు మేమటుపయిన్ బాధింపఁగా నేర్తుమం
చయయో! పల్కెదరేమొ! నాకలవియా నా! ఆఁడుదానంగదా!

మాన—అబలవుగదాయని మిన్నకుండిన కొలందిని నీవతిక్రాంతమర్యాద వగుచుంటివి.

వినుచుంటివా! జయసింహుఁడు రాజద్రోహి. దుర్గదాహకుఁడు. ఆతని యిక్కువలెఱింగియు నిక్కము మఱుంగుపఱచిన నీకు మరణదండన తప్పదు.

మోహి—అయ్యా! నన్ను చంపివేయుదునని భయపెట్టుచుంటివా! నీవు రజపుత్రవంశసంజాతుఁడవే నా? రజపుత్రులకు చావొకభయకారణమా! నీకు మరణమన్న నంతభయమా? ప్రాణమన్న నంతతీపియా! ఓరిమానహీనుఁడా!

సీ. మానంపురమకు జన్మస్థాన మౌ దేశ
మాతను దూరకకు మనుపుకన్న
తోడఁబుట్టువులఁ గూఁతుల బజారునఁ బెట్టి
కులవిహీనుల కమ్ముకొనుటకన్న
గోమాంసమును మద్య మామోదమునఁ దిను
మ్లేచ్ఛపంక్తిని విందు మెసపుకన్న
అడియాసలను పెంచి యన్నఁదమ్ములఁ జీల్చి
కూటికై యితరులఁ గొలుచుకన్న
తే. గీ. మరణమే కష్టతర మని మదిఁ దలఁచితే
ఉట్టికట్టుక యూఁగుదే యుర్విమీఁద
నిట్టిబెదరింపులం గట్టిపెట్టు మొకట
మాన మేదిర నీకు దుర్మానసింగ! 87

[తెరలో జయసింహుఁడు]

చ. నళినపు సెజ్జ భద్రమని నమ్మిసుఖంబున నున్నహంసికా!
మొకరపతో మొఁగు మీఁర మ్లేచ్ఛని వేల్పు, కిశంకుఁడున్ ద్విజా
తులపగవాఁడు, దేశికవధూవ్రతభంగరతుండు, సోదరీ
నిలయముఁ గూల్చు రాజిటకు నేర్పునవచ్చెఁ జలింపకుండుమా.

మాన—(విని) అదిగో! రాజద్రోహి జయసింహునిమాట వినవచ్చుచున్నది. నేఁబోయి వానిబంధించి ప్రాణముతో ఢిల్లీకిఁ గొనిపోవలయును. మీరన్నట్టులీమెకు చిత్తచాంచల్యమే కలిగినది. లేకున్న నిట్టిప్రేలాపనపట్టదు. ఈమె నెట్లయినను మనము ప్రస్తుత ముదయపురమునకుం గొంపోయి తగిన చికిత్సఁ జేయింపవల

యుండును. ఇంతలో నేనీ జయసింహుని హతమార్చివచ్చెదను. జాగ్రత్త.

[నిష్క్రమింపఁ దొరబాఱఁగా ముందునుండి జయసింహ మానసింహులు
చెరియొకవైపునను బ్రవేశింతురు.]

జయ—ఓరీ! మానసింహా! యుద్ధకార్యములో నీచాకచక్యమింతియేనా?

చ. నిలువెడులోఁతు గర్తములు సల్పి తృణాకుల మూతులించు కే
వెలి కగుపించకుండఁ బయి పేర్చుట పోరుటరా! దురంబునం
జిలుగుము బలమ్ము లెల్లనగుఁ జేసియుఁగల్పి ముఖాముఖీదమిం
దలపడి పోరి గెల్చికొనసేన్, కనసౌ నిజదర్పమట్టుడున్. 89

మాన—దారిదోపుఁడవగు నీతోఁ జేఁ జేసికొని యుద్ధముచేయుటయే మావంటి వీరులకుఁ బరువుతక్కువ. ఇదిగో నీదగ్గఱకుఁ దగిన వారినిం బంపెద నుండుము. (బిగు లూదును.)

జయ—ఎవరిని? నీసల్లునింగాఁబోలు. ఓరీ! తెలిసికొందా! ఇంత మాత్రమున నిన్ను విడిచి పెత్తుననుకొంటివా?

చ. నిలు! నిలు! పోకు! పోకు! మిగు నీచవతీ ధృతిమాలి, చాలనాఁ
కిలిగొని నాదవాలు చిరకాలమునుండియు రాజపుత్రమో
గెకులు లెక్కమానముల ఖాదన వబ్బెకి; దమ్ము! కేల్ ఫిరం
గుల మానిమం దయ్యగల్పుకొని కోటలు మిట్టుటయూ రణాంబసన్.

మాన—మిరెము ధల కిట్టి యద్ధనికి సాధనములు లేమిఁ జేసి యభావముఁదు నీట్టి పిరక్కిం జూపుచున్నావు. నవయముసకుఁ గోలనుండి వాలు జాతిపోయినది. లేకున్న నీపాటకంతము మొండెమునుండి వదలి నీట్టి యుత్కృష్ఠతో కష్టులాడనే రకయే యుండును.

జయ—ఏమీ! కేలనుండి వాలు జాఱినదా! సరే! అవకాశమిచ్చితిని. పోరపాటుకల దేని క్రిమ్ములవాలుంగొని శస్త్రయుద్ధమునకుం గడంగుము.

మాన—నీవు నిజమైన రసపుత్రుఁడవేని యిక్కడనే నిలువుము. నీకుత్తుకఁ గోసి నెత్తురు ద్రావు వేయొక్క కత్తిందెచ్చి నీయుక్కడగించెద.

జయ—ఓహో! ఇట్టియైన నిచ్చకొమ్ము. నీవు వచ్చునంతకు నేనిచ్చోట వాయనలే

మాన—వగవాఁడవైన నిచ్చటనుండి కాలుకదల్పఁగూడదు సుమీ! (పోవును.)

జయ—అయ్యో! నేబుద్ధిమాలినపని చేసితినే మోసగదా! ఈదేశద్రోహితోడ యుద్ధ నీతి నాలోచించితిని.

మాన—(తిరిగివచ్చి యుద్ధమునకు సిద్ధపడుచున్నట్లెదురుగా నిలఁబడ నిద్దఱు సిద్దీలు వెనుకనుండివచ్చి జయసింహుని బంధింతురు.)

జయ—హా! ద్రోహీ! ఆఁడుదానిపని చేసితివిరా!

మాన—(సిద్దీలతో) కదలకుండునట్లు కాలుచేతులు గొలుసులకట్టిపెట్టుఁడు.

జయ—ఛీ! ఛీ! ఆఁడుదానిపని చేసితివిరా, రసపుత్రకులకళంక!

ఉ. కైతవు చేయుజాతికిఁ దగాదనఁ గేలను వా లమర్చుకోఁ
గా దయసేయుమొక్కతృటికాల రణావధి నంచు వేఁడ నీ
పై దయఁజూపకట్టిపగ పాపమునాక యొనర్పఁ బూనినా
వా! నరకాత్మ రక్షకుని ఘాతన సేయుట నీకువృత్తమా!   91

మాన—పోరా! వెర్రిలకి! ఇట్టి శ్రీరంగనీతులే నీయట్టివారి కిట్టియవస్థలోఁ బట్టుగొన్నవి. (సిద్దీలతో) ఓరీ! మీరీరాజద్రోహిని మిక్కిలి భద్రముగాఁ గొంపోయి మాయుత్తరువులు వచ్చువఱకు నాదయాపుర కారాగారమున బంధింపుఁడు. పొండు. జాగ్రత్త!

(నిష్క్రమింపఁ దెరజారును.)

5. రంగము—ఖమాల్ ఖాయరు రత్నపురికోటకు మధ్యమార్గము.

[యవనయోధులు లోకయేటివంతెనను దాఁటుచుండఁగా ప్రతాపుఁడు నిజబలమును హెచ్చరించుచుఁ బ్రవేశించును.]

ప్రతా—ఏమిచెప్పుదుమా! మారసపుత్రచమూసమూహంబు ఓటిగి పరాభూతమగుచున్నట్లు గన్పట్టుచున్నది. ఓహో! రసపుత్రయోధులారా!

చ. మరణముసాజమెందు నొకమాఱొ ఘటిల్లును జంతుకోటి కి
తరుణమునఁ దప్పినను దప్పదు యెప్పటికైన, పాటి మీ
చిరతరకీర్తుల న్మలినపుచేయకుఁడో రసపుత్రులార! సం
గరభువి బుఱ్ఱింగిసి న్యశేమగా తురు పాఱినఁ జావుతప్పునే.   92

[అంత ప్రతాపపుత్రుఁడగు నమరసింహుఁడు పరుగునవచ్చి]

అమర—బాబాజీ సర్కార్! అల్లదే విరోధివరూధినీయూథం బొక్కపెట్టున నాన దీగర్భంబునం గూలఁబడినట్లున్నది. ఇటు చిత్తగింపుఁడు!

చ. పురుషకృతంబొ దైవకృతమో కనుఁడల్లదె! కీలుచం తెగన్
మఱి సడలంగ నేటఁబడి మగ్గి రిపుప్రజ మొక్కపెట్టునన్
గరముల నున్నకైదువులు గాత్రములం గవచంబు లున్నవున్నన
ట్లొరగిరి నీటిలో యవన యోధులు సాయుధవాహనాఢ్యులై. 93

ప్రతా—కుమారా! అది శత్రుసైన్యమగుట నిశ్చయమేగదా!

అమర—అందునకు సందేహమేమి? తిలకించిరా!

క. నెలవంకయు రిక్కయుఁగల
తెలిజెండా యెగురుచునదిగో! దీన్ దీనుకే
కలుఁ బాశ్చాత్యశతఘ్నుల
యులివులు వినలేదె! యవనయోధులు గారే! 94

ప్రతా—అంతమట్టునకు నిశ్చయమే కాని విరోధుల వంచింప మనవారొక్కొక్కప్పు డిట్టికృత్రిమచిహ్నములను ధరించుట కలదు.

అమర—అగుఁగాని మనవారు ప్రాణముపోయినను గేవల రాక్షసోచితములగు విష వాయుక్ష్వేళనాళీకాస్త్రములను శతఘ్నులను ప్రయోగింప నంగీకరింపరు. అది పురాతనయుద్ధనీతికి విరుద్ధమఁట.

ప్రతా—సరియే! నీయూహ నిశ్చయమే కావచ్చును!

అమర—బాబాజీ సర్కార్! నాదొక చిన్న సంశయమున్నది.

చ. జలముల గాలిలోఁ జదల సంగరమాఁ గనరానిభూతముల్
కలఁబడి పోరుసల్పఁ గలకాలమువచ్చు నటంచు నెవ్వరో
పలికిరి మున్న పూర్వపు నిబంధనలం గొనఁగొత్తపద్ధతిన్
దలపడు శత్రు గెల్చుటెటు? ధర్మము కాలముఁ బట్టిమాఱదే. 95

ప్రతా—అవును. రాజులంబట్టి ధర్మము మాఱుచుండును. కాలముంబట్టి రాజు ప్రవ ర్తింపవలయును. ఇట్టి విషమావస్థలం దనష్ఠించుటకుఁ గొన్ని ధర్మసూక్ష్మ ములు పూర్వశాస్త్రములయందే గలవు. మాటవరుసకు- దయయందతిమానవుల

కుండవలసిన సామాన్యధర్మముగదా! అట్లని యుద్ధభూమియం దొకయోధుఁడు తనచేఁజిక్కిన శత్రునియెడ దయఁజూపి విడిచిపెట్టవచ్చునా.

అమర—ఎంతమాత్రము విడిచిపెట్టరాదు. అదియేమి ? బాణభట్టులయో క్రొత్తవార్తలను వినిపింప వచ్చుచున్నట్లున్నది.

బాణ—(ప్రవేశించి)

చ. కటకట! మిత్రమా! ఖలుఁడు కాళ్ళపయింబడె నంచు నేలయ
క్కటికముఁజూపి పోవిడిచితివి? కాలభుజంగము వాఁడు కాటువే
యుట కెదలంచు; ప్రాణముల నోసిన నీరణధర్మ మెంచనే
కుటిలమతిన్ వధించి తరుకొంటివి వింటికరంత మింతయో. 96

అట్టి దుష్టబుద్ధిపట్టునా సనాతనరణధర్మమాలోచింపుట! అయ్యో! చేఁజిక్కిన దేశద్రోహిని విడిచిపెట్టి యెంతగట్టిపొరపాటు చేసితివోయి!

అమర—కవిశిరోమణీ! వార్తలేమి ? ఎవనిఁగూర్చి మీ రట్లువిచారించుచుంటిరి ?

బాణ—అయ్యో! మనజయసింహమహాశయుఁడు. చేతఁజిక్కిన మానసింగును విడిచిపెట్టి మీఁదుమిక్కిలి ఆ దుస్సంగుఁడు చేసిన మాయోపాయముచే నుదయపుర కారాగారమున నిపుడు ప్రాంతకాఁపై యున్నాఁడఁట.

ప్రతా—ఏమీ! జయసింహుఁడేనా ? ఎట్లు ? మోహినియేమైనది ?

బాణ—ఇదిగో! అతఁ డుదయపురమునుండి తన పెంపుడు పారావతముచేఁ బంపిన స్వహస్తలిఖితమగు నీయుత్తరము దిలకించిన యావద్వృత్తాంతము స్పష్టమగును.

ప్రతా—(పుచ్చుకొని చదివి నిట్టూర్పుపుచ్చి) ఆహా! ఇట్టివంచన ముందు పుట్టినవారిలోఁగాని యిఁకముందుఁ బుట్టఁబోవువారిలోఁగాని యుండఁబోదు. సరియే, దైవమున్నాఁడు. కాని మిత్రమా! బాణభట్టారకా! ఇందుఁ దుదిని లిఖింపఁబడిన గుప్తపేటికావృత్తాంతము సాంతముగాఁ జదివి చూడుము. (ఉత్తరమిచ్చును.)

బాణ—(చదివిచూచి) కులవృద్ధగణముల శాసనము మన కతిక్రమింపరానిది. ఆపేటికయం దేదియో యమూల్యవస్తు వుండఁబోలును.

ప్రతా—అమూల్యము కానీ! కాకపోనీ! ఆతనిశాసనమే మనకమూల్యము. కావున మనమిప్పుడే తదీయదేవాలయమునకుఁబోయి యక్కడ నిక్షేపింపఁబడినదను పేటికం దీసి యుదయపురమును సాధింప నేఁడే దాఁడివెడలవలయును. ఇప్పటికి మనవశమైన కమల్ మియుర్ గోగుండా మొదలగు దుర్గములను భద్రముగా

రక్షించుటకుఁ దగినయేర్పాట్లు చేయవలయును. అట్లు చెప్పుచుంటిని. మన రసపుత్రదండనాయకు లందఱు వందమాత్రకుముందు ప్రచండరిపుకాండ ఖండన దోర్దండయుగు చాచండికామాతయందును ఈ నాశాసనముతిక్రమింపమని శపథము చేసి మఱియు జైత్రయాత్రకు బయలుదేఱవలయును.

సీ. స్వామిధర్మ మేరియు గడ్డిమెత్తనగాని
  మృదుతల్పమునఁ బవ్వళింపఁ జనరు;
పుట్టుభోగము నేరెఁ బూరియుంటను గాని
  శ్రేష్ఠహర్మ్యమున వసింపఁ జనరు;
కోటీశుఁడే యాకులవిస్తరినె గాని
  హేమపాత్రను భుజియింపఁ జనరు;
దర్పోద్ధతుండును గ్రిందుగా దువ్వుకొనుగాని
  క్రొవ్వి మీసము నెగదువ్వఁ జనరు;
గీ. పగతులకుఁ బుట్టినిల్లయి మనఁగఁగన్న
తల్లి మేవాడనగరము దగఁబడినఁ
బెట్టుచున్నట్టి శత్రుల పేరణంచి
తిరిగి చిత్తూరుకోట సాధింపవఱకు 97

ఇదే మదీయశాసనము! మనయోధుల కంకణమిదే దెలియఁజేయుము.

(అందఱు నిష్క్రమింపఁ దెఱవ్రాలును.)

శ్రీ

రాజపుత్రతేజఃపుంజము

(రాణాప్రతాపసింగు)

పంచమాంకము.

1. రంగము — ఉదయపురనగరము ముందటి మైదానము.

[ప్రతాపసోదరియగు కమలాబాయి చిత్రకారిణీవేషమునఁ గొన్ని పటములతోడను చిత్రలేఖనసామగ్రితోడను బ్రవేశించును.]

కమలా — పటములమ్మ పటములు! చక్కదనాల పటములు! ముద్దినుసుపటములు! ముద్దుగారుపటములు! * * * * * * *
(తనలో) ప్రస్తుతము కోటలోఁ బ్రవేశించుటకు నాకీవేషమే తగియున్నది. బాణభట్టు నాతోఁజెప్పినమాటలే యిందన్నిచోటుల వినవచ్చుచున్నవి. ఒక్కమోహినినే కాదఁట; జయసింహునిగూడ బంధించి యిందు కొనితెచ్చిరఁట. సరే దుర్గముసమీపించితిఁగదా! ఈవేషమున నిందుఁజొచ్చి నేర్పుమై వచ్చిన పని సాధింపవలయు. (కొంచెము పరికించి) ఆహా! ఇది మాయుదయపురపుఁగోటయేనా, ఆచూపట్టునదియేనా, ఉదయసాగరము! ఇప్పుడు నేనడచుచున్నవేనా చిన్ననాఁడు మే మాటపాటల వినోదించిన ప్రమదావనవాటికలు! అముచ్చటలును మురిపెములును నిప్పుడు కలలైపోయినవిగదా!

సీ. వజ్రిలు సింకీను బాగనచ్చుచున్నదై యు
చ్చోట మాగజ్జెనగూటి పొయ్యి,
అదె మావిక్రీండఁదా నసురుశిథిలమయ్యెఁ
బ్రియమైన మాబొమ్మ పెండ్లి పీన,

ఉన్నవింకను క్షత్త్రియూఁడల సందడము
లీల మేసూఁగిన డోలిక లవె,
జీర్ణింప దింతకుఁ జెఱుపుగట్టున బొమ్మ
కొలువుంప వేసిన కుంజశాల,
చేడెలంగూడి విరిబంతు లాడితి మట
మదమరాళంబులకు నడ ల్నేర్పితి మిట
కాన నగు నేటికేని గను ల్గప్పినట్లు
లాటపాటలు మాఁచిన్ని నాటివెల్ల.

అదిగో! ఆపొగడచెట్టుక్రిందనున్న స్ఫటికశిలావేదికపై నిద్దఱు ముగ్ధియలు మాటలాడుచున్నట్లున్నది. వారే యొకవేళ మోహినీచంద్రికళలై యుందురేమో! ఇఁక నావేషము వినికిరిచేయవలయును. (పైకి) పటములమ్మా! పటములు! చక్కదనాల పటములు! ముద్దినుసు పటములు! ముద్దుగారు పటములు!

ఉ. చిత్రముల న్రచించుదును జీవకళ ల్ప్రచరింతుఁ జిత్రపుం
బత్రములం దపూర్వమగు భావములం బ్రకటించుపట్ల నా
చిత్రము కృత్రిమంబొ నిజజీవిమొ నా భ్రమియింపఁ జేయుఁగన్
చిత్రకళాభిమానలగు చేడెలు నాపనిఁ జూచి మెచ్చఁడీ! 99

(పూర్వోక్తరీతిని మోహినీచంద్రికళలు విశ్రమించి యుందురు.)

చంద్రికళ—రాజపుత్రీ! మోహినీ! ఎప్పుడును విచారమేనా! నలుగురితోఁ గలసి మెలసి కలివిడిగానుండు నీముద్దుమొగము చూచి యానందించు భాగ్యమిఁక మాకుఁ జేకూర్పఁదలఁచుకో లేదఁటమ్మా! ముద్దుగుమ్మా!

చ. కనులకు రాణివాసమఁట కప్పెద వెప్పుడు బాష్పపుందెరన్
వనితరొ దృష్టిపాతునఁట వంచినయానన మెత్త వెప్పుడున్
వినవును బల్కవు న్నుడుల వీనులకుం జవిగానివారమే
మనముననున్న నీవెతలు మాకెఱిఁగించినఁ గొంచెమౌను వే.

కమలా—(దూరమునుండి తనలో) ఆ! అది తప్పక చంద్రికళయే! అభోగపు తొత్తే యిది! ఏదీ కత్తి! దీని కుత్తుకను త్రెంచి తుత్తునియలు చేసినఁగాని నా చిత్తము

స్వస్థపడెను. ఆదినమునఁ నాజీవితకాలములో మఱపురాని కుష్మరోజను ఆదుర్దిన మునఁ నీలోత్తు నన్ను వంచింపుట కెంతయు త్నిచేసినది. అమ్మాయిని పిలుపులే కుండ వాఁగు ఖడ్గముచే దీని నిప్పుడ నఱికివేసి యుందును గాని దీనిమూలమున నింకను గొన్ని రహస్యములు తెలిసికొనవలసియున్నది. మరల నేమో మాట లాడుచున్నది.

చంద్రి—అమ్మచెల్ల! ఉల్లాసముగా నుండరాదఁటే! నీవెంతదిట్టరివే! నీకెంతపట్టుఁ దలయే! పది బది మేమెంతబతిమాలుకొనినను బెదరికదపిన పున్నెమునఁ బోవు! అదియేమి యపురూపమోగాని విరిబోఁడీ! నీపలుకే మాకు బంగారమగు చున్నది! ఉల్లాసముగా నుండవే! తల్లీ! మాకోరిక చెల్లింపవే!

మోహి—నా కుల్లాసమెచ్చటనుండి వచ్చును!

ఉ. పుట్టితి నీయు న్నోకుఁ బొందఁగనీయని ఫాలపట్టికన్
గిట్టనివానికై నడి లిఖించె విరించి సృజించినప్పుడే
బిట్టువిచార మిట్లనుభవించుటె నాపని మీర లూరకే
తిట్టిన నేమిలాభమగు దిట్టినఁ గల్గు మొండికెట్టైనే 101

చంద్రి—అబ్బా! ఎంతనిస్పృహత్వము! బిడ్డా! నీవిచారముపోవు నుపాయము చెప్పెద వినుము.

మోహి—అది మీవలనఁ గాదు.

చంద్రి—మావల్లననఁగా స్త్రీజాతివలన నని నీయుద్దేశము కాఁబోలు. పోనీ! మావల్ల గాకున్న నీకొఱకు వల్లనగువారి కాళ్ళనే పట్టుకొందుములే.

మోహి—అది మనుష్యమాత్రులవలనఁ గాదు.

చంద్రి—ఓహో! అట్లా! ఒకవేళ నీవిచారము మేమే పోఁగొట్టఁగలిగినవో!

మోహి—మీరలు లతిమానుషులు లే!

చంద్రి—ఒప్పుకొందువా?

మోహి—ఓ! తప్పక.

చంద్రి—సరే! ఎప్పుడో యొకప్పుడు; ఇప్పుడన్న నిప్పుడు కాదు సుమా నీదుఃఖము పోఁగొట్టుట మాపని. అదియేమి? జయసింహుఁ డిటువచ్చుచున్నాఁడు! కారా గృహమునుండి యెవరువిడిపించిరి చెపుమా!

మోహి—(వికసితముఖియై) ఎక్కడ? ఏవైపున?

చంద్రి—చూచితివా! ఎంతలో వింతమార్పు నీమొగమునందుఁ గన్పట్టినదో! ఈ నిమేషమున నీస్వాంతమున నిసుమంతయైన వంతయున్నదని యెంతటిబుద్ధిమంతుఁడైనఁ జెప్పఁగలఁడా!

మోహి—సరే! బాగున్నది! మీ రెక్కసక్కెము లాడుట కమ్మఁ జిక్కిన మేఁకను నేనొక్కతె నిక్కడఁ జిక్కితిని. మీకున్నం బలియేమి?

చంద్రి—ఎక్కసక్కెములు కావమ్మా! అదిగో చూడుము. ఎవ్వరో వచ్చుచున్నారు దూరముగా నుండుటచే పోలికపట్టనేరక జయసింహుఁ డనుకొంటిని నామాట బూటకమేమో అటుచూడుము! వారిటే వచ్చుచున్నారు.

[అంత కమలాబాయి ప్రవేశించును.]

కమలా—(తనలో) వీరు తప్పక మోహినీచంద్రికలే. సమీపించి వీరితో నెల్లఁగా స్నేహముచేసెదను. వారిప్పుడు నావైపునకే చూచుచున్నారు. ఇఁక నావేషము వినికిరిచేయవలయును.

మ. కొనరయ్యో! కొనరయ్య సుందరులు! కోకొండ దద్భుతా లద్భుతా
లనుగొన్నంతనె చక్కఁగాఁ గనులకుం గానంబడుం బక్కరిం
చిన మాటాడెడు నట్లు గన్పడెడు చాయాచిత్రముల్ చిత్రము
ల్వ్యాపైకై యొక్కటిమేము కొనుండు డుండుపచ్చి నప్పుడు నట్టిచో.

చంద్రి—ఎవరమ్మా నీవు! ఏమి విక్రయించుచున్నావు?

కమలా—పటములమ్మా! పటములు! ముద్దిసుపటములు! ముద్దుగారుపటములు! నేనొక క్షత్రియపుత్రిని; చిత్రలేఖనము నాయభిమాన విద్య!

చంద్రి—ఇటురమ్మా! కూర్చుండుము! ఏవీ! నీయొద్దనున్న పటములు! మంచి మంచివి తీసి చూపుము. కృష్ణుని బాలక్రీడలు, జలక్రీడలు, రాసక్రీడలు, గోపికావస్త్రాపహరణము, కాళీయమర్దనము.

కమలా—ఉన్నవి. కాని మీబోఁటివారుంపఁదగినవి యంతకన్న మంచివి గలవు.

మోహి—రసపుత్రపౌరుషమును దెలుపు చిత్రఫలకము లేమైన నుంగలవా?

కమలా—లేకేమి? లెక్కలేనన్ని గలవు! చిత్తగింపుఁడు.

సీ. ఉంచుఁడీ దీని సంయుక్త పృథ్వీరాజు
హ్రాణినపై నిరిదండ వైచుపటము,

కనుఁ గిదే పద్మినీకాంత యాగ్నేయపుర
　　స్త్రీలతో నగ్నిఁ జొచ్చిన పటంబు,
ఇదె కనుం డక్బరు నెదిరి వీరాబాయి
　　విభు విడిపించిన వింతపటము,
కానఁ గిదే చేఁగలించని మొగిల వీరకం
　　కణములు మనవారు గొనినపటము
ఎలమి నభిమన్యుకల్పుఁడౌ నేకపుత్రు
మృతినిగనియుఁ బోరు దుర్గావతీపట మిదె,
అదె హమీరుండు, బప్పరాయుం డితండు,
తెలియుఁడీ దీని సాంగరాణా యితండు. 103

చంద్రి—ఆహా! ఎంతచక్కఁగా నున్నవమ్మా యీపటములన్నియు- తరుణీ! ఇవన్నియు నీవు వ్రాసినవేనా?

కమలా—ఆహా! ఇవన్నియు నేనువ్రాసినవే. వలసినచో జనానావారు నావిద్య నిప్పుడె పరీక్షింపవచ్చును.

తే. గీ. ఎలమి నొకమారు చూచిన నెట్టిరూపు
　　మానిసియొ గాని జంతు వేగాని దాని
　　నైనఁ జిత్రింపఁగా నేర్తుఁ గాని యఖిల
　　భావములు కన్పడఁగా నేర్తుఁ బటములందు. 104

చంద్రి—ఏదీ! చూతము! నీశిల్పకళానైపుణ్యము! ఇదిగో! ఈఫలకముపై మారాజపుత్రి చిత్రము లిఖింపుము! ఇందు నీపనితనము చూపింపుము.

కమలా—(పుచ్చుకొని మోహినీపటమును వ్రాసి) చిత్తగింపుఁడు.

చంద్రి—(పుచ్చుకొని పరిశీలించి) హాయి! హాయి! చిత్రలేఖనమున నెంతనేర్పరి వమ్మా నీవు!

తే. గీ. నలువ మొదలి వలచి శ్రీకృతి సృజించి
　　క్షణములోఁ బ్రాణములుఁ బోయు శారదవలె

కలముఁ గుంచెయుఁ గొని యరగడియు మూఁడు
మోహినిని వ్రాసితివి జగన్మోహనముగ. 105

సుందరీ! నీ చిత్రకళాకౌశల్యమెంతయుఁ బ్రశంసనీయము. కాని నాదొక్క కోరిక కలదు. మా రాజకుమారి చిరకాలమునుండి దురంతచింతాకులస్వాంతయై యున్నది. ఆమె చిత్తము రంజింపఁజేయుటకై నీవు వేఱొకరి చిత్తరు విందుఁ బొందుపఱచినంగాని యిది పూర్తి కానేరదు.

కమలా—ఎవరిచిత్తరు విందు హత్తింపనగును?

చంద్రి—ఎఱుఁగుదువుగదా! సామంతాధీశ్వరుండగు జయసింహకుమారుని. ఆతని మారవీరుని యాకారము లేక యీ చిత్తరు వీమె చిత్తము నాకర్షింపఁజాలదు.

మోహి—చాలు! చాలు! అవి నిశ్చయముగా మీ మనస్సులందలి కోరికలు.

కమలా—నొచ్చుకొనకుండమ్మా! హాస్యమాడినంతమాత్రనే యాగ్రహింతురా?

చంద్రి—ఉవిదా! హాస్యముకాదు. మీ రాజకుసింహు నెప్పుడైనఁ జూచి యుంటిరా?

కమలా—చూడకపోవుటేమి? ఆతఁడు రసపుత్రవీరకంఠీరవుఁడగు జయమల్లుని పుత్రుఁడు. మా బంధువర్గములోనివాఁడు. ఇదే చిత్తగింపుఁడు. ఆతని చిత్తరువుగూడ ప్రస్తుతము నాయొద్దనున్నది.

చంద్రి—నాకెప్పుడు నాతనిఁ జూచుభాగ్యము లభింపలేదు. చక్కనివారిలో నెల్ల చక్కనివాఁడనియు, సుకటిమికిఁ బుట్టినిల్లనియుం జెప్పుకొందురు. అయినను చూపుఁడు. చిరపరిచయము గలదగుట మా మోహినియే విమర్శింపఁగలదు.

కమలా—ఇదే తిలకింపుఁడు. ఇదివఱకు చూడకున్నను లోచనపర్వమగు నీచిత్రముం జూచి యభినందింపుఁడు.

చంద్రి—(చూచి యాశ్చర్యముతో) ఆహా! ఎంతచక్కని యందకాఁడు. బ్రహ్మసృష్టిలో నిట్టి సర్వాంగ సౌష్ఠవాకారులున్నారా యనిపించుచున్నది. బిడ్డా! మోహినీ! రావే! చూడవే!

మోహి—(చూచియుఁ జూడనట్లు చూచి చంద్రికళయం దసూయాభావమును సూచించును.)

చంద్రి—ఆహా! ఏమి యీయద్వితీయసౌందర్యము!

శా. ఆకర్ణాంతదృగంతముల్ కనుఁగు కామ్యాసక్తి సూచించు న
స్తోకంబైన విశాలఫాల మెఱిఁగించు న్బుద్ధి సంసిద్ధి దో

ర్వ్యక్రోశంబులయిదుబ్బు పతుమానసమౌత్రంబు తయుందోఁచు సు
శ్లోకాజానుభుజద్వయమే తెలుపు నిచ్చో వీనిశౌర్యోన్నతిన్. 105

బిడ్డా! మోహినీ! రావే! అనుభవింపవే కన్నులు గలిగిన ఫలము.

మోహి—(తనలో) అబ్బా! అపవిత్రచరిత్రుని చిత్రఫలక మీయపాత్రురాలిచేతం జూచుటకు నాకెంతయుఁ గష్టముగానున్నది! ఏమిచేయను!

చంద్రి—బిడ్డా! రావే! ఏమాలోచించుచుంటివి! పోనీ! ఈదివ్యమంగళవిగ్రహ మాతఁడగునో కాఁడో చెప్పనైన చెప్పుము.

కమల—(తనలో) ముద్దుగారు నీనిద్దంపుటందకానిం జూచి యీపడపు విద్దియల లోఁద్ద కెద్దియో దుర్బుద్ధి యంకురించినట్లున్నది. నిజమునకు నేనుఁ బొరపాటే చేసితిని. కాని! ముందుసంగతి యాలోచింపవలయును. ఇదియు నొకమేలుకొఱకే వచ్చినదేమో! కుక్కకాటునకుఁ జెప్పుదెబ్బయనునట్లు మోసమునకు మోసమేగదా ప్రతిక్రియ! ఎట్లయిన జయసింహుని కారాగారవిముక్తుం గావించుట ప్రస్తుతకరణీయము. (సైకి) అమ్మా! ఇది తప్పక జయసింహుని చిత్తరువే. మీకనుమాన మున్నయెడల నాతని మీ రెప్పుడైనఁ జూడఁదటస్థించినచో సగపఱచుకొనవచ్చును.

చంద్రి—ఎప్పుడో యననేల? ఇప్పుడాయనయీకోటలోనే చెఱసాలలోనున్నాఁడు. పోయి చూతముర మ్మా. చిత్రకారిణీ! నీవు మాకోటలో పదిపూఁటలు లాగవలయును జుమా! దయయుంచి నాప్రార్థన చెల్లింపుము. మనము కలిసికొనిన వేళాప్రవేశమే మిదియో నిన్ను వీడ మనసొప్పకున్నది. మోహినీ! నీవును వత్తువేమో రావమ్మా చిత్రపటపరీక్షకు.

మోహి—నేను రాను. వీరపురుషుల నట్టియవస్థలోఁ జూచుట మర్యాదకు విరుద్ధము.

చంద్రి—అబ్బా! ఏమిమర్యాద లెఱింగిన దానవమ్మా నీవు!

కమల—మర్యాదల మాటకుఁ గాదుగాని—

తే. గీ. పంజరమునందు బంధింపఁబడిన క్రూర
సింహమును జూడ వాస్తవస్థితి తెలియునె;
అట్లె చెఱనున్న జయసింహునందు నిపుడు
చిక్కి సగమౌట కలరూపు చిక్కునెట్లు? 106

అందుకుఁ గాఁబోలు నీమందయాన సందేహించుచున్నది.

చంద్రి—ఓ చిత్రకారిణీ ! నీవు మిగుల సమర్థురాల వగుటచే నొకరీతి సుందరికాళ్లకు బంధము వేయుచు నింకొకరీతి నీమె యవినయమును సవరింపఁబ్రయత్నించుచున్నావు. కాని జయసింహుఁ డెంతమాత్రము మీకారాగారవాసముచే చిక్కినవాఁడై యుండఁడు. నిర్బంధ మతఁ డీమోహినికొఱకుఁ గోరితెచ్చుకొనినదే. ఒక వేళ నిదివఱకే యువజనమనోమోహినియగు నీమోహినికిఁ జిక్కినవాఁడైనఁ గావచ్చును.

మోహి—ఔనౌను. అందుచేతనే ! ఈచిత్రఫలకముం దిలకించిన తోడనే నాయొడలు పులకించినది. తొలిజవ్వనంపుఁ బ్రాదుర్భావమంతయు నొక్కపెట్టున గులకరించినది. మంచిచెడ్డల నెంచక యాతనిఁ బలుకరించుటకై యున్నపాటునఁ బరువు లెత్తుచున్నాను.

చంద్రి—చిత్రకారిణీ ! వింటివా ! ఈకొంటెపిల్లతుంటరిమాటలు ! ఇటువంటిమాటలు వినిన లేనివారికైనఁ బుట్టుకొనివచ్చును. అగునా కాదా ?

కమలా—పోనిద్దుగమ్మా ! పసిబిడ్డ ! ఈమెమాట లొకపట్టా ?

చంద్రి—(మోహినికి వినిపించకుండ) పాపము ! పసిబిడ్డ ! పాలుత్రాఁగుచున్నది. ఇటువంటివారే చూచుటకుచుంచులు, చేయునవి పందికొక్కుచేష్టలు ! రమ్ము ! పోదము. (ఇరువురు పోవుచుండఁగా గులా మెదురుపడును.)

గులాం—సలాం ! సెంద్రికళాదేవీగార్కి చోటాసర్కార్ గులాంనోట్టితో సలాంసేసీ హుకుంసేసేది యేమంటే.

చంద్రి—చుప్ (చెప్పవద్దని సైగచేయును.)

గులాం—ఈవు తరాంమే సూసికొండి.

చంద్రి—(ఉత్తరము చూచుకొని) ప్రభువునా రిప్పుడే ప్రమదావనమునకు వచ్చినచో దర్శనము చేసికొందునని చెప్పుము.

కమలా—(తనలో) సరే ! ఈత్రాఁగుఁబోతుగూడ నిక్కడనే యున్నాడా! మోహినీవిషయమై మఱింత కనుగలిగి ప్రవర్తింపవలయును. ఏవెఱవుననైన జయసింహుని విడిపింపఁ బ్రయత్నింపవలయును. ఈభోగపుతొత్తేఁదో యీయుత్తరము మిక్కిలి గోప్యముగా దాఁచుచున్నది. ఒకయుక్తిఁ జేసి దానియందలి సంగతు లెఱింగెదంగాక. (పైకి విచ్చపాటతో) అయ్యో ! సమయమున కొకకాగితపుముక్కయైనఁ జేతఁజిక్కకపోయినదిగదా !

చంద్రి—ఏమీ ? నీకేమి కావలయును ?

కమలా—ఏమియుఁ గాదమ్మా! చిన్న కాగితపుముక్క! నేత్రపర్వమగు దృశ్యమొక్కటి యిక్కడ దృగ్గోచరంబయినది. దానిని జిత్రించుటకొక చిన్న కాగితపుముక్క గావలయును.

చంద్ర—ఇదే గైకొనుము. ఇందు మిక్కిలిఁ గొంచెమే చోటు కలదు. నీపనికిఁ బనికి వచ్చునేమో చూడుము.

కమలా—చాలునమ్మా! ఏమాత్ర మున్ననుఁ జాలును. జ్ఞాపకార్థము దిక్ప్రదర్శనముగా నొకించుక గుర్తించుకొనుట కున్నం జాలును. అది మీయుత్తరము కాఁబోలును ఏమైనరహస్య—

చంద్రి—నీయొద్ద మాకేరహస్యములును లేవు. ఇంక నొకనిమిషములో నామనస్సే నీయొద్దఁ బెట్టఁదలఁచుకొన్నాను. నీయెడ నాకు దాపఱిక మేమిటమ్మా! మనము కలిసి యొకదినమైనఁ గాకున్నను చిరకాలపరిచయులకన్న మిన్నయగు స్నేహము కలిసినది. అది వేళావిశేషమో లేక నీముఖమునందు సహజముగాఁ గన్పించుచున్న ప్రసన్నవశీకరణశక్తుల ప్రభావమో కావలయును.

చ. పసగలమాటలే యొరు నవశ్యము వశ్యము సేయుమాత్రముల్
మిసమిసలాను చూపులె నిమేషములోఁ ధృతిఁ బాపు సాఁపులౌ
మసియనుఁ గుంచెయే విధికి మాయగ సృష్టియొనర్పఁ జాలు, నీ
రసనను వాణియుం గనుల లచ్చియుఁ గేల విరించి మెప్పరే!

అదే జయసింహుఁ డుండు కారాగారము సమీపించినారము. నీకొక పరమరహస్యము చెప్పెదను. నీకడుపునఁ బెట్టుకొని నాకిందులోఁ జేతనగు సాయము చేయుదునని నాచేతఁ జై వేయుము. (చేయిజాఁచును.)

కమలా—మావంశీయుల నోటిమాటయే ప్రమాణము. తెలియనియంశములో ముందుగా మాటయిచ్చి యొట్టుఁ బెట్టుకొనఁజాల.

చంద్రి—అయిన నిన్ను నేనెట్లు విశ్వసింపఁగలను?

కమలా—విశ్వసింపకున్నఁ బోనిండు. నాతో నట్టిసంగతులే చెప్పకుఁడు. మీకేమి బందెయా బలవంతమా!

చంద్రి—సుందరీ! క్షమింపుము. నాకడుపులోని యోచన యిది. (చెవిలో నేమియో చెప్పి) ఇందులో నీసహాయ మపేక్షించి యుంటిని.

కమలా—సరియే! ప్రయత్నింతము. కాని నేను చెప్పినట్లు మీరు వినవలయును. మీకోటు

లోని పరివారము కొద్దిదినములు నాచెప్పు చేతలలో మెలంగునట్లు సర్వదుం బాలాయగు హుకుమొకటి నాకు దయచేయింపవలయును. * * మఱచితి మఱియొక్క మనవియున్నది. అగత్యమైనయెడల మనపనిలో సహాయము చేయుటకు త్రికాలవేదులగు పెద్దలు మాగురువుగా రొకరున్నారు. పనిపడినప్పుడు వారినొక్కపరి యిచ్చటకు రప్పించుటకు నాకనుజ్ఞ దయచేయింపవలయును. నావి హిరణ్యాక్షవరము లనుకొందురేమో మున్ముందు నాసంగతి మీకే తెలియఁగలదు.

చంద్రి—నీవేమిచెప్పిన నదిచేయుటకు సిద్ధముగా నున్నదాన. అగ్నిలో దిగుమన్న దిగియెద. నీటిలో నుఱుకుమన్న నుఱికెద. ఎట్లో కార్యముమాత్రము సాధింపవలయును. చూచితివా! ప్రస్తుత మీయుదయపురపుఁగోట నావశమై యున్నది. నేను నీవశమై యున్నదాన.

కమలా—సరియే శక్తివంచనలేకుండఁ బ్రయత్నింతము. మీరు ముఁదునడువుఁడు. (తనలో) అబ్బా! ఈపడుపుటింతి కడుపులో నెంత తలకుమించిన యోచన కలదు. కాని! దీనికిఁ దగినప్రాయశ్చిత్తము చేయింపకున్న నేను కమలనే కాను. ఈతార్పుగత్తె నాఁడు నన్నువంచింపఁ దననేర్పు చూపినదిగదా! నేఁడు దీనిని వంచింప నానేర్పు చూపించెద.

(ఇరువురు నిష్క్రమింతురు.)

మోహి—(వ్యాకులచిత్తముతో నుద్యానవనమునందలి యొక వేదికపై విశ్రమించి) హా! పరోపకారపరా! స్వార్థత్యాగశీలా! జయసింహకుమారా! మందభాగ్యురాలనగు మన్నిమిత్తమున నీ వెంతటి విపత్తులకుఁ బాత్రుఁడవగుచున్నావు! అక్కటా! నాదెంతపాపిష్ఠిజన్మము. స్వకామ్యసంతుష్టికై నీయట్టి లోకమానోత్కృష్టచరిత్రులఁ గష్టములంగూర్చి దేశమునకుఁ గలసిరాని మహారిష్టములను దెచ్చిపెట్టుచున్నదాన. ఏయుపాయము చేతనైన నాయీదురదృష్టపు జన్మముం ముదముట్టించిన లోకమునకు మేలుచేసినదాన నగుదును.

(నిష్క్రమింపఁ దొరకొనును.)

రంగము—రత్నపురకోట.

[ప్రతాపుఁడును బంధుమిత్రులును ఉచితాసనములపై విశ్రమించి కార్యాలోచన సేయుచుందురు.]

పృథ్వి—మిత్రమా ! ఇం దాశ్చర్యమేమున్నది ! ఖద్యోతకాంతివలె పాపమప్పటప్పట తాత్కాలికానందముం గూర్చుచుండినను తుట్టతుదకు దానిఫలముఁ గట్టికుడుపక మానదు.

చ. పొలుపఱి యెవ్వరెల్లఁ జెడిపోయిన నేమి! స్వకీయకార్యముల్
సులువుగ నైనఁ జాలు ననుచుం బలుకొంపలు గూల్చువాఁడు; వ
ర్ధిలఁగలఁడే! కృతం బెఱుఁగు దేవుఁడు లేఁడె యొకండు; నూఱుగో
వులఁ జెడదిన్న రాపులుఁగు బ్రుంగదె తా నొక గాలివానకున్.

బాణ—అభిమానహీనుండగు, ఆత్మగౌరవశూన్యుండగు నగు నామానసింహున కీదెబ్బతోఁ బూర్తిగా శృంగభంగమై యుండనోపు.

అమర—స్వకార్యసిద్ధికై నిరంతరదుర్వ్యాపారపరాయణులగు నట్టివారి కిట్టిశృంగభంగముల వలన బుద్ధిరాదు. శిరశ్ఛేదమే వారికి బుద్ధిచెప్పుమార్గము. ఇంతకు వాని కిప్పుడైన శృంగభంగ మేపాటిది ?

బాణ—ఇంకేమి గావలయును! కమలామానభంగ- (నాలుకఁ గఱచుకొని) నాటి కుష్రోజు ముచ్చట యట్లు పరిణమించెనుగదా ! నేఁడు కుస్రూకు రాజ్యమిప్పించవలయునను ప్రయత్న మిట్లయ్యెనుగదా ! అన్నట్లు చెప్పమఱచితి. కుస్రూయిప్పుడు మతిచెడి మానసింగు కనుపడిన నఱికివేయుదునని యుఱికిపడుచున్నాఁడఁట.

ప్రతా—కారణము ?

బాణ—తనసోదరి నర్పించునపుడు మానసింహునకు నక్బరునకు రహస్యపు టొడంబడిక యొండు జరిగియుండెనఁట.

ప్రతా—అది యేమైయుండునో ?

బాణ—తనభాగినేయునకే భవిష్యద్భారతరాజ్య మిప్పించవలయునని.

పృథ్వి—ఆమరతుమీఁదనే యోధాబాయి యక్బరుం బెండ్లియాడుట కంగీకరించెనని వదంతి.

బాణ—ఇప్పుడక్బరు తనయనంతరము సలీమునకు రాజ్యమిచ్చివేయుటకు నిశ్చయించుటచే నామె యాశ లడుగంటినవిగదా! అందుచే నామె విషము తిని మరణించినది. తనతల్లిచావునకు మేనమామయే కారకుఁడని మానసింగుపై కుమారు పగఁబట్టియున్నాఁడు. సలీమున కీసు స్వతంత్రమెట్లో తెలసినదఁట. ప్రస్తుతము విజయలక్ష్మి తనయెడ పెడమొగము పెట్టుటచేఁ దాను పాదుషా దయ కెక్కుడ దూరస్థుఁడగునోయని వేదేవతలకు మ్రొక్కుచున్నాఁడు. అంత కన్నఁగానక బ్రతికిన మానసింగున కింతకన్న శృంగభంగ మే ముండును.

ప్రతా—సరియే! ఇవియన్నియు మనకనుకూలములే. కాని యింతతో ప్రతాపుఁడు సంతుష్టిపొందఁ జాలఁడు.

గీ. ఉదయపురమును సాధించి పిదప మాన
సింగు సాగరజీని నశింపఁ జేసి
తురక పురుగును చిత్తూరు త్రొక్కకుండఁ
జేసిపంగాస సుఖనిద్రఁ జెందుటొప్పు! 109

పృథ్వీ—ప్రభుచంద్రమా! తమరిక నట్టి చిత్తాందోళన మానవసరములేదు. అట్టికాలము సమీపించియే యున్నది. సాగరజీ మానసింగులును సలీమును ప్రస్తుత ముదయపురముననే యున్నారు.

అమర—అయ్యలారా! నాకొక యాలోచన పొడకట్టుచున్నది. మానసింహుఁ డిపుడు స్వబలంబులతో మనరాజ్యములో నున్నాఁడుగదా! ఇయ్యెడను మనదళంబులఁ గొన్నిటివాని రాజ్యముపై కంపిన—

చ. మన మిపుడే రహస్యముగ మార్గమునం జయపూరుకోటలం
గొన మనసేనలం బనిచి కోల్తల సేసిన మేని మానసిం
గునకును బుద్ధివచ్చు కలకొ్రవ్వడఁగున్ బలమూను నుక్కు కా
టునకును జెప్పుదెబ్బనుఃటుల్ సరిపోవును చావుచేఁతకున్.

బాణ—దేవా! చిన్నవాఁడైనను చిరంజీవి చెప్పిన యాలోచన కనుజ్ఞానిమ్ము. దేవర యనుజ్ఞ—

ప్రతా—అనుజ్ఞ కభ్యంతరమేమి? చిరంజీవి రహతూరుదళంబులతో జయపురదండయాత్రకు నేఁడే బయలువెడలవలయును. పృథ్వీరాయలు నిజవాహినీసమూహముతో నిందే నిలిచి రత్నపూరుదుర్గము రక్షించుచుండవలయును. కవిశిరోమణి

యుం మేమును శిశోదీయాబలంబులతో స్వయముగా నుదయపురదండయాత్ర నడపింతుము. రేపుదయమే ప్రయాణము. ఈమా ఉదయపురదుర్గము సాధించి కాని తిరిగి రాఁ దలఁచుకొనలేను.

పృథ్వి—రాణావారు సిద్ధసంకల్పు లయ్యెదరుగాక.

బాణ—ఆర్యా! పృథ్వీరాయా! అనుమానమేల? అప్పుడే మన కుదయపురము స్వాధీనమైనట్లే యెంచుకొనుఁడు.

మ. కదియ న్నచ్చిన శత్రులన్వటికి తద్గాత్రక్షణాసృఙ్మషీ
పదునౌ నూశరలేఖినీస్రజముతోఁ వ్రాయించి పంపింతు వీ
కిదె యాహ్వానపుఁ బత్రికల్ తొంగరండీ, పృథ్వీరాయా! జయా
స్పదుఁడైనట్టి ప్రతాపసింహుని జయస్తంభప్రతిష్ఠం గనన్.

పృథ్వి—తప్పక వచ్చెదము ద్విజకులసార్వభౌములగు మీమాట యోటగునా?

[తెరలో వందిమాగధులు.]

చ. ఉదయధరాధరంబున మయూఖసహస్రముతోడ నా యుదుం
డుదితుఁడు గాక మున్నె రిపుయోధతమోహరణం బొనర్చుచూ
యుదయపురీనుఁ డీతఁడు జయోద్ధతుఁడైన ప్రతాపసింహుఁ డీ
యదనున మేలుకొం డనికి నంపుఁడు వేఁ దెలుపుం డుదంతముల్.

ప్రతా—అదే! హజారమున వందిమాగధులు బలముల మేలుకొలిపి దండయాత్రకుఁ బ్రయాణసుహూర్త మాసన్నమైనదని తెలుపుచున్నారు. ఇఁక లెండు. సిద్ధము కండు.

అందఱు—(లేచి) మహాప్రసాదము. (అందఱు నిష్క్రమింపఁ దెరజాఱును.)

రంగము—ఉదయపురపుఁగోటలోని యంతఃపురము.

గులాము—(హజారమునఁ బ్రవేశించి) అల్లా మాకీమంచిహద్రుష్టమ్ వ్రాసినార్. ఎన్ని తంటాల్ వచ్చినా మాదిమాటా మీద్కెక్కింది. మాచోటాసర్కార్ సలీమ్. పాదిషా అయిపోతార్. ఢిల్లీతక్తపర్ వుంటాన్. అప్డూ మాకీ దేఖ్నానికి రెండూ కాదు. రెండులచ్చల్ రెండుకోటుల్ నేత్రాల్ వుండాలి. పేర్కెపాదిషాసలీం

అసలీక్ సామనే గులాం. ఎన్ని వున్నా క్యాఫాయిదా ? నాకీ యింకా పూరా అదృష్టమ్ పట్టించీలేదు. దిల్ పర్ ఏక్ బిచార్ సైతాన్కే మాఫక్ సంపాకీంటూ వుంటూంది. చంద్రకళా మాకీ హాదృష్టంసే బీబీహైతో బహూత్ అచ్ఛా! ఎంతహాదృష్టం. ఎంత యానందం, ఎంత డాబూ, ఎంత డంబం, ఎంతనీమూ, ఎంతజామూ, ఎంతగోటూ, ఎంతనీటూ ఆ! ఇదే చంద్రిక శాయిడ్కే ఆలోచన్ సేస్తూ సోఫాపర్ వుంది. ఇడ్డావుండి ఏమియేమీ ఆలోచన్ సేస్తూవుంది ఖాన్కే మేఝుంటామె. (పొంచి వినుచుండును.)

చంద్రి—(వ్యాకులచిత్తముతో) ఆహా! సంప్రాప్తయౌవనయగు పువ్వుబోణి కభీష్టవరసమాగమునకు మించినయానందమును, అనిష్టపూరుషసంధాన సమావేశ గోష్ఠులకు మించిన కష్టములును ప్రపంచమున నుండవుగదా ? అబ్బా! ఎంతకష్టమెంతకష్టము. అందుదానికన్న నధమాధముండగు నీసాగరజీని కట్టుకొని నేను కాఁపురము చేయవలయునా !

చ. మగటిమి నిండుసున్న యభిమానవిహీనుఁడు మానసింగు దా
బిగువునఁ బిల్చిపెట్టినదె బిచ్చము వీనికి రూప మున్ననో
పగలు కనంగ రాత్రి కల నచ్చు నిరక్షరకుక్షి సాగ్రజీ
ని గలిసి కాఁపురంబు వలెనే మెలిగింపగ నాతచేనే. 113

ఇటువంటిదియేగదా యింతబ్రతుకు బ్రతికి యింటిముందఱఁ జచ్చుట ! ఛీ ! ఛీ ! ఆసాగరజీ పేరెత్తిననే నా కొడలు మండుచుండును. నే నానీచు నెంతమాత్ర మంగీకరింపఁజాల. ఆవల మానసింగునకే కోపముగానీ; అక్బరే యాగ్రహింపనీ ! వారెవ్వరునుగారే వానితోఁ గాఁపురము చేయువారలు. కాన నిఁక కామదేవుఁడేయాన! జయసింగునే వరించుదాన.

తే. గీ. కూడ జయసింహునే జతఁగూడవలయు
లేనిచో బ్రహ్మచర్యంబె పూనవలయు
పుంబుపుండ్లెన్ని తిన్నను ఫలముగలదె;
తియ్యమామిడి పండొకండుఁ దినినఁజాలు! 114

గులాం—(తనలో) అచ్ఛారే! ఈ సెంద్రిలంజా కడుపులో యెంతఘుట్టియాలోచన్ వుందిరా! ఇడ్డూ దీని దొంగతనం భయల్పెట్టీయేస్తామ్ అని బయంసెప్తె మాకీ మంచిలాభంవస్తావీ! ఆ! ఇంకాయేదో యేవో అంటూవుంది.

చంద్రి—హా! జగన్మోహనమూర్తీ! జయసింహకుమారా! కందర్పసుందరాకారా! మారా! నాకొక్కమాఱు నీకౌఁగిలి దయచేయరాదా! ఇదేచేతులుచాపుకొని నిన్ను దిమిపట్టుకొనుటకై యెదురుతెన్నులు చూచుచుంటినే. ఆ! వచ్చితివా! రమ్ము రమ్ము! రయమున్న నీకౌఁగిలియిమ్ము. (అని చేతులుచాఁచి పరిభ్రమించు చుండఁగా గులాము చేతులసందునుండి దూరి ముద్దుపెట్టుకొనఁ బోవును.)

చంద్రి—(దూరముగా నేగి) ఛీ! ఛీ! దూరా! ఎవ్వఁడవురానీవు!

గులాం—మేము యెవర్ నీకీమాలుమ్నహీ! చోటాసర్కార్ సలింకే ఖానీగ్ వజీర్ గులామ్ మసూర్ద్! మాలుమ్హై! ఆవ్! ఆవ్! ఆలింగన్ దేవ్.

చంద్రి—ఓరోరి తాగ్రుబోఁతా నీకింత తలపొగరేలరా! కనులు నెత్తికెక్కినవా! మానసింహునితోఁ జెప్పి నీగుడ్లూడఁబెఱికింపకున్న నే చంద్రికళనేకాను.

గులాం—మేరబాత్ సునో సెంద్రికళా! గుస్సా అయిపోతే క్యాఫాయిదా? ఒకాక్కముద్దూ మాకిదేవ్. పర్వానహీ. ఇద్దా యెవరూలేరూ! ఎవరీకీ సెప్పేది లేదు.

చంద్రి—ఓరీ! దున్నపోఁతా! నీకు ముద్దుకావలయునా?

పాట—ఏకతాళము-సంభాషణ.

చంద్ర—దురితమతీ! త్వరితగతిం దొలఁగురా! నీవిప్పుడే॥ త్వరితగతిం దొలఁగురా! గుఱ్ఱితుగలిగి మెలఁగురా! తలపొగరా! వలపుటెగుప! తలకుమించి కరువుఱెత్తఁ దగురా! తెగురా నీతల॥ దురిత॥

గులాం—వగలాఁడీ! తెగనీల్గకె! పొగరుమా టలాడకే! పొగరుమా టలాడకే! వగలుమిగులఁ జూపకే! మగవాలవె! తెగనీల్గె దు। మగఁడొకఁడెటు వెలయాలికి। మాఁడలిడినవాఁడె మగఁడు॥ వగలా॥

చంద్ర—జ్ఞానహీన! ఇంకనీ। హీనబుద్ధిమానవా! హీనబుద్ధిమానవా! యింతకన్నుగానవా! మానవాధమా! యిదెల్లమానసింగునొద్దఁ దెలిపి। మన్నుగానింతునీకు॥ దురితమతీ॥

గులాం—తోత్తా! ఆమానసింగు గుత్తచేసెనే నను! గుత్తచేసి

నాఁడఁటే ! పుస్తెఁగట్టినాఁడఁటే ! చిత్తిని నీయెత్తులన్ని చిత్తం
బున కెక్కనేమి ! చేయించెదనో చూఁడుము ॥ వగలా ॥

చంద్రి—ఛీ ! ఛీ ! అర్ధరాత్రమున రాణివాసమునఁ బ్రవేశించి మానభంగము చేయ యత్నింతువా ?

గులాం—క్యా ! క్యా ! సానీదాన్కి రాణీవాసం. మానాభంగం. ఎంతవింతసమాచార్ ! ఆవ్ ! ఆవ్ ! జాస్తీగడ్‌బిడ్ సేస్తే నీవింతదాకా సేస్తూవున్న ద్రోహం దురాలోచన్ అంతా మానసింగ్కి సెప్పేయేసి నీప్రాణం తీయించియేస్తామ్. దగాఖోర్ జయసింగ్కి పట్టకాయెగిసి పోడాన్కినీకీ వుద్దేశం. కంచెనీనాలా ! సాగర్జీకి దగాసేసి మానసింగ్ కట్లో వట్టీమొయ్యడాన్కి తల్చివున్నావ్ హుండా. హుండా. నీగుట్టూబట్టాబయల్ సేస్తామ్.

చంద్రి—(తనలో) అయ్యో ! ఈదుష్టుఁడు నాదుస్తంత్రమంతయు వినియున్నాఁడు. వీని నింక బ్రతుకనిచ్చిన నాకొంపతీయును. (పైకి) ఓరీ ! త్రాగుఁబోఁతా ! లేనిపోనిమాటలాడు నీనోటి కిదేబుద్ధిచెప్పెదఁ జూడుము. (కొట్టఁబోవును.)

గులాం—(తిరిగి కొట్టఁబోయి) రా ! రా ! ఆడదాన్కి నవం ఒం మాకీలేకపోయిందిలేదు. (ఇరువురు కలఁబడి యల్లరిచేయుచుండఁగా చిత్రకారిణీ వేషమునన్న కమలాబాయి ప్రవేశించును.)

కమలా—అర్ధరాత్రమున నంతఃపురములో నీయల్లరియేమి ? (ప్రవేశించి చంద్రికళతో) ఏమమ్మా నీకేమిమతిపోయినదా ! ఆగులామతో చేయి చేసికొందువేల ? ఒకవేళ వాఁడు మతితప్పి తప్పుడ మాటలాడినను వానిని సమాధానముచేయుట నీపని. హుజూరునౌఖరులతో విరోధపడిన చాల ప్రమాదమని యెఱుఁగవా !

చంద్రి—ఎంతకనియోర్తునమ్మా వీనిత్రాగుఁబోఁతునడకలు ! చెప్పుకొనుటకు సిగ్గు ! నేను వానినిఁ బెండ్లిచేసికొనవలెనఁట ! వింటివా వీనిచేటుకాలము !

కమలా—సరే ! నేను వీనిని సమాధానముచేయుదును. ఇంతలో నీవు లోనికేగి (రహస్యముగా) మోహినిదుస్తులు, వస్తువులు ఏమైన నున్న సంగ్రహింపుము. వానితో మనకిప్పుడు తప్పనిపనియొకటి యున్నది.

చంద్రి—సరే ! ఇదెంతపని ! అలాగుననే చేసెదంగాని పోయినపని యేమైనది ? కాయా పండా ?

కమలా—హుష్. ఇప్పుడామాటలెందుకు ? ముందు నేఁ జెప్పినపని చేసికొనిరమ్మా.

చంద్రి—ఇదే ! ఉన్నపాటున. (పోవును.)

కమలా—గులాం! ఇటురా. ఇప్పుడు మీయిద్దఱికి జరుగుచున్న ప్రసంగమంతయు నే వింటిని. నీవు నన్నెప్పుడు చూచియుండలేదు. పాదుషా కార్యముమీఁదనే వేగుఁ గనవచ్చితిని. ముందుముందు నాసంగతి నీకుఁ దెలియఁగలదు. ఈ భోగపుఁదొత్తు నీతో నిప్పుడింత బెట్టుచేసినదిగదా! నేఁజెప్పునట్లు వింటివా యీ రాత్రియే యిది తనంతవచ్చి నిన్ను బతిమాలుకొనునట్లు చేసెదను.

గులాం—అంతకన్నా మాకీయింకా యేమిహాదృష్టం పట్నాలా! తల్లీ ఆలాసేస్తే మీరుసెప్పినట్టూ యింటామ్. మీపాదంకొట్టి ప్రమాణంసేస్తామ్. (కాలుపై చేయివేయఁబోవును.)

కమలా—(దూరముగాఁ దొలఁగి) అల్లరచేయక మెల్లఁగా మాట్లాడు. ఇవే జయసింహుఁ డుండు చెఱసాలతాళములు. వీనింగొని యిప్పుడే నీవచ్చటికిఁ బోయి నీదుస్తులు వానికిచ్చి వానిదుస్తులు నీవు ధరించి జయసింగువలె నటించుచు నందుండి వానిచే నాకీ తాళములు మగుడ పంపించవలయును. చంద్రికళ వచ్చి యెంతబతిమాలినను నీవు పెదవి కదుపరాదు.

గులాం—అమ్మా! ఇదీబడేతమాషా! జయసింగ్ మాదీబాత్ యింటార్?

కమలా—భయములేదు! నేనంతయు నిదివఱకే యేర్పాటుచేసితిని. జయసింగును మనపక్షమునకు విడదీసియుంటిని. లేకున్న నాకీతాళము లెట్లువచ్చును! ఏమో యిందులో నీకుపకారము చేయవలయునని యాలోచించితిని. గులాపు బుద్ధియగుట నీవనుమానించుచున్నావు.

గులాం—నై! నై! తల్లీ! మీరూసెప్పినట్టూ సేస్తామ్. దేవ్. దేవ్. (అని తాళములు పుచ్చుకొనును.)

కమలా—ఇదిగో! మఱియొకమాట. అచ్చటి పారావారనుమానింపకుండ జయసింగునకు చోటాసర్కార్ వద్దనుండి యుత్తరము గొంపోవుచున్నానని చెప్పుము. లేదా వేఱొకమిష చెప్పుము.

గులాం—అచ్ఛా! అచ్ఛా! అంతా బడేహుషార్సే సేస్తామ్ (పోవును.) (చంద్రికళ మోహినిదుస్తులతోడను నగలతోడను బ్రవేశించును.)

చంద్రి—ఏఁడీ గులామ్? ఆపిశాచము వదలిపోయినదా?

కమలా—పోకయట్లేయుండునా! నచ్చఁజెప్పువారిలో నున్నది.

చంద్రి—చిత్రకారిణీ! ఏమైనను నీమొగమునందు వశీకరణమహాత్మ్యమొకటి యున్నదమ్మా లేకున్న నెట్టివారైనను నీకు లోఁబడిపోనేల? ఏమయ్యెను. అతఁడంగీకరించెనా?

కమలా—నేఁజెప్పుటయు నంగీకరింపకుండుటయునా! కాని మఱొక్క మాట. అతనిని కారాగృహప్రాకారము దాఁటించువఱకు నీవు మోహినీబాయివలెనే నటింప వలయును. ఆతఁ డొకవేళ మాటాడకున్నను నీవవమానింపఁగూడదు. ఆతఁ డనుమానముచేఁ దురకవానివలె నటించును. నీవుమాత్రము పొఱపడకుమా! జాగ్రత్త! మోహినివలె నీవు నటించుటలోనున్నది.

చంద్రి—మోహినివలె నటించుటకేమిలే! ఆమె యాకారము నాకెచ్చటనుండి వచ్చును?

కమలా—ఇదిగో! చూచుచుండుము. నిమిషములో నిన్ను మోహినింజేయలేకున్న నావిద్యయేల? రమ్ము! నాముందుకూర్చుండుము. నిన్ను మోహినిగా మార్చెదను. తలలు మార్చుటలో నిన్నును రూపము మార్చుటలో నన్నును మించిన వారు లేరు. నిన్నెందుకు తెచ్చుకొంటినను కొంటివి పీవస్తువులు. (చంద్రికళ తన ముందు కూర్చుండ కమలాబాయి మోహినీబాయివస్తువు లామెకు శృంగారించు చుండును.)

చంద్రి—చిత్రకారిణీ! ఆమోహిని కింత యసమానబుద్ధియేల! నాటినుండియు నామె వైఖరి చూచుచుంటివికదా!

తే. గీ. ఏను జయసింహుఁ డనఁగఁ జిట్లించు మోము,
కోర నే వానిఁ గన కనుల్ కుట్టుకొనును
తాళిఁ గట్టిన మగ డోటు? తనకతండు
మోహినికి నింత యసమానబుద్ధియేల? 115

కమలా—అది స్త్రీలకండఱకు నైజము. క్రొత్తగా నన్నడిగెదవేల? ఏకఫలాపేక్ష-ఇదియె టింగియేకదా నిను మోహినివలె ముస్తీబుచేయుచుంటిని. ఇప్పుడద్దము చూచుకొమ్ము.

చ. అలకల నుంగరాలవళు లట్టులు ఫాలము మీఁది యంచునన్
మెలికలు చట్టితిం బొమలు నీటుగ నెత్తితిమై గులాబిరే
కుల కలపమ్ము నద్ది తిడిగో తిలకమ్మును గొప్పఁబెట్టితిఁ
పాలతిరో నిల్వుటద్దమదె! మోహినివో మఱికావొ చూడఁకో.

చంద్రి—(నిల్వుటద్దము నొద్దకుఁబోయి తనక్రొత్తముస్తీబు చూచుకొని) ఆహా! ఎంత నేర్పరివమ్మా నీవు! నాయీక్రొత్తరూపు నాకే వఱలు గొలుపుచున్నది. నా

కన్నులు నన్నే భ్రమింపజేయుచున్నవి ! ఇఁక నా జయసింహుని చక్కఁగొను టొక లెక్కయా !

తే. గీ. నెలత! శిల్పకళ న్నీవు నేర్పుఁ జూపి
చిటికెలోన నన్ను మోహినిం జేసితిఁగద!
వలపుబిడ్డల నాకున్న పొలుపుఁ దెలిపి
చేరి జయసింహు మోహినిం జేయ లేనె!. 117

కమలా—ఓ ? తప్పక చేయఁగలవు ! మోహినికిఁ బలె చీరకట్టు నీకింకను నేర్పవలసి యున్నది. పోదుమురమ్ము.

(ఇరువురు లోనికిఁ బోఁగా దెరజారును.)

రంగము—అంతఃపురము.

[మోహినీబాయి యొకమంచముపై పవళించియుండును.]

మోహి—(తనలో) ఆహా ! నాదెంత యదృష్టజాతకము ! ఈ యదృష్ట మొక్కనన్నే కాదు నా గాలిసోఁకినవారినెల్ల చుట్టిముట్టి కొట్టుచున్నది.

ఉ. తల్లియుఁ దండ్రియు న్విడువఁ దాతయె త్రాతయు నేతయౌచు న
న్నెల్ల విధంబులం బెనిచె; నేమిసుఖించె నతండు! దుఃఖపుం
వెల్లి మునుంగు నన్ను మసిపెట్ట జయమల్లు సుతుం డితండు నా
వల్ల భుజించె నేమి! చెఱపాలొకదా! బ్రతుకేల నా కిఁకన్. 118

కావున దురంతములగు చింతలకాకరమై, ప్రపంచమునకు భరమై, మేలుచేయవచ్చిన వారికెల్ల మహోపద్రవకరమై, కరము నసహ్యాకరమైన యీ కళేబరము నీధరాతలము నుండి యెంతత్వరితముగాఁ దొలంగించిన లోకమున కంత మేలుచేసినదాననగుదును. ఓ పంచభూతములారా ! మీకొక్క చిన్నవిన్నపము. అనాయాసముగాఁ బంచత్వము నొందు వర మొక్కటిమాత్రము నాకనుగ్రహింపుఁడు. సద్వినియోగము చేయుమని నాకు మీరనుగ్రహించిన మీమీగుణములను శక్తులను క్రమ్మఱ గ్రహింపుఁడు. నావశము చేసిన మీమీసొత్తుల నిదివఱ కెట్టి దుర్వినియోగము చేసి యుండలేను. ఎఱుంగక చేసిన దోసంగు లున్న మన్నింపుఁడు. ముక్తి ననుగ్రహింపుఁడు.

మ. పుడమీ! నీయొడి సుంతచోటిడుచుఁ గొంపోరావె నన్వేగ, సూ
ర్యుడ! వేఁజేతుల వేసి వేలుపుర నీఱుంజేయ లేవే నను౯,
పిడుగో భూతమొ పంపి నన్నడుపలేవే నీవు నాకాశమా!
కడలీ! నీకు నసహ్యమా? కరువలీ! కానైతినే నీకును౯. 119

తల్లీ! భూదేవీ! నీవత్యంతశాంతమూర్తివని చెప్పుకొందురే! నన్ను నీకడుపులోఁ బెట్టుకొని నాకడగండ్ల నడఁగింపరాదా! ఓసూర్యభగవానుఁడా? కర్మసాక్షివగు నీకన్నుఁగప్పి నేనేమిపాపకర్మములు చేసియుందును! కన్నెను విపన్నను. ఏప్రాణము నేపాపము నెఱుంగను. నన్ను లోఁగొనరాదా! నిఖిలలోకపావన జీవనప్రియుండవగు నోజీవనదేవా! వరుణా! నిరంతర కరుణాతరంగితాంతఃకరణా! ఎట్టియపాత్రులనైన స్పర్శమాత్రినే పవిత్రీభూతులంజేయఁ గంకణము ధరించిన ఘనులలో నెల్లఘనుండవుగదా నీవు! నామనః పంకేరుహమును మిక్కిలి బింకముగా నంకించుకొనియున్న యీవ్యాకుల పంకంబు నింకించి నిష్కళంకంబుగాఁ జేయనేరవా! వాయుదేవా! నీవు వ్యాపింపలేని తావేలేదే! అధికారపిశాచావేశ పరవశులైన యీనరపశులకంటఁ బడకుండ నన్నెందేనిఁ గొంపోరాదా! ఎందుకు మీరందఱు సందేహించెదరు! మీలో నొక్కరికైన నేనక్కఱకు రానిదాననైతినా!

[అంత సలీమ్ ప్రవేశించును.]

సలీం—(తనలో) అచ్ఛా! అచ్ఛా! మంచిహవకాశం సిక్కింది. ఎహీవఖత్ మే చెమక్సే మొలాఖత్ సొసాయింపుసెయ్యాల! కేవలం మెహర్బానీ కామండా, గుస్సాచేయకుండా, అకల్ సూప్ సేసి, అనురాగం కాప్ సేసి గుల్ సబ్ పూల్మే మహామిక్కుమఖీ కైసా పానంసేసినట్టూ బెట్టూసేసీ సెయ్యకుండా, ప్రియం సూపీ సూపకుండా, భయం సెప్పీ సెప్పకుండా, నయం, భయం, దయా, హాయల్, డాబూ, దర్పంసూపీ స్వాధీనం సేసోక్వాల. (మోహినిని సమీపించి పైకి) మేరేప్యారీ! మోహినీ! జహర్మోహినీ! ఢిల్లీపాదిషానీకీ డౌలత్ కీ జోహార్ సెప్తావున్నారు.

మోహి—(ఉలికిపడి స్తబ్ధయై యూరకుండును.)

సలీం— శలూక్కైనై. పలూక్కైనై. టక్కర్‌వాలా టెక్కూ సేస్తూవుంది. మోహినీ మేరేప్యారీ! దేరీక్యా! జల్దీ మాకీ పానీకరో! నీకీ మంచీమంచీ జవాహిరీ నజర్ తెచ్చినామ్.

మోహి—(సలీమును జూచి తనలో) అక్కటా! తలఁచుకొన్నంతయుం జరిగినది యిఁక నాకు దిక్కేమి ?

సలీం—ఆ ! ఆ ! మాకేసీ సూస్తావుంది. తోడాతోఁడా మాసంగీతకం వజాస్తాం.

పాట—ఏకతాళం.

మేరేప్రియప్యారీ ! మనునికటారీ ! ॥ ఏరీ ! నీసరీ మెవ్వారీ జహాఁన్మే లేరూగదేసుందరీ ॥ మొహమెత్తి మాకీచూడు । ముద్దిచ్చి మాటలాడు । మొహమాట మిఁకనేల । మోహినీ రోహినీ । జోహార్ కంబుకంధరీ ॥ మేరే॥

మోహినీ ! మొహమాటంవానిపద్దాతీసిరేయేసి మాకీ మంచిమాటా సెప్పు. ఢిల్లీకిపట్కా యెల్లి నీదీశరీరం దరోబస్తు జరీఆగ్రాపాలామలామా సేస్తామ్. కాళ్ళకీ, సేతులీక్కా, గల్లాకీ, సెవులీక్కా పక్కారకం రతన్ సమ్మాతాపటుం సేస్తాం. ఏదీ ! ఏదీ! హమ్ కా ముద్దూమాకీయిస్తే జా స్తీబాత్ క్యా ఢిల్లీసామసామానీహ స్తం నీవేసామ్ పకష్ సేసి మం చీగౌరవమ్ సేస్తావే. నైతో జులుంసే బలాత్కారం సేస్తావే.

మోహి—హా! భక్తజనకల్పవల్లీ, సతీమతల్లీ! తల్లీ నాకిఁక నేమిదిక్కు!

శా. తల్లీ! పల్లము చేతఁ జిక్కితిఁ బ్రమాదంబేమి వాటిల్లునో
తల్లిందండ్రియు నెవ్వ రెుండెఱుఁగ నేతప్పాప్పులం జేయ నా
పుల్లే రెవ్వరుఁ బ్రోవ నార్తజనబంధూ! సత్కృపాసింధు! నీ
పిల్లం గాళ్ళను జుట్టుకొంటి నిదె దేవీ! యేమి గావింతువో!. 120

సలీం—క్యా! క్యా! ఎంత నిదానం సేస్తావున్నా సవాల్కా. ఠీక్ సమాధానం మాని రోదన్ సేస్తావ్ ? నీకిగౌరవం బేగౌరవమ్ మాలుమ్‌నహీ. రాజారాజ్ మేము ఖుద్దునవచ్చి ప్రార్థియంపద్దావుంటే కిమ్మర్ మన్నా సోఫాపర్ యెక్కి బెఠ్నా సేస్తావ్. ఏదీ ! మంకీ తోడాజాగా సెయ్యి. (సోఫామీఁదఁ గూర్చుండును.)

మోహి—(చప్పునలేచి దూరముగాఁ జని)

కవిరాజవిరాజితము.

తొలఁగుర! యెవ్వరుతోలిరి నిన్నిట! దూరముగాఁ జను దుష్టమతీ!
తలపొగరా! కలుద్రావితివా! మతిదప్పిన పేలెదు తప్పునుడుల్ !

నిలువకు మియ్యోడ! నీచెలియెవ్వరో నీచపుబుద్ధులు నేరిపి నీ
దెలియక పంపె నదే చనుమార్గము! నిల్చితివా మరణింతువురా!
ధూర్తా! లేచి దూరముగాఁ బొమ్ము! లేనిచో నీకుఁ దగినశిక్షఁ జేయింతును.

సలీం—హాయిరే హాయి! మంచిమాటా సెప్పినావ్. మాకీశిచ్చా సేస్తావ్ కాదూ! హమేషా మేమూ నీదిశిచ్చాలో వుండిపోడానికే మాకీసంకల్పం. (మతింత దగ్గఱగావచ్చి)

పాట—ఆదితాళము.

నికాకరో సుందరీ! ఋకాయింపు నకోనకో ॥ నికా॥
రకారకం రత్నసరక్ । ముకామల్ ముస్తిఖు నజర్
జోకాయించి పట్టుతామ్ । పకాపకా నవ్వీమాకి ॥ నికా ॥
చారుఘోంషా గాడిమేషి । కారు నీకి రోజురోజూ
దేరిక్యా మోహిని । తేరిమూంకు సిగ్గు ఏకు ॥ నికా ॥

(మీఁదికివచ్చి ముద్దుపెట్టుకొనఁబోవును.)

మోహి—(తనలో) త్రాగినవానికిఁ దగవేమి? ఇఁక వీనితో సాహసమువలన ఫలము లేదు. (పైకి) ఓరీ! ధూర్తా! ఎంతచెప్పినను బుద్ధిలేదేమిరా!

చ. తగదని యెంతచెప్పినను ద్రాఁగుడు బుద్ధులు మాన వేర! ధూ
ర్తగుణ! తొలంగిపోఁగదరా! తెగవైతును బోవకున్న నా
మగురుసితాసి నీకుఁబమె తుండెమొగిం దెగి వింతబంతి మా
డ్కి గిఱగిఱన్ శిరంబెగిరి తెరిన్ చదలాం జెయువేసు మొంటిపై.

(గుప్తఖడ్గము నొఱనుండితీసి మీఁదికి వచ్చును.)

సలీం—(వెనుకకుఁ దగ్గి) అబ్బో! అబ్బో! బడేఫైల్మాన్‌వాలావుంది. అరే! గులాం. అరే! సిద్దిరాం! జల్దీఆవ్ దీని కాలూ సెయ్యీకట్టియేసి మా మహాల్కి పట్కారా! అక్డాపేన్కి తగినబుద్ధి సెప్తామ్. (అని పోవును.)

మోహి—ఈత్రాగుఁబోఁతు తన పరివారముండోడుతేర నరిగినాఁడు. అసలే గోవాశ్కృదు మొనఁగాడు ఆమీఁద త్రాగినాఁడు. అధికారముగలవాఁడు. నేనో సంప్రాప్తయౌవననగు నాఁడుదానను. దీనను. సహాయహీనను. సమయమున కాజయసింహుఁడు చెఱసాలం బడిపోయెను. ప్రతాపునియుదంతములు తెలియ

వాయెను. తండ్రికభిమానములేదాయెను. అర్ధరాత్రము. శత్రుమధ్యము. గత్యంతరములేదు. మానరక్షణకు ప్రాణపరిత్యాగముకన్న వేఱొండు వెఱవులేదు.

జయ—(గులాంవేషమునఁ బైకివచ్చి) ఇదే ! మోహిని కలకదేటి యేమో యాలోచించుచున్నది. కనుపడకుండ నిచ్చట నుండియే యీమెప్రయత్న మేమియో కనుఁగొందుంగాక. (పొంచి వినుచుండును.)

మోహి—(కత్తిమొన తనవంకఁద్రిప్పి) ఓ నాగుప్త ఖడ్గమా !

చ. అదనునఁబ్రోవ బ్రాణసఖవై ధృతి నిల్పఁగ నంగరక్షవై
మదరిపులం వధింపఁదగు మారణమాత్రమవై సదా నను
న్వదలకయుంటి వోటినెడఁ బాయక నేఁడిటు తప్పి వచ్చె, నా
హృదయముఁజీల్చి మానరము నిల్పుమిఁకన్ సెలవిమ్ము ఖడ్గమా!

(అని కత్తిఁగొని గుండెపైఁ బొడుచుకొనసిద్ధురాలై) ఇఁక నొక్క సంగతి మఱచిపోయితిని. ఓ సింహవిక్రమా ! జయసింహకుమారా !

చ. మొలకువతో ననుంగనిన మేలునకు న్మఱుమే లొసర్పగాఁ
దెలియక నీకు నప్పవడితిం జయ! ఈభవమిట్టులౌట; రాఁ
గల భవమందు నేని కలకాలము నీమృదుపాదపద్మముల్
గొలిచి ఋణంబుఁ దీర్చుకొనఁ గోరెద నిప్పటికిన్ క్షమింపుమీ.

సరే ! ఇఁక నన్ని యావశ్యకములుఁ దీఱినవి. ఓ యసిపుత్రికా ! నీవే యీమంతభాగ్యురాలికి శాశ్వతానంద సంధానకారిణివి. (అని గుండెపై పొడుచుకొనుచుండును.)

(గులామ్దుస్తులు ధరించియున్న జయసింహుఁడు చప్పునవచ్చి చేయిపట్టుకొని)

జయ—మోహినీ ! సాహసముమాను. సాహసముమాను.

మోహి—అయ్యో ! చెడితినిగదా ! ఇఁకనేమిగతి ?

భుజంగ. దురాచార! దుష్టాత్మ దూరంబుగాఁ బో
వరా! లేనిచో నీదుప్రాణంబుఁగొందున్.

జయ— వరారోహ! ఘోరంబు వారింపుమా నే
తురుష్కుండఁగాన్ రాట్సుతుండన్ హితుండన్. 125

సుందరీ ! భయపడకు! నేజయసింహుఁడ (గులామువేషము దీసివైచి నిజరూపమును జూపును.)

మోహి—(చప్పున కత్తిపాఱవైచి కేలోడ్చి) మిత్రరత్నమా! క్షమ్యాస్మి! క్షమ్యాస్మి! ప్రాణమిత్రమా! గర్భశత్రులందైనఁ దలంపరాని మహాపరాధము నేను మీ యెడలఁ గావించితిని. అట్టి మహాపాతకిని, అట్టి మిత్రద్రోహిని నగు నా మొగము మగుడ మీ రేల చూడవచ్చితిరి?

జయ—సుందరీ! పాపము నీవేమి జేసితివి? ఇప్పుడు మనకువచ్చిన ప్రమాదమేమియు లేదు. నీచిత్తము స్వస్థపఱచుకొమ్ము.

మోహి—ప్రమాదమేలేదా, బ్రతికితి. మిత్రరత్నమా! శత్రుమధ్యముననున్న మనకుఁ బ్రమాదము లేదందురెందుచేత? పరిపంథికుంభికుంభస్థల విదారణ దారుణ నఖాగ్రంబగు కొదమసింగపుంగొదమ విధివశమునఁ బంజరమున బంధింపఁబడియె. దురాచారదవానలంబు నల్దట్టులఁ జుట్టుముట్టి ఱెక్కలురాక నడుమఁబడి యున్న దిక్కుమాలిన కపోతపోతంబును గాల్చివేయుచున్నది. ఇంతకు మించిన ప్రమాద మింక నేమున్నది!

జయ—సుందరీ! శాంతింపుము. మనమిప్పుడు ప్రమాదతరంగిణిందరించి దరిదగ్గితిమి.

మోహి—అసహాయశూరులగు మీరు సమీపించినంతనె ప్రమాదములన్నియు దూరములగునన్న మాట నిక్కువమే కాని—

జయ—కాని నాకింకను బంధవిమోచనము కాలేదని కాఁబోలు నీయర్థోక్తి.

మోహి—అదియైనది. ఇంక నాసంబంధమగు బంధమిదియొకటున్నది కదా.

జయ—ఎన్నఁడు నే నీబంధవిమోచనము మాత్రము వాంఛింపను.

మోహి—బంగారుదైనను సంకెల సంకెలయే. మనలోమాట- మీరిట్టిగులాము వేషమూననేల? అదియేమి? తిరిగి యావేషమే వేయుచున్నారు వద్దు. వద్దు. (గులాము దుస్తులు తీసికొనఁబోవును.)

జయ—ఈవేషమే యీబంధమోక్షమునకు గురూపదేశము. స్త్రీవిద్యోపాసన. ఉండనిమ్ము. ఇంకను దీనితోఁ బనియున్నది. (వారించును.)

మోహి—ఆస్త్రీ యెవ్వరు? చంద్రకళయా?

జయ—కాదు. చంద్రకళకు మారణదేవతయగు చిత్రకారిణి.

మోహి—ఆచిత్రకారిణి యెవ్వరో ఆమెచరిత్రము కడువిచిత్రము.

జయ—మన బంధువర్గములోనిదే. మనకు సహాయముచేయుటకే వచ్చినది. వివరములు ముందు ముందుఁ దెలియఁగలవు.

మోహి—నే నట్లే యూహించితిని. మనవారింక నెందెవరున్నారు?

(తెరలో)

ఉ. శత్రులు కోటలోఁ దిరుగసాగిరి వేగుఁ గనంగఁ బెక్కు-తో
కృత్రిమరూపముల్గొనుచు నీకుఁ గుమారిదిగఁ గోటలో హుటుకుం
పత్రికలేక యేరి వికువంజన దాపుఁడి రాఁకపోఁకలన్
చిత్రగతి న్వ్యపక్షతతి చేయు పనుల్గనుఁగ్గొ చూపుఁడీ! 126

జయ—వినుచుంటివా! దుర్గరక్షకుల హెచ్చరిక. ఉండుముండుము. మఱియేదో విన వచ్చుచున్నది.

(తెరలో) ఓ దుర్గరక్షకులారా! భద్రము! భద్రము!

ఉ. కందక మందు నీరు మధికంబుగ నింపుఁడీ; కీల్ఫిరంగులన్
మందుఘటింపుఁడీ! రిపులమార్గములం గన కోటగోపురా
లందగు దూరదర్శినుల లక్ష్యముమర్పుఁ డదే ప్రతాంసి
గిందలకేగుదెంచెనఁట' యీనవబెబ్బులికై పడి న్వశిన్. 127

జయ—సుందరీ! ఇఁక తడవుమసలుటకు నాకు వీలులేదు. శత్రువుల యుత్తరువుల వినుచుంటివిగదా! మున్ముందు నీరిమందుగుండు సామాను నాశముచేసినఁగాని మనకు సాధ్యులుకారు. ఏమి? రిచ్చపాటును పరధ్యానమును నీమోమునందుఁ గన్పట్టుచున్నవి!

మోహి—ఏమియులేదు. నిశ్శబ్దముగానున్న యీయర్ధరాత్రమునందల్లదే యుదయపురము పుట్టినిల్లుగాఁగలయొక వానకోయిలకూఁత వినవచ్చినది.

జయ—ఆచాతక మేమనుచున్నది?

మోహి—జీవనాతురయగు నాపక్షిజాత మేమనఁగలదు! కుహూకుహూమనియో కహూ కహూమనియో.

జయ—పాప మాశాభంగమైనది కాఁబోలు. ఏజాతియైననేమి? బాధ సహింపరానిది గదా!

మోహి—నిజమే.

చ. కడు వడగాడ్పుచే నుడులు గాసిల వేసరి వానచిన్కు-కై
బడలి తపించు చాతకము పండెఁడపంబిఁక వర్షబిందువో

వడఁగలిరో లభింపు నని వచ్చినమేఘుని గాంచిపొంగఁగా
పిడుగుపడెఁగదా యెటుల బిట్టువగన్నది మిట్టిపెట్టెడున్. 128

జయ—సుందరీ ! ఎందుకీయన్యాపదేశములు ! నిరంతరము యుద్ధమే జీవనముగాఁగల మాయట్టివారి పుట్టువెల్లపుడు నిట్టియాశాభంగములనే కలిగించుచుండును.

చ. పొడుపొడు! లెమ్ము లెమ్మదిగొ పోయెను బోయెనరాతిసేన! వె
న్బడు! నిలు! తగ్గు! మొగ్గరముఁ బన్నుము నావిననౌను శాంతి యె
క్కడ? పడవాలుపుట్టుగడెగండము, పోటరివంగడంబు న
న్బడమితి నీకుఁ జెప్పవలె నో చెలిరో పొలి సేయఁ బోకడల్. 129

ఏమిచేయను నావంటివానిజన్మము వ్యర్థము ! నిరర్థకము !

మోహి—అట్లనుట ధర్మమా ! నేనంత తెలివిమాలినదాననా !

ఉ. స్వార్థపరత్వమన్నది రవంతయులేక సతంబు దేశసే
వార్థము గడ్డిపోచవలె నర్థము బ్రాణము ధారవోయుటన్
సార్థకజన్మ మాతనది, స్వర్గము యోధుని రాచబాట, హా
వ్యర్థమటంచుఁ బల్కఁ సరియా! మరియాదలు నేనెఱుంగనా!

(మఱలఁ దెరలో)

ఉ. వచ్చెఁ బ్రతాపసింగు నిజవాహినితోడ నదేయుదేపురిన్
జొచ్చెడు రేపొమాపొ! యిటు సోమరులై నిదురింతురేల? ఓ
బిచ్చపుజోదులార! రణభీరులు మీరలు రాజపుత్రులే
చిచ్చఱ నేప్రతాపములు? చేతులనున్నవి విండ్లు? గాజులా? 130

మోహి—ఇదియేమి ? ఈహెచ్చరికతీరు! అశ్రుతపూర్వముగా నున్నదే!

జయ—ఇది వేఱు! మనరాణకవి ప్రయోగించిన భేదనోపాయమను శతఘ్ని. ఇఁక నొక్కఁగడెయైన తడయరాదు. నాకు సెలవిమ్ము.

మోహి—చిత్తము. పునర్దర్శనభాగ్యమెప్పుడు ?

జయ—ఎట్లు చెప్పనగు ? పోవునది యుద్ధభూమిగదా !

ఉ. ఆయువు గల్గె నేని సమరావనిలో రిపులన్వధించి నీ
కై యొలపింగొన స్వజయగర్వముతో జనుదెంతు రేపె లే

దా యఁ సీమ కీతనువు నర్పణ చేసి దివంబుఁ జేరి నీ
కై యట వేచియుండెద లతాంగిరొ! యచ్చపుబ్రహ్మచారినై.

మోహి—భగవదనుగ్రహము వలన మనకు శుభమే చేకూరుఁగాక.

జయ—మోహినీ! ఇదే కత్తి! దీనిని బ్రార్థించి నీయాశీర్వచనము నాకు దయచేయుము.

మోహి—(పుచ్చుకొని ముద్దుపెట్టుకొని ఓశస్త్రరాజమా!

శా. మేలుం గెల్పు ఘటింప నేర్తువని మన్మిత్రుం డెద న్నమ్మి ని
న్గేలంబూనుచు సంగరోర్వినుఱుకన్ నేఁ (డే) చె నేలోటు దో
ర్లీలామగ్న మనస్కుఁడై తిరుగు దో లేకుండఁగాఁ జేసి యీ
యాలంబంమున గెల్పుమాకు దయసేయంజూడుమా శస్త్రమా.

జయ—(మోహిని దీవించి కత్తియీయఁగాఁ బుచ్చుకొని నిష్క్రమించును.)

తెర జాఱును.

శ్రీ

రాజపుత్ర తేజఃపుంజము

(రాణా ప్రతాప్ సింగు)

షష్ఠాంకము.

రంగము — ఉదయపురపుకోట-విష్కంభము

[వ్యాకులచిత్తముతో సాగరజీ ప్రవేశించును.]

సాగ — (ప్రవేశించి తనలో) ఆహా! ఎంతబుద్ధిమాలినవాఁడనైతిని. ఆ కులభ్రష్టు మానసింగు నాకేమో శాశ్వతబ్రహ్మపట్టముఁ గట్టునను పుట్టెడాసతో పట్టరానివారి కాళ్ళను పట్టి, చేయరానిహీనకార్యములను చేసి, పడరానికడగండ్లంబడి తుట్టతుదకుఁ గడుపునఁబుట్టిన ముద్దుపట్టి మానధనము సహితము కులహీనుల కమ్మ చూపితి. దేశద్రోహిని, భ్రాతృద్రోహిని, ఆద్రోహముల ఫలమే నన్నిన్నిగతుల కట్టికుడిపింపుచున్నది. నిన్నటిరాత్రి మూఁడవజామున నామానసింగు సలీమును వెంటఁబెట్టుకొని బ్రతుకుజీవుఁడాయని యేదోవేసమునఁ గోటదాఁటి తనదేశమునకుఁ బాఱిపోయెనని కొందఱనుచున్నారు. మఱికొంద ఱిందేయేమూలనో తలదాఁచుకొనియున్నాఁడందురు. నేనిక్కడ కార్చిచ్చునడుమ మిడుతవలె శత్రుమధ్యమునఁ జిక్కియుంటిని. మా సేనలన్నియు భీభత్సములయ్యె. ఇప్పట్టున శరణాగతరక్షకుండగు మాయన్న ప్రతాపునిపాదములు పట్టుకొనుటకన్న వేఱొండుగతిలేదు. అదిగో! ఛాణకవి యెవ్వరినో బంధించి యిటుఁ దీసికొని వచ్చుచున్నాఁడు. వానికిఁ గనుపడకుండ నీమూలనక్కి యిప్పటికిఁ బదుకుఁ దక్కించుకొనియెద.

[అంత బాణకవి మోహినీ జయసింహుల వేషములనున్న చంద్రికళను, గులామును గొలుసులతోఁ గట్టి తోడ్కొనివచ్చుచుఁ బ్రవేశించును.]

బాణ — (ప్రవేశించి) వంచకీ వంచకులారా! మీ రీవేషములు వేయుటకుఁగల కారణ మేమో యున్నదున్నట్లు చెప్పుఁడు. లేకున్న మిమ్మిక్కడనే నఱికివేసెదను.

గులా — మహారాజ్! ఈ సానీదానిమీది మోహం మాకీయింత ద్రోహం తెచ్చింది. టక్కర్‌వాలా సితారికారిణీ నాకొంపాతీసింది. ఈవేషం యేయించింది. తక్సీర్‌మాఫ్ మహారాజ్. మాకీ యిడ్సిపెడ్తే మీ కాళీధూళీ కూసాఁ కన్పడ్ కుంరా ఘాలిలో యెగిరిపోతామ్. యిడ్సిపెట్టు మహారాజ్ యిడ్సిపెట్టు.

బాణ — సరే! నిన్ను విడిచిపెట్టుటనుగురించి వెనుకనుండి యాలోచింతును. నీవు నాతోఁ జెప్పినదంతయు నిజమే కదా! ఓ చంద్రికళా! నీవీవేషము వేయుటకు హేతువేమి?

చంద్రి — నే నేమియు నిప్పుడు చెప్పఁదలఁచుకొనలేను.

బాణ — సరే! రాణావారి యెదుట నిగ్రహింపఁబడునప్పుడు చెప్పుదువుగానిలే. రండు. రాణావారి సముఖమునకు రండు. (తీసికొనిపోవుచుండును.)

(తెరలో జయసింహుఁడు డంకామ్రోయించి)

శా. రండీ! మూఁతులమీసముల్ గలుగుశూరాగ్రణ్యులిందున్న దో
ర్దండప్రౌఢిమ మాంప్రతాపుని ధ్వజస్తంభం బుచేపూని కో
టుం డంకాపయి దెబ్బఁగొట్టి యిదె నాటంబోవుచున్నా నెదు
ర్కొండీ! యాపఁగరండి ధీరులగు వీరుల్ వీరమున్నట్టిచో. 132

(జయసింహుఁడు గులామువేషమున పయికివచ్చి) ఓ సాగరమానసింహ ప్రభృతులారా! శూరాగ్రణ్యా సలీం రాకుమారా! మీ రెవ్వరు నెదుటఁ బడ రేల? (నైపథ్యమునే తిరిగి చదివి)

ఇదియేమి? మానసింగుప్రభృతులు మాయమైపోయినారా!

సీ. వృద్ధుఁడౌ రాణనుల్లు వివశుఁడై పడియుండ
వీ డరికట్టిన బింకమూచి
గుణములప్రోవు మోహినిశీలరాజంబుఁ
బోఁద్రోల నెంచిన పూనికాపి

చచ్చితి మిఁకఁ జాలు సంగరంబని భటుల్
కొనయూర్పుగాడ్పు ముక్కులనె పీల్చఁ
తనమాటనమ్మి కీర్తిని దొలఁగితిమని
విలపించుచుండఁ బృథ్వీవరాళి
తోడిమిత్రుల దుఃఖాబ్ధిఁ ద్రోసివైచి
యెందుఁజనె మానసింగు గన్పించఁడిపుడు
భైరవీమాతకిడె వాని బలియొనర్చి
దేశసంకట మింతతోఁ దీసివైతు. 133

బాణ—ఇంకను మానసింగెక్కడ? జయసింహా! అదియేమియావేషము!

జయ—ఎవరది! బాణకవిశిరోమణియా! సుస్వాగతము. ఏమంటిరి? మానసింగేమయ్యెనో చెప్పఁడు. నావేషము మాటకేమి?

బాణ—ఏమయ్యెను? నిన్నటిరాత్రి మూడవజాముననే సలీంరాజకుమారునితో మాయమయ్యెను. ఇప్పటికి కోటలోఁ జిక్కిన ద్రోహులు వీరెయవురే. (గులాము చంద్రకళలను జూపును.)

జయ—వీరెవ్వరు? వేషధారులవలె నున్నారు?

బాణ—వీరును నీవలె వేషధారులే. వీరివృత్తాంతము వెనుకనుండి చెప్పెదను. రాణావారిదర్శనమునకుఁ బోవుదము రమ్ము.

జయ—సరే! అదియెవ్వ రామూల నెవ్వఁడో నక్కవలె నక్కి నిక్కి చూచుచున్నాఁడు.

సాగరజీ—(అంత పైకివచ్చి చేతులుజోడించుకొని)

చ. శరణుమహాత్ములార! ననుసాకుఁడి సోదరుపాదరేణువుల్
శిరమునఁదాల్చి కొల్తునిఁకఁ జేసితి మీయెడ నెన్నియో మహా
దురితములన్ దురంతమగు ద్రోహములం గణియింపకండి; సో
దరునకుఁదెల్పి నన్నుఁ దమదాసునిగాఁ గొనునట్లు చూడుఁడీ!

బాణ—ఇదియేమి! సాగ్రిజీమహారాణావారా! పరివారమెచ్చట? దిక్కుమాలి యిక్కడ నక్కి నక్కి వెక్కి వెక్కి దొంగయేడ్పు నేడ్చుచున్నారు! రండు.

ఈబంగారుగొల్సుల మీ రంగారు ముంగేలు సింగారింపనిండు. రాణావారిముంగల నన్ని సంగతులు మనవి చేసికొందురుగాని దయచేయుఁడు.

జయ—కవిశిరోమణీ! శరణార్థియగు నీతని నిప్పుడేల యెత్తిపొడిచెదరు! రాణావారి యెదుట కిట్టులే మనతోడ రానిండు.

బాణ—కుమారా! కానున్న మామగారు గదాయని గౌరవముచూపుచున్నావా? నీయీప్సితమే కానిమ్ము.

[అంత చాటుచు జాంఘికుఁ డొకఁడు ప్రవేశించును.]

చ. నతులుగ్రహింపఁగన్ బసదనంబులు గైకొనఁగ స్పృహాకృతుల్
నుతులు గొనంగ రండు స్వజనుల్ రిపుజైత్రుఁడు మాప్రతాపభూ
పతి దయచేయు నిప్పుడు సభాస్థలికిన్ విజయశ్రిమోద స
త్కృతుల స్వయంబుగా నొసఁగ, కీర్తిరమంగొనఁ బంటకాఁటిదే.

బాణ—జయసింహకుమారా! రమ్ము రమ్ము! నేఁడు నీకు విజయపారితోషికమ్ములు కుప్పలు కుప్పలు. రాణావారిప్రకటన వినియుంటివిగదా! రయమ్మునఁ బోదము రమ్ము.

(అందఱు నిష్క్రమింపఁగాఁ దెరజాఱును)

రంగము—ఉదయపురపుకోట.

[ప్రతాపసింహుఁడు, అమరసింహుఁడు, పృథ్వీరాజు ఉచితాసనములపయి విశ్రమించియుందురు.]

ప్రతా—ఆర్యా! పృథ్వీరాయా! జయసింహుఁడు శ్లాఘ్యుఁడే.

చ. రవి తనత్రోవదప్పిన ధరాతలముం దివి రెండు నేకమై
నవసిన నగ్ని చల్లఁబడినన్ శశి దుల్లిన నీప్రతాపభూ
ధవుని యమోఘశాసనము తప్పదు, వాదమదేల దేశవి
ప్లవకరులౌ కృతఘ్నజనపక్షమునం బృథివీతలేశ్వరా! 134

పృథ్వీ—దేవా! నాదొక్క మనవికలదు. చిత్తగింపవలయు.

మ. జయసింహుం బిలిపించి యాతని సమక్షంబందె ద్రోహాస్వభా
వయథార్థాంశములెల్లఁ దెల్పి మును తద్వాఙ్మాలమాలించి త

ద్దయు తత్పక్షము వారి సాక్ష్యము సమాధానంబును జిత్తగిం
చి యటో యిట్లో యొనర్పఁ డాపయిభవచ్చిత్తంబు తద్భాగ్యముల్.

ప్రతా—సరే! మీరుచెప్పునది సమంజసమే గాని ఏడీ! ఆజయసింహుఁ డిప్పు డెక్కడనున్నాడు?

అమర—ఎక్కడనున్నాడు! నిన్న నే మానసింహాదులతోఁ గలిసి ఢిల్లీకి పాఱిపోయి యుండును. కాని నిన్న నా రాజద్రోహియగు జయసింహుఁడు మోహినీ ప్రేరితుండయి సలీము మానసింగులఁ గోట దాఁటించుటయు, ఎదిరింపఁజనిన నాపయి డీకొనుటయుఁ గొంచెము దూరములోనుండి తమ కన్నులతోనే చూచుచున్న మామయ్యగారు పృథ్వీరాయలుకూడ నిట్లనుట నా కత్యద్భుతముగ నున్నది. సమయమున కాతురుష్కయోధు లిరువురు బాసటగాకున్న నీసాటి మాపాట్లేమయియుండి యుండునో.

పృథ్వీ—అవును మోహినీజయసింహుల రూపముననున్న యిరువురు మనుష్యులట్లు చేయుట నేనుచూచియున్నాను. కాని చిరంజీవి యూహించినట్లు వారుతప్పించుకొని పాఱిపోలేదు. బాణకవి వారిని పట్టుకొనినాఁడు.

ప్రతా—అయిన సంతోషమే. కాని కవిశిరోమణి యేలొకో వారినింక నిందుఁ దోడ్తేలేదు.

పృథ్వీ—నేఁటిదర్బారునకుఁ దోడ్కొనివచ్చునేమో.

ప్రతా—సరియే వారువచ్చినవెనుకనే విమర్శింతము. కాని మఱచితి. నిన్నటియుద్ధములో చిరంజీవికిఁ దమంతన బాసటయై ప్రాణావసరసమయమునఁ దోడ్పడిన యోధానుయోధు లాతురుష్కవీరు లిరువురు నింకను యుద్ధపారితోషికములంది యుండలేదు. వారిప్పుడెందున్నారో?

పృథ్వీ—అభ్యంతర మందిరమున. సెలవైనఁ బ్రవేశపెట్టుదును.

ప్రతా—మంచిది. సత్వరముగ.

పృథ్వీ—(నిష్క్రమించును.)

[బాణకవి జయసింహ సాగరజీలతోడను మోహినీ జయసింహులరూపములనున్న గులాము చంద్రికశీలతోడను ప్రవేశించును]

బాణ—(హజారముననుండియే) మిత్రమా! జయసింహ! ఈతొందరలో నత్యంతావసర కార్యమే పరాకుచెందితిని. రత్నపురీరణమల్లుని శాసనప్రాకారము నేఁడు తెరపింపఁదగు గుప్తపేటిక మనసాంకేతికస్థలమున విడిచివచ్చితిని.

జయ—సరే! నేఁబోయి దానిని కొనివచ్చెదను.

బాణ—ఉన్నపాటున రావలయును.

జయ—(నిష్క్రమింపఁగా తక్కినవారు రాజసముఖమునకు వత్తురు).

ప్రతా—కవిశిరోమణీ! స్వాగతము. సమయమునకే విచ్చేసితిరి. ఈతఁడెవ్వరు? సాగరికయా?

బాణ—మునుపటి తమ్ముఁడు కాఁడు. పశ్చాత్తాపతప్తుఁడగు సోదరుఁడు.

ప్రతా—కవిశిరోమణీ! ఈతనివక్షమున మీరేదో చెప్పఁదలఁచుకొని నట్లున్నది. ఆ సంగతి వెనుకనుండి యాలోచింతము. ముందు మోహినీజయసింహులను మాయెదుర నిలుపుఁడు.

బాణ—(అట్లుచేసి సాగరికను తీసికొనిపోవును.)

ప్రతా—కవిశిరోమణీ! ఆనియుక్తస్థలమున నిలిపి మీరు రయమున రావలయు. ఈ విచారణయందు మీ సాక్ష్యమే ముఖ్యము.

[పృథ్వీరాజు తురష్కయోధుల వేషములనున్న కమలాకుమారులతో ప్రవేశించును]

ప్రతా—(లేచి నిలఁబడి చేతులుపట్టుకొని.)

ఉ. రంకమదాపుత్రికస్వుటు తురుష్కులు మీరు మాన్య నమస్కృతుల్
గొంకు, మదీయసందియనకుండగు భాసటయై స్వకీయ దో
ర్దండ బలంబునప్పుడటు ప్రాణములిచ్చిరి, మీరు మేలు నె
న్నండును మఱ్వఁజాలము ఋణంబును దీర్పఁగఁజాలమేమియున్.

ఉభయు—దేవరవారి ప్రాణముతోడిదే లోకమను భృత్యవర్గములోని వారము. మాకింత ప్రత్యుత్థానమేల?

అమర—విజాతివారైన నట్లుండవలెగదా యభిమానము.

కమలా—కుమారా! భగవంతుని దృష్టికన్ని జాతులులేవు. రెండేజాతులు. స్త్రీజాతి పురుషజాతి. అయినను మేము మీకు విజాతివారమనుచున్నారు గనుక నిప్పటికి మీచిత్తమువచ్చినట్లే భావింపుఁడు.

పృథ్వీ—ఏమి కీరమాటల సందర్భము. ఆనిపించెడియు వీరివేషభాషలు నాకు సంశయాస్పదములుగానే యున్నవి.

క. వేసములుచూడ పురుషుల
వేసము లేగాని మీఁది పెదవుల పై లే

మీసములుగాని పురుషా
భ్యాసంబులుగాని కానఁబడ వదియేమో. 136

ప్రతా—పృథ్వీరాయా! మీరుచెప్పినట్లు ముందీమోహినీజయసింహులపై మోపఁబడి ననేరము విచారింతము. మనమిత్రు లుభయులు నిందు ప్రాడ్వివాకులుగా నుండఁ బ్రార్థితులు.

ఉభ—(ఒండొరుల మోములు చూచుకొనుచుందురు.)

ప్రతా—మిత్రరత్నములారా! సందేహింతురేల?

కమలా—మాకేసందేహమును లేదు. నేరస్థు లంగీకరింపవలయునుగదా!

ప్రతా—(మోహినీ జయసింహరూపులతో) మీకిష్టమేనా?

గులాం—అచ్ఛా! అచ్ఛా!

ఉభ—సరే! అంగీకరించితిమి. ద్రోహస్వభావము వినిపింపఁదగు.

ప్రతా—వీరు దేశవిరోధులగు సలీం మానసింగులను కోటదాఁటించి రాజద్రోహమను నేరముచేసిరి. అంతతోఁగాక నిరోధించిన యువరాజును జంపనుంకించి రాజ హత్యోద్యమమను గొప్ప నేరమును చేసిరి.

ఉభయు—చిత్రము. (దోషులతో) ఈనేరములను మీరుచేసినారా?

గులాం—చేసిందీనహీఁసర్కార్. మేముచేసింది అంతా ధర్మం. ద్రోహంకాదు. నేరంకాదు.

అమర—ఇదేమిజయసింహా! తురకల నాశ్రయించినంతనే తురకభాషయబ్బెనటెనా! క్రమముగా మాటలాడుము.

కమలా—వానియిచ్ఛవచ్చినట్లు మాటాడనిండు. వానిభాషతో మనకుఁ బనిలేదు. (చంద్రికతో) ఓయువిదా! పయినేరములను నీవుచేసియుంటివా!

చంద్రి—(నిర్లక్ష్యముగా) లేదు.

అమర—చూచితిరా వీరిసాహసము!

కమలా—యువరాజా! ఇప్పుడు మీరేమియు ననరాదు. విచారణమధ్యమున మనమెట్టి యభిప్రాయమును సూచింపరాదు.

ప్రతా—ఓయీ! యువకుఁడా! అడిగినదానికి సదుత్తరము చెప్పుము. నీవు జయసిం హుఁడవగుదువా కావా?

గులాం—నైనై. మేము పక్కారకం తుర్కబిడ్డ. హాంకుడీక్పట్టి హాంకుడ్నామ్ సెప్పేదీ హమారీ యిస్లామ్మే నహి. మేరేనామ్ నసూర్ మహమ్మద్

హోదా గులామ్. సాకీన్ ఢిల్లీషహర్. మాథోటాసర్కార్ సలీమ్, మనసబ్ దార్ రాజామాన్సింగ్ దోఆద్మీ మేం జఫర్దస్తమే ఖిల్లా దాఁటించియేసి వామ్. మాకీ అది ద్రోహం కాదు ధర్మం.

ప్రతా—సరే ! ఓయువతీ! నీ వేమని చెప్పుకొందువా !

చంద్రి—అతిపవిత్రంబగు శిశోదియావంశజాతనగు నేనీ కొలువు కూటంబున నిందటి చే విచారణచేయఁబడుటయే చాలును. నే నేమియుఁ జెప్పఁదలఁచుకొనలేను. మీచిత్తానుసారము చేయుఁడు.

కమలా—పోనీ! సాఁ(రజీపుత్రి)కయగు మోహినిబాయి వీనగుదువో కావో చెప్పుము.

చంద్రి—కాకేమి ?

మోహి—నీవు మోహినివా ! (కోపముతో) ద్రోహిణీ ! నీవేనా మోహినివి? ఏదీ ! నా మోమువంకఁ జూడుము.

చంద్రి—ఓ కోటుకురకా! ఇట్టి నిండుకొలువుకూటంబున మాబోంట్రి బోటుల పరిహసించుటకా నీకిట్టియధికార మీయఁబడియె.

కమలా—(మోహినితో రహస్యముగా) నెచ్చెలీ! శాంతింపుము. నిజమునిలుకడపై తేలక తప్పదు. మధ్య మనకేల కంఠశోషము.

[అంత బాణకవియు, గులామువేషమున నటుసింహుఁడును గుప్తపేటికతోఁ బ్రవేశింతురు.]

ప్రతా—కవిశిరోమణీ! రండు రండు. (సభ్యులతో) ఆర్యులారా ! అత్యంతపవిత్రమైన కార్య మిప్పుడొకటి జరుగవలసియున్నది. కావున క్షణకాల మీవిచారణ విరమింతము.

అందఱు—మహాప్రసాదము.

ప్రతా—(పేటికనువీసి) ఇయ్యది కులవృద్ధు రత్నపురీరాణాగారలుఁ నుదయపురము స్వాధీనమైననాఁడు తెలుపింపవలయునని మావశముచేసిన పేటిక. నేఁడు మా యుదయపురము స్వాధీనమైనది గనుక మీయందఱి సముఖమున దీనిఁ దెఱచి యిందు నిక్షిప్తమైన వాని వెలిఁబుచ్చెదము.

మోహి—(అత్యంతాతురముతో గమనించుచుండును.)

ప్రతా—ఇందమూల్యములగు రత్నాభరణములుకలవు. వానికేమి? అతఁడొక శాసనము వ్రాసియుంచెను. ఆకర్ణింపుఁడు.

చ. కలను మదీయపౌత్రి సుకుమారి పవిత్రచరిత్ర మోహినీ
కులమణి తల్లిచావు పసికూన నొకండిది, దీనినీయఁగా
వలయు శిశోదియాధ్వజము ప్రప్రథమంబున నీయదేపురీ
గడెమున నాటువాని కులకాంతగ నాదగు రాజ్యలక్ష్మితోఁ.

వింటిరా! ఆ కులవృద్ధుశాసనము. ఏది యెట్లయినను మన రణమల్లుని శాసనము చెల్లింపవలయు.

బాణ—తప్పక చెల్లించితీరవలయును. కాని మనబాపురా మొట్టమొదట ఈ కోటలో నాటినవారెవ్వరో?

పృథ్వి—జయసింహుఁడే యనుచున్నారు.

బాణ—(నవ్వుచు) కాదు కులాయని కొంద ఱనుచున్నారు.

జయ—దేవా! ఈ దేపురి గడెమున దేవరవారి పతాక మెత్తిన సేవకుఁడ నేను.

ప్రతా—ఇదియేమి సర్వము సందిగ్ధముగానే యున్నది విప్పఁగొలంది చిక్కుపడుచున్నది. మోహినీజయసింహుల రూపములున్న యీ వేషధారు లెవ్వరో తెలియదు. నిజముగ మోహినీజయసింహులు జాడ కానరాదు. ఢిల్లీని విడిచి యుదయపురము చేరినదని బాణకవి చెప్పిన నాసోదరి కమలాబాయి యిక్కడ లిక్కడ నెక్కడను గానరాదు. ఈతఁ డెవ్వఁడో యింతు ముందుగా జయధ్వజము నాటితినని తాననుచున్నాఁడు. కాని యింక సర్వత్ర యొక్క విచిత్రము మాత్రము కన్పట్టుచున్నది. శత్రుమిత్రపక్షములు తాఱుమాఱైనవి.

కమలా—చిత్రము. శత్రుమిత్రలక్షణము బహిర్వ్యాపారములను బట్టియే నిశ్చయించిన నట్లే కన్పట్టును. ఈకాలములో కొందఱు రాజబంధువులే రాజద్రోహముల రహస్యముగాఁ జేయుదురు, జేయించుదురు సాధులను వెలివారి యాందోళనలలోఁ దావాదు వేయుచున్నవారు. ఇప్పుడా మాటలేల. శిశోదియా జయధ్వజము తొలుదొల్త నీగడెముపై నెలకొల్పిన శుద్ధవీరుఁ డీకులాయము వేషధారియే. తత్సమయమున నాతఁ డొక సింహనాదమొనర్చి తన్నువారించువా రెవ్వరని యున్నారా యని పెద్దయెలుంగున ప్రతిజ్ఞచేసెను.

బాణ—అందు సత్యేతర మించుకంతయు లేదు.

ప్రతా—అయిన రణమల్లుశాసన ప్రకారము మనమోహిని నీతనికిచ్చి వివాహముచేయవలసినదేనా! అంతయు గందరగోళము! అగమ్యగోచరము! ఓ సభ్యులారా! మీ కందఱ కొక విజ్ఞాపనము.

చ. సరవి నిగూఢవేషముల సభ్యులు మమ్ము భ్రమింపఁ జేయ నా
తరమగునే నిజంబెఱుఁగ, దాఁచరుఁడీ జయసింహుఁడేడి? సో
దరి కమలాంబ కూఁతురియు సుతారుణి మోహినియేది? వీర లి
ద్దరు నెవ రింక భ్రాంతిసుడిఁద్రోయక యున్నటుల న్వచింపుఁడీ.

బాణ—(లేచి చేతులు జోడించుకొని) ప్రభూ! కొంతవఱకె బుద్ధికలయు కొంతవఱ
కు వినోదము కొఱకు నొనర్చిన మా యపచయము క్షమింపవలయు.

సీ. పూనికఁగాంచు కాపు జయధ్వజాబెత్తె
సింహసత్త్వుఁడు జయసింహుఁ డితఁడు,
మగవేషమున సప్రమత్త సోదరుఁ
దఱఁగాచె మోహినీతరుణి యామె,
చేఁబాపికొన జయసింహుఁ డిచ్చిన వస్తు
ల నలీను నెకపె గులాము వీఁడు,
వంచింపుటకు శేకు పచ్చె నిది కూఁచుద్రి
కళయను చెంగటి భోగంపుఁదొత్తు
పాపపామరుఁడి కసి ఛిల్లిఁ బాసి యుదయ
పురిఁ బ్రవేశించి మోహాగ్ని కుప్పఁబాప
చిత్రకారిణి యనఁ విచిత్రగతుల
మానకుఁ దోఁప్పడె కమలాంబగారి యామె. 139

ప్రతా—(సంతోషముతో)

ఉ. ధన్యుఁడనైతి నమ్మ సికదానను నాతక యూడఁ దోఁడి రా
జన్యులు బంధుమిత్రతతి సన్నిధిఁ బెన్నినయట్లు తోఁచి రిం
క న్యకళైన నేమికలుగన్ సరియే మఱి మా చితానుగా
కన్యవిచార మేది హృదయంబున లేదవశిష్ట మద్దినమే. 140

బాణ—దేవా! తమకానిచార మేల? ఉదయపురమువలెనే చిత్తూరును స్వాధీనము కాక
తప్పదు. కాని కొంచెము కాలము పట్టును.

ప్రతా—కానీ! దైవచిత్తము! గులామును క్షమించినాఁడను. తలఁపుమించిన పరువులెత్తిన చంద్రికళ గులామును పెండ్లిచేసికొన్నచో క్షమింపఁబడును. తక్కినసంగతు లిప్పు డభ్యంతరమందిరమున జరుగనున్న కుటుంబసభలో నాలోచింతము. మనవారు తమ తమ నిజరూపములతో నాసభకు రాఁ బ్రార్థితులు.

(అందఱు నిష్క్రమింతురు.)

రంగము—కోట- రాణావారి యభ్యంతర మందిరమునకుఁ బోవుమార్గము.

[లోపున రాణావారు బంధుమిత్రులతో బరిశ్రమించియుండఁగా హజారమున కమలామోహినులుచితవస్త్రాలంకృతులై ప్రవేశింతురు.]

కమలా—కోడలా! రయమ్మున రమ్ము. అభ్యంతరమందిరమున కప్పుడే జయసింహాదులగు మనబంధువు లందఱు విచ్చేసియున్నారఁట.

మోహి—అప్పాజీ! ఇదేమో గాని నాకు రాకున్నది. కరుణించి యీకొక్కె మొక్కించుక సడలింపుఁడు. ఇందాఁక దయమాలి మాలిని బిగించివేసినది.

కమలా—ఏకొక్కెము? సైటుబిగింపు కొక్కెమా! (వచ్చి సడలించి) దీని నింత బిగియఁజేసినది మాలిని కాదు.

మోహి—ఆమెగాక మఱియెవ్వరు?

కమలా—నీయౌవనప్రాదుర్భావము. మోహినీ! ప్రియునామోచ్చారణమే యింతయుబ్బింపఁగలయునే నీకొమరుఁ బ్రాయంపు—సుందరీ! శిరసింగారించుకొనుసరికే యూరుమాటుమణిగెనన్న సామ్యము నిజముసేయక వడి వడిరా! మనకై వారు వేచియుండుట భావ్యము కాదు.

మోహి—అదియేమో గాని వారిని సందర్శించుటకు నాకడుగులు తడఁబడుచున్నవండీ! కరుణించి మీకైదండ యొసంగరా?

కమల—వధూమణీ! కైదండవలయునా? ఇదేపూదండ. దీని మా జయసింహకుమారున కొసంగినచో నీకతఁడు దనకైదండ నొసంగఁగలఁడు.

మోహి—అప్పాజీ! పోనిద్దురూ! మాట మాటకు హాస్యము లేనా? ఆస్థానము సమీపించితిమి. మీపున్నె మాయె నూరకుండుఁడు.

[తెరలేచును. లోపుఁన ప్రతాపాదులు విశ్రమించియుందురు.]

ప్రతా—జయసింహకుమారా ! నీఋణము మేము తీర్పఁజాలము.

మ. తోడుగా దిండికి లేక కొండగుహలందున్ డిందు మాకాత్మ బం
ధుఁడవై మిత్రుఁడవై జయప్రదుఁడవై దోఁబుట్టువై యెన్నియో
కడగండ్లం బడి నేఁడు దేవపురిఁ బతాకం బెత్తి మత్తారి జై
త్రుఁడవై యొప్పితివయ్య నీఋణమిఁక కేరూపంబునం దీర్తుమో.

బాణ—ప్రభుచంద్రమా ! జయసింహుని ఋణమప్పుడే తీరిపోయినది.

ప్రతా—ఎట్లు?

బాణ—దేవరవారి వాగ్దానముచే సగము, ఇప్పుడు చేయనున్న కన్యాప్రదానముచే మిగిలిన సగము.

ప్రతా—(నవ్వి) అట్లా ! ఇట్టిదానము లెన్నియేనియు వానియభిమానమునకుఁ దగిన బహుమానములు కానేరవు. ఏదీ ! వధూమణియగు మనమోహిని నింక నలంకరించి తీసికొనిరాలేదా?

బాణ—ప్రభూ ! వచ్చినారు. అదిగో సోదరి కమలాదేవిగారు మోహినీద్వితీయులై యచ్చట వేచియున్నారు.

ప్రతా—(లేచి) ఏదీ నాప్రియసోదరి కమల. (వచ్చి చేతులుపట్టుకొని)

మ. ఇరువంశంబుల నుద్ధరించితివి తల్లీ ! వంశపావిత్ర్యమున్
పురుషున్ నిల్పఁగఁ బెట్టి ధూర్తమతి నక్బర్ షాదుషా యంతవా
డరికట్టన్ తృణమట్లు చూచి నిజపాదాక్రాంతు గావించె నీ
చరితం బశ్రుతపూర్వ మోగుణఖనీ! సౌశీల్యచూడామణీ. 142

బాణ—మహాప్రభూ ! దేవిగారుచేసిన సహాయము లింక ననేకములుగలవు. తరుణమున ధనసహాయము; జయసింహుని బంధవిమోచనము; చిత్రకారిణియై మనకు దుర్గరహస్యము తెలిఁగించుట. మోహినికిఁ బ్రాణదానము.

కమలా—కవిశిరోమణీ ! ఇది మీయాశీర్వచనఫలముగాని నాచేసినదేమున్నది ! (చేరి తనభర్తయగు పృథ్వీరాజునకు నమస్కరించును.)

పృథ్వీ—(చేరదీసి) కల్యాణీ ! నీయట్టి యర్ధాంగలక్ష్మిని బడయుభాగ్యము కల్మికి నే నెంతయు గర్వపడుచున్నాను.

ప్రితా—సోదరీ కమలా! ఆలస్యమేల కుమారునకు కోడలిచేఁ బూలహారము వేయింపుము.

మోహిని—(సిగ్గుపడి వెనుకకుఁ బోవును.)

కమలా—మోహినీ సిగ్గేల. (బలవంతముగా జయసింహుని మెడలో పూలహారము వేయించి వధూవరులచేఁ బెద్దలకు మ్రొక్కించును.)

ప్రితా—మిత్రులారా! పశ్చాత్తాపతప్తుఁడగు సాగరజీ క్షమింపఁబడియె. బాణకవి శిరోమణి ప్రధానమంత్రిపద మంగీకరింపఁ బ్రార్థితులు. ఇఁక చిత్తూరు సాధించు ప్రయత్నములు నిరాఘాటముగా జరుగునుగాక. మోహినీజయసింహులు రత్నపురిని పట్టాభిషిక్తులయ్యెదరుగాక.

బాణ—ప్రభునందనా! మహాప్రసాదము.

భరతవాక్యము.

రాయలు నిరంకుశత గ్రాలెడు ప్రభుత్వముఁ దొ
డాగి నియమంబుగఁ బ్రజాభి
ప్రాయమును గాంచు పరిపాలనముఁ జేయునెడ
పాడియును పంటయును భవ్యా
దాయములు వృద్ధియగుతన్ ప్రజలు ధర్మగతి
దప్పక ధరాధిపుల భక్తిన్
మాయయును మర్మమును మాయఁగనుఁ గొల్చుతఁ గ్ర
మంబుగను మంగళమహాశ్రీ.

అందఱు—తథాస్తు.

సమాప్తము

ఆలీబాబా
40 దొంగలు

[శ్రీయుత సోమరాజు రామానుజరావుగారు]

"అన్యాయార్జితమగు ధనము నారికేళమందలి జలమువలె హరించిపోవు" ననుట కీయాలీబాబా కథ ప్రమాణము. అదృష్టము రెక్కలువిప్పుకొని యెగురుచున్నది. అది యిచ్ఛామాత్రమున వ్రాలును. వ్రాలినచోట లక్ష్మీతాండవించుచున్నది; దరిద్రుఁడగు నదృష్ట గుప్తునిపై నదృష్టదేవి తన పక్షచ్ఛాయం బఱపుచున్నది. అనంత ధనసంచయములను మహారణ్యములందు గూర్చియుంచిన, మైరావణ మహాచోరుని యదృష్టము తారుమారైనది; రక్తరహితమగు మహావిప్లవము హఠాత్తుగుహయందు బయలుదేరినది. "జయ్ తిలాత్ మా" యనుటతోడనే, గుహాతలము పటాలున బ్రద్దలగుచున్నది. గుంపులు రత్నరాసులను కన్నులు దిగ్భ్రాంతములైపోయిన లోభగుప్తుని మృత్యుదేవి వరించినది; చోరులచే నాతని శవఖండములు గుహకుఁ గట్టఁబడినవి. కథాప్రవాహమున రక్తధారలంగూర్చి హీనమై పారుచున్న వేళ-పఠకుల గుండెలు నుండేమగునో యని కొట్టుకొను వేళ-"చతుర" యను నతురవ్యక్తి రంగమున దృశ్యమైనది; మొగమున మందహాసము-ఒడిలో చంద్రహాసము; బహిర్గతమున నతిసుప్రశాంతివేషము-అంతర్గతమున శాత్రవప్రతీకార రోషము-ఇట్టిబహిరంతర్విరోధభావములతో నీపాత్ర తీవ్రస్వరూపము దాల్చి, యదృష్టగుప్త రక్షణమునకై పనిచేయసాగినది. చతుర భీకర కాలాంధకార మధ్యమునఁ గటారి చేఁబూని 40 నూనెబుంగలలో దాగిన దొంగలను భంగపరచినది. ఆశాభంగమైన మైరావణుఁడు చతురం గని భయకంపితుఁడై పలాయన మంత్రముం బునస్స్మరణ చేసినాఁడు—చిక్కుమాలిన గుహం గని, మైరావణుఁడొనర్చిన రోదనమునకు దిక్తటములు భేదిల్లినవి. తుదసారి ఘూర్ణితమనోహుంకారములతోడ, నా యపరమైరావణవ్యక్తి హత్యారంగమున మునివేషముతోఁ బ్రవేశించి, కాలసర్పమువలె నదృష్టగుప్తునింటఁ దూరెను. చతుర వాని యాగడ నెఱిఁగినది. శాత్రవహృదయ విచ్ఛేదనశీలయగు నా నారీరూపశక్తిగని, నాట్యమందిరముం బ్రవేశించినది. నటనమున కపటము—నృత్యమున హత్య-మధనమున రుధిరము-పాపము బ్రద్దలయ్యెను. బహుదినములనుండి దాగినదొంగ హతమైనాఁడు. సర్కారువారు శ్రీమతి చతురాదేవియని యామెకు బిరుదు నిచ్చుటతో-చతురాదృష్టగుప్తుల కరములయందలి పూలదండ లన్యోన్య కంఠాశ్లేషమొనర్చుటతో-సకల జనానందముతో, కరటకదమనకుల హాస్యములతో, రేయుక్క పసనిముక్కల యుక్తిప్రయుక్తులతో, కథామంగళరంగము పరిసమాప్తమగుచున్నది. ఎప్పుడుఁ జూచిన రసముప్పతిల్లుచుండును. అనేకసార్లు ప్రదర్శింపఁబడినవి. స్వరములతో నన్నిపాటలు. ప్రయోగ సౌలభ్యముగల నాటకరాజము. త్వరపడుఁడు. వెల 0—12—0.

వలయువారు—కుడికూరి సుబ్బారావు,
బుక్కుసెల్లర్, భీమడోలు.

రామదాసు

[గ్రంథకర్తలు:—రామనారాయణకవులు]

భద్రాచలరామదాసు నెఱుఁగనివా రాంధ్రులలో నెవ్వఱుందురు? ఆంధ్రులందఱును ప్రియప్రయాసములకోర్చి ప్రతివత్సరము నరుగుచున్న భద్రారణ్యమధ్యక్షేత్రమే! శ్రీరామదాసుఁడగు కంచెర్ల గోపన్న, యీపురమున రామాలయమును నిర్మించి, యందులకై తానీషాధనమును వ్యయపఱచిన కారణమున పండ్రెండేండ్లు కారాగారమున నున్న భక్తిరసపూరితదివ్యచరిత్రము! శ్రీరామదాసు గోలకొండలోని చెఱసాలలోఁబడి శ్రీరామనామమే జీవనముగ భక్తిపరవశుఁడై పాడినపాటలను మన మనేకమారులు వినియుందుము. భిక్షుకుల దీనారావములయందును, దాసరుల తంబురలందును, భక్తుల పారవశ్యములయందును, భాగవతుల పదఘట్టనములందును మూర్తీభవించిన వీరామదాసుగారి పాటలే!-నిర్జనములగు నరణ్యముల మధ్యమునుండి, మహోన్నతమగు నంతరాళమునుండి అగాధమగు సాగరాంతరము నుండి, దివ్యకంఠములనుండి శ్రోత్రపేయము చేయునవి యీ రామసంకీర్తనములే!

ఈ రామదాసుగారు కారాగారప్రాకారములనడుమ, భక్తితన్మయుఁడై-పద్మాసనము వేసికొని, యీహాప్రపంచమున శ్రీరామునితో నాయప్పువాకిమ్మని తగవులాడినాఁడు. ఒక్కొక్కప్పుడు రామా అపచారము సల్పితినని, యాతనిపాదములపైఁబడి చిన్నపిల్లవానివలె నేడ్చినాఁడు. మఱొకప్పుడు రామునిఁజూచి వెఱ్ఱివానివలె నూరక నవ్వఁదొడఁగినాఁడు. ఆహా రామభక్తిప్రబోధము! ఈభాగములన్నియు నీనాటకరాజమున కవిబ్రహ్మచేఁ జిత్రింపఁబడినవి!

తానీషా రామదాసుల పూర్వజన్మచరిత్రలు-కబీరు నాదేశమున, రామదాసు శ్రీరాముని జూడఁగోర, రాముఁడు మహిషాకారమునరాఁగా రామదాసు భగవంతుఁడని యెఱుంగక కొట్టుట, శ్రీరాముని తాడనముచేసి నందులకై రామదాసు కారాగృహమున దెబ్బలుతినుట, ఆలయనిర్మాణము, రామదాసు పుత్రుడు మరణించి రామానుగ్రహమున జీవించుట, తానీషా ఆగ్రహము, రామదాసు తానీషాల సంవాదము, రామలక్ష్మణులర్ధరాత్రి రాజభటవేషములతో తానీషా అంతఃపురముఁ బ్రవేశించి సంవాదము చేయుట, తానీషాకు సొమ్ముచెల్లించి యారసీదు ప్రాణహత్యాప్రయత్నమున నున్న రామదాసునకు కారాగృహమున నిచ్చియదృశ్యులగుట, తానీషా క్షమార్పణము, రామదాసు భద్రాచలమున శ్రీరామ కైంకర్యము చేయుట-భక్తిరసభరితములగు పాటలతోనున్నది. చదువవలసిన నాటకము. వెల 1—0—0

వలయువారు—కురుకూరి సుబ్బారావు,

బుక్కుసెల్లర్ భీమడోలు.